సాహితీ గత వారంలో ... (ఆదివారం అనుబంధం)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 115 పేజీలు: 8+16 వెల: 6.50



విరిగిపడిన కొండచరియలు: 100 మంది పైగా మృతి 5లో

కేరళ కిడ్నీ రాకెట్‌తో హైదరాబాద్‌కు లింక్‌లు? 7లో




శుక్రవారం భువనేశ్వర్‌లో పోలింగ్ సామాగ్రితో తమ సెగ్మెంట్లకు బయల్దేరిన ఎన్నికల సిబ్బంది

### ఢిల్లీ సహా ఎనిమిది రాష్ట్రాల్లో

# నేడే పోలింగ్

## ఆరోవిడతలో 58 నియోజకవర్గాలు

**బరిలో మెహబూబా ముఫ్తి, మేనకాగాంధీ, రాజ్‌బబ్బర్, ఇంకా పలువురు ప్రముఖులు**

**న్యూఢిల్లీ,మే 24:** సార్వత్రిక ఎన్నికల్లో సగానికిపైగా స్థానాలకు జరిగిన పోలింగ్ సరళి ఇపుడు మిగిలిన రెండు విడతలపై చూపిస్తుందన్న అంచనాలు న్నాయి. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాల్లో 58 నియోజకవర్గాలకు శనివారం పోలింగ్ జరుగునున్నది. అన్నింటికంటే దేశరాజధాని ఢిల్లీలోని ఏడు పార్లమెంటు నియోజకవర్గాలకు కూడా ఆరోవిడతలోనే >>2

# అవతరణ వేడుకలకు ఇసి గ్రీన్ సిగ్నల్

- పెరేడ్ గ్రౌండ్స్‌లో భారీగా నిర్వహణ
- కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రాక
- ఉద్యమకారులకు ఘన సన్మానం
- గన్‌పార్కు అమరవీరుల స్తూపం వద్ద సిఎం రేవంత్ నివాళి
- జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు
- ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే24:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు జరగనున్నాయి. అవతరణ వేడుకలకు ఇసి నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారంనాడు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఇసి ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో,అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు సిఎస్ తెలిపారు. ఆ రోజు ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గన్‌పార్కును సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పిస్తారని తెలిపారు. తర్వాత ఆయన పరేడ్ గ్రౌండ్స్ చేరుకుంటారు. ఈ సందర్భంగా పరేడ్‌గ్రౌండ్స్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సిఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ప్రజలు ఎండకు గురికాకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి, షామియానాలతో నీడ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణతో పాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్లుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జిహెచ్‌ఎంసి అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరాచేయాలని విద్యుత్‌శాఖకు సూచించారు. అన్ని శాఖలు సమన్వ >>2

# అడుగడుగున బుంగలు!

## మేడిగడ్డ మరమ్మతులకు అడ్డుపడుతున్న వైనం

**ఎనిమిది గేట్ల వద్ద ఏర్పడుతున్న బుంగలతో సిబ్బందిలో గుబులు**

**20వ పియర్ ప్లాట్‌ఫాం బుంగను పూడ్చిన ఇంజినీర్లు**

**భూభౌతిక స్థితిపై అధ్యయనం**

**హైదరాబాద్, మే 24,ప్రభాతవార్త:** మేడిగడ్డ తాత్కాలిక మరమ్మతులు వేగంగా కొనసాగకుండా ఏడో బ్లాక్‌లో పలు చోట్ల పడుతున్న బుంగలు ఆటంకం కల్పిస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజి కుంగిన ఏడో బ్లాక్‌వద్ద నీటి ప్రవాహం సజావుగా జరిగేందుకు చేపట్టిన చర్యలు సాగునీటిశాఖకు సవాల్‌గా మారుతున్నది. 20వ పియర్ వద్ద నీటిని తొలగిస్తున్నప్పుడు ఫ్లాట్‌ఫారంపై ఏడుఅడుగుల లోతుతో బుంగ పడటంతో అక్కడ పనిచేసే కార్మికులు ఇంజనీర్లు పరుగులు తీశారు. బుంగను ఇంజనీర్ అధికారులు శుక్రవారం మట్టిపోసి పూడ్చివేశారు. ఏడో బ్లాక్ ప్రదేశంలో పలు చోట్ల చిన్నచిన్న సైజులో గుంటలు పడుతున్నాయి. అధికారులు వాటినిపూడ్చివేస్తు పనులు కొనసాగిస్తున్నా అక్కడి భూభౌతిక పరిస్థితిని పరిశీలించాలని జిఎస్ఐ శాస్త్రజ్ఞులను రాష్ట్ర నీటిపారుదల శాఖ కోరినట్లు తెలిసింది. సివిల్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు అంశతో ఏర్పడిన సమస్యకు భూ



మేడిగడ్డవద్ద పనులు జరుగుతున్న దృశ్యం



ఏడడుగుల లోతు ఏర్పడిన బుంగ

భౌతిక స్థితికి సంబంధంలేదని రాష్ట్రప్రభుత్వం వివరించినట్లు తెలిసింది. గోదావరి నది పరివాహక ప్రాంతంలో గోండ్వానా, సెడిమెంట్ రాక్ నిక్షేపాలు ఉంటాయని ప్రాజెక్టు అనువైన ప్రాంతంలోనే మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం జరిగిందని కొంతమంది నిపుణులు అభిప్రాయపడు తున్నారు. సెంట్రల్ సాయిల్ రిసెర్చ్‌మేనేజ్‌మెంట్ నిపుణులు కూడా దాదాపు ఇదే అభిప్రాయంతో ఉన్నారని తెలిసింది.ఐతే తరుచూ సంభవించే బుంగల నేపథ్యంలో భూమిపొరల్లో మార్పును అధ్యయనం చేయాల్సి అవసరం వారు గుర్తించారని తెలిసింది. ఏడో బ్లాక్‌లో మొత్తంగా 11గేట్లు ఉండగా ఎనిమిది గేట్లపై బుంగ ప్రభావం పడుతుండటంతో వాటిని ఎత్తడానికి ఆలస్యం జరుగుతోన్నది. 15వ గేటును ఎత్తారు. 16నుంచి 22గేట్లు ఎత్తడానికి బోల్టులు తదితర సామాగ్రి భాగాలను తీసివేసేపనులు చేస్తున్నారు. సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రిసెర్చ్ స్టేషన్ నిపుణులు కాకుండా >>2

### పతాక స్థాయికి చేరిన

# ఎమ్మెల్సీ ప్రచారం

- నేటితో ముగింపు
- 27న ఉపఎన్నిక పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే24:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రచారం పతాక స్థాయికి చేరింది. 25న సాయంత్రం 4గంటలకు ప్రచారం గడువు ముగియనుంది. 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఎన్నిక ప్రచారానికి శనివారం ఒక్కరోజు మాత్రమే గడువుఉన్న దృష్ట్యా అభ్యర్థులు, నాయకులు జిల్లాలను చుట్టేస్తున్నారు.కాంగ్రెస్‌కు ప్రజలు దేవుళ్లయితే, కెసిఆర్‌కు,ఆయన కుటుంబానికి మాత్రం బానిసలని పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విమర్శించారు. హనుమకొండలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన ఓటు ద్వారా పట్టభద్రులు బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందంటే, గులాబీ పార్టీ మాకు ఈ పదవి వద్దని చెప్పినందుకే వచ్చిందని, మాకు గ్రాడ్యుయేట్స్ అవసరం లేదంటేనే ఇప్పుడు ఆనివార్యమైంది. కేటిఆర్ ఏమంటారు వాళ్ల అభ్యర్థి బిట్స్ పిలానీలో చదివాడు అంట, నేను జెఎన్టీయు, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలో చదువుకున్నందుకు, ఇక్కడ చదువుకున్నవాళ్లు పల్లీ బఠాణీగాళ్లట' అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు ఆర్నెల్లలోనే కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటే పట్టభద్రులు గులాబీ పార్టీకే పట్టం కట్టాలని కోరారు. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలని బిజెపి కుట్ర పన్నుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజా పక్షాన నిరంతరం పోరాడే బిజెపి అభ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విజ్ఞప్తి చేశారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో హామీలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఆర్‌ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో డబ్బులు వసూలుచేసి ఢిల్లీకి తరలిస్తున్నారని సాక్షాత్తు ప్రధాని మోడీ,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాలు తెలిపారని >>2



### ఓటింగ్ డేటాను

# వెబ్‌సైట్‌లో ఉంచలేం

**ఇసిని ఆదేశించలేమన్న సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, మే 24:** లోక్‌సభ ఎన్నికల వేళ ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాలవారీగా వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ప్రస్తుతం పరిగణనలోకి తీసుకునేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అలా ప్రచురించేందుకు ఇసి భారీ స్థాయిలో మానవ వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. ఇప్పటికే అయిదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతానికి ఇసి అలా ఆదేశించలేమని తెలిపింది. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఈఅంశంపై సాధారణ బెంచ్ విచారణ చేస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్‌చంద్ర >>2

### జూన్ 27 నుంచి

# ఎప్ సెట్ కౌన్సెలింగ్

## జులై 12న సీట్ల కేటాయింపు

**విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం**

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌ను జూన్ 27 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 29 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభించి.. జూన్ 30 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, సాంకేతిక విద్య శాఖ కమిషనర్‌గా కొనసాగుతున్న బుర్రా వెంకటేశం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితో కలిసి ఇందుకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను శుక్రవారం వెల్లడించారు. ఎప్ సెట్-2024 అడ్మిషన్లకి సంబంధించిన కమిటీ శుక్రవారం సమావేశమై షెడ్యూల్‌ను ఖరారు చేసింది. జూన్ 27 నుంచి విద్యార్థులు తమవివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జులై 5 వరకు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 29నుంచి జులై 6వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. జూన్ 30 నుంచి జులై 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. జులై 12న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జులై 12 నుంచి 16 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్‌చేయాలి. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో >>2



# జూన్ 7న కవితపై ఛార్జిషీటు: సిబిఐ

**బెయిలు పిటిషన్లపై విచారణ వాయిదా**

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్‌జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం జరిగినవిచారణ వాయిదా పడింది. ఈ సందర్భంగా సిబిఐ తరపు న్యాయవాదులు కోర్టులో తమ వాదనలు వినిపిస్తూ కవిత బెయిల్ పిటిషన్‌పై మే 27వ తేదీన కౌంటర్ దాఖలు చేస్తామని, >>2

### బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

# జీవన్‌రెడ్డిపై భూకబ్జా కేసు

## మారణాయుధాలతో బెదరింపులు

**చేవెళ్ల పోలీసులకు సామ దామోదర్ రెడ్డి ఫిర్యాదు**



**చేవెళ్ల మే 24, ప్రభాతవార్త:** ఆర్మూర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై భూ కబ్జా కేసు నమోదైంది. మారణాయుదాలతో బెదిరింపులకు పాల్పడి తమ భూమిని కబ్జా చేశారంటూ సామ దామోదర్‌రెడ్డి చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామ శివారులోని సామ దామోదర్‌రెడ్డికి చేందిన భూమిని కబ్జా చేయడంతోపాటు బేదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. రంగారెడ్డి >>2







శుక్రవారం సిమోర్ జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోడీని సన్మానించిన నేతలు

# నేడే పోలింగ్

>> పోలింగ్ జరుగుతుంది. మొత్తం 889 మంది అభ్యర్థులు ఆరోవిడత పోలింగ్ బరిలో ఉన్నట్లు తేలింది. హర్యానా, బీహార్, జర్ఖాండ్, జమ్ముకాశ్మీర్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈఎన్నికలు జరుగుతున్నాయి. వీటితోపాటుగానే ఒడిశాల్లోని 42 నియోజకవర్గాలకు ఏకకాలంలో ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్‌జరిగే రాష్ట్రాల సిఇఒలు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసుకోవాలని సిఇసి ఆదేశాలు జారీచేసారు. మొత్తం 58 సీట్లలో 49 జనరల్‌స్థానాలు, ఎస్టీ రెండు, ఎస్‌సి ఏడు స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఉదయం ఏడునుంచి సాయంత్రం ఆరుగంటలవరకూ పోలింగ్ కొనసాగుతుంది. అలాగే ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాల్లో జనరల్ 31, ఎస్టీ ఐదు, ఎస్సీ ఆరుస్థానాలకు పోలింగ్ జరుగుతున్నది. మొత్తం 11.13 కోట్లమంది ఓటర్లు 1.14 లక్షల పోలింగ్ కేంద్రాల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లలో 5.84 కోట్లమంది పురుషులు, 5.29 కోట్లమంది మహిళలు, 5120 మంది హిజ్రాలు ఉన్నారు. 85 ఏళ్లకుపైబడిన వారు 8.93 లక్షలమంది ఉన్నారు. 23,659 మంది ఓటర్లు వందేళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. అలాగే 9.58 లక్షలమంది దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. వీరందరికీ ఇంటినుంచే ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించారు.

సెక్యూరిటీ సిబ్బంది రవాణాకోసం 20 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసారు. మొత్తం 184 మంది పరిశీలకులు 66 మంది సాధారణ, 35 మంది పోలీస్, 83 మంది వ్య పరిశీలకులు రంగంలో ఉన్నారు. మొత్తం 2222 ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు, 2295 స్టాటిక్ సర్విలెన్స్ టీమ్‌లు, 819 విడియో సర్విలెన్స్ టీమ్‌లు, 569 విడియో వీక్షణ బృందాలుకూడా ఉన్నాయి. మొత్తం 257 సరిహద్దు చెక్‌పోస్టులు, 927 అంతర్‌రాష్ట్ర సరిహద్దుచ ఎక్‌పోస్టులపై గట్టి నిఘా ఉంచారు. అక్రమంగా మద్యం, డ్రగ్స్, నగదు, ఇతర ఉచితాల రవాణాపైనా డేగకళ్లతో నిఘా ఉంచారు. వోటర్ టర్నౌట్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు పోలింగ్ వివరాలు అందిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏడీఆర్ నివేదికలప్రకారం 39 మంది ఆరోవిడత అభ్యర్థులు కరోడ్‌పతిలున్నారు. వారి సగటు ఆస్తులు 6.21కోట్లుగా ఉన్నాయి. అనంతనాగ్ రాజౌరి లోక్‌సభ నియోజకవర్గం కూడా ఆరోవిడత ఎన్నికల్లోనే పోటీకి దిగుతోంది. ప్రస్తుత ఆరోవిడత బీహార్‌లోఎనిమిది, హర్యానాలో పది, జార్ఖండ్‌లో నాలుగు, ఒడిశాల్లో ఆరు, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, ఢిల్లీలో ఏడు, జమ్ముకాశ్మీర్‌లో ఒకస్థానంలోపోలింగ్ జరుగుతున్నది. దివంగత కేంద్రమంత్రి సుష్మ స్వరాజ్ కుమార్తె బాన్సురి స్వరాజ్ ఢిల్లీలో ఆప్ నేత సోమ్‌నాథ్‌భర్తిపై పోటీచేస్తున్నానరు. అలాగే సిట్టింగ్ ఎంపి మనోజ్‌తివారి కాంగ్రెస్ అభ్యర్థి కన్హయ్యకుమార్‌తో పోటీపడుతున్నారు. ఇక యూపిలోని సుల్తాన్‌పూర్‌లో బిజెపి అభ్యర్థిగా మేనకా గాంధీ పోటీలో ఉన్నారు. యుపిలోని కీలకమైన తీవ్రసమస్యాత్మక స్థానంలో ఒకటిగా ఉన్న ఆజంఘర్‌స్థానంలో సమాజ్‌వాది చీఫ్ సోదరుడు ధర్మేంద్రయాదవ్‌పోటీలో ఉన్నారు. ఆయనపై భోజ్‌పురి నటుడు గాయకుడు దినేశ్‌లాల్ యాదవ్ పోటీచేస్తున్నారు. ఇక జమ్ముకాశ్మీర్‌లోని అనంతనాగ్ రాజౌరి స్థానంలో పిడిపి అభ్యర్థిగా మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ పోటీచేస్తున్నారు. బెంగాల్‌లోని టమ్లుక్‌స్థానంలో కోల్‌కత్తా హైకోర్టు జడ్జి అభిజిత్ గంగోపాధ్యాయ్‌పోటీలో ఉన్నారు. టిఎంసినుంచి దేభాంశు భట్టాచార్య ఆయనపై పోటీకిదిగారు.



శుక్రవారం ధర్మశాలలో ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీఅయిన హిమాచల్ సిఎం సుఖ్విందర్ సింగ్

# ఎమ్మెల్సీ ప్రచారం

>> మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్,కాంగ్రెస్‌కు దక్కుతాయని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్ల రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన ఎమ్మెల్సీ కి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. కాగా, ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఇండిపెండెంట్‌గా అశోక్(అశోక్ సర్) అనే వ్యక్తి పోటీ చేస్తున్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. బిజెపి నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి క్రితంసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఆయనకే బిజెపి అధిష్టానం మరోసారి అవకాశం కల్పించింది. బిఆర్ఎస్ తరఫున రాకేశ్‌రెడ్డి మొదటిసారి పోటీ చేస్తున్నారు. మొత్తంగా కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ స్థానంలో స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. జూన్ 5న ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. అదే రోజున ఫలితాల వెల్లడి అవుతాయి.

# ఆడపడుచులకు ఏవీ స్కూటీలు?

## ఫ్లోరోసిస్‌ను తరమికొట్టిన బిఆర్ఎస్: కెటిఆర్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** అమలకు నోచని హామీలుఇచ్చారు. అడూత కల్పనలు సృష్టించారు. ఇంద్రజాలాన్ని ప్రదర్శించారు. ఆడపడుచులకు ఇస్తామన్న స్కూటీలు అడ్రస్ లేవు. తులం తులం బంగారం ఊసే లేదు. బోనస్ ప్రకటపై మంత్రులు మాట్లాడుతున్న మాటలకు పొంతన లేదు. అబూత కల్పనలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. నకిరేకల్, చౌటుప్పల్, దేవరకొండలో నిర్వహించిన పట్టభద్రుల సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పార్టీలో, పదవుల్లో యువతకు, విద్యావంతులకు ప్రాధాన్యత కల్పించామన్నారు.

# భూకబ్జా కేసు

>> జిల్లా రాజేంద్రనగర్ మండలం ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన సామ దామోదర్‌రెడ్డికి ఈర్లపల్లి రెవెన్యూ పరిధిరిలోని సర్వేనంబర్ 32,35,36, 38లల్లో 20 ఎకరాల 20 గుంటల భూమిలో తన తండ్రి పరమారెడ్డి పేరు మీద ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. సామ దామోదర్‌రెడ్డి భూమి పక్కనే మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి, అయన భార్య రజితకు, అయన తల్లి రాజుబాయిలు తన ఫంక్షన్ హాల్‌ను కూల్చివేసి నూతనంగా భవనంను నిర్మించుకున్నారు. తన ఫంక్షన్‌హాల్‌ను ఎందుకు కూల్చారంటూ అడిగెందుకు ఈ నెల 22వ తేదిన సాయంత్రంవెళ్లగా వాచ్‌మెన్ సరేష్,బీహార్, పంజాబ్‌కు చేందినగ్యాంగ్‌లు తమను తమ పోలంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని పిర్యాదు చేశారు. పోలంలోకి వస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇతర రాష్ట్రాల ముఠాలు తమ పోలంలో మారణాయుదాలతో తమను బెదిరించారని పిర్యాదు చేశారు.తమ పోలంలోకి వెళితే తమను చంపుతామంటూ బెదిరించారని, తమ పోలంలోకి అక్రమంగా ప్రవేశించిన వారిపై చట్టరిత్యాచర్యలుతీసుకోవాలని కోరారు. బాధితుదు సామ దామోదర్‌రెడ్డి ఫిర్యాదును స్వీకరించిన చేవెళ్ల పోలీసులు అశన్నగారి జీవన్‌రెడ్డి, అయన బార్య రజిత, తల్లి రాజుబాయిలపై 447,427, 241, 386,420,506 ఐపిసికింద కేసు నమోదు చేశారు.

# గ్రీన్ సిగ్నల్

>> యంతో పని చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. డిజిపి రవిగుప్తా,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అథర్ సిన్హా, ముఖ్యకార్యదర్శులు బి.వెంకటేశం, జితేందర్, కార్యదర్శులు క్రిస్టినా జోంగ్తు, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి, డిఎస్‌పీడీసిఎల్ ఎండీ ముషారఫ్, సిడిఎంఎ దివ్య,సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వేడుకలను జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయించింది. జూన్ 2తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని రాష్ట్ర అధికార గీతంగా జయ జయహే తెలంగాణకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈ గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఆలపించనున్నారు. ఈ గేయం ఉద్యమం సమయంలో విస్తృత ప్రాచుర్యం పొందింది. అందరిలోనూ స్ఫూర్తిని నింపింది. ప్రస్తుతం ఈ గేయం నిడివి సుమారు రెండు నిమిషాలకు కుదించడంతో పాటు కొన్ని మార్పులు చేసినట్లు సమాచారం. అలాగే సవరించిన అధికార చిహ్నం,తెలంగాణ తల్లి రూపాన్ని కూడా ఆవిష్కరించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జూన్ 2న ఆవిష్కరించాలనే నిర్ణయానికి రేవంత్ సర్కార్ వచ్చింది. రాష్ట్ర అవతరణ వేడుకలకు ముఖ్య అతిథిగా సోనియాగాంధీని ఆహ్వానించి సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యమకారులను సన్మానించనున్నారు. సన్మానం చేయాల్సిన ఉద్యమకారుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఆరు గ్యారంటీల్లో మరొకటి లేదా మరేదైనా కొత్త పథకం లేదా పాలసీని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రకటించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే టిఎస్ పేరును టిజిగా ప్రభుత్వంమార్చింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన బోర్డులు, వెబ్‌సైట్‌లన్నీ పూర్తిగా మారుస్తోంది. జిల్లా, మండలం,పంచాయతీల్లోనూ అవతరణ వేడుకలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ రోజు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**సిఇఒ వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే24:** ఈనెల 27న ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులోకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రైవేటు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేనందున తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సిఇఒ సూచించారు. ప్రైవేటు కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టుల సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# వెబ్‌సైట్‌లో ఉంచలేం

>> శర్మలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. ప్రతి దశలో పోలింగ్ పూర్తయిన 48 గంటల్లోగా బూత్‌ల వారీగా ఓటింగ్ శాతాలను ఇసి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కోరుతూ ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం సుప్రీంకోర్టులో ఇటీవల మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై 2019లోనే ఎడిఆర్ ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది.

తాజాగా వేసిన మధ్యంతర పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వారంరోజుల్లోగా స్పందనను తెలియచేయాలని మే 17న ఇసిని ఆదేశించింది. అయితే పిటిషన్‌దారు చేసిన డిమాండ్‌ను వ్యతిరేకించిన కేంద్ర ఎన్నికల సంఘం అలా సమాచారం ప్రచురిస్తే ఎన్నికల ప్రక్రియకు హాని కలుగుతుందని, యంత్రాంగం గందరగోళానికి గురవుతుందని వివరణ ఇచ్చింది.

# ఛార్జిషీటు: సిబిఐ

>> వచ్చే జూన్ నెల ఏడవ తేదీన ఛార్జిషీట్ దాఖలు చేస్తామని తెలిపారు. ఇదే సమయంలో ఇడి తరపు న్యాయవాదులు కోర్టులో మాట్లాడుతూ ఈ కేసులో కవిత తరపు న్యాయవాదుల వాదనలు వినేందుకు తాము సిద్దంగా వున్నామని తెలపగా దీనికి స్పందించిన కవిత తరపు న్యాయవాదులు తమ క్లయింట్ అరెస్టు అన్యాయమని తెలిపారు. ఈ కేసులో కవిత పాత్ర గురించి ఇడి, సిబిఐ ఎక్కడా స్పష్టంగా చెప్పడం లేదని, ఆమె అరెస్టు విధానం కూడా సరిగ్గా లేదని వారు వాదించారు. దీనిపై స్పందించిన హైకోర్టు లిక్కర్ స్కాంలో కవిత పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను ఇడి అధికారులు కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని ఆదేశించింది. సోమవారం రెండు కేసుల్లో కవిత తరపు వాదనలు పూర్తి చేయా లని హైకోర్టు సూచించింది. మంగళ వారం నాడు ఇడి, సిబిఐ తరపున వాదనలు వింటామని పేర్కొన్న హైకోర్టు తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

తేది : 25-05-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
విదియ సా.6.59
జ్యేష్ఠ ఉ.10.35
వర్జ్యం సా.6.35-8.11
దు.ఉ.5.41-7.21
శుభసమయం ఉ.4.06-4.50
మ.2.14-3.06
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి ఉద్యోగాల పరంగా అమితంగా శ్రమిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

**వృషభం :** కుటుంబ సభ్యులతోటి కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. దైవ చింతన కలిగి ఉంటారు.

**మిథునం:** అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేస్తారు.స్వల్ప ధనలాభ సూచన.

**కర్కాటకం :** పెద్దగా పరిచయం లేని వారితో నేడు చర్చలు సాగిస్తారు. మధ్యవర్తి వ్యవహారాలకు తావివ్వకండి.

**సింహం :** ఉద్యోగ పరంగా హోదా పెరిగే సూచనలున్నాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలు మినహా, ఇతర వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి.

**తుల :** రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు ముందస్తు జాగ్రత్తలు పాటించడం చెప్పదగిన సూచన.

**వృశ్చికం:** సన్నిహితుల తోటి మాట పట్టింపులు చోటు చేసుకుంటాయి. జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు:** అన్ని వర్గాల వారికి వారి వారి రంగాలలో కృషికి తగిన విధంగా ఎంతో కొంత సానుకూల ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

**మకరం :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం :** హోదాను పెంచే విధంగా ఒక ఒప్పందాన్ని చేసుకుంటారు. వాహనం కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఋణబాధలు చాలా వరకు తీరతాయి. దైవ సందర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎప్ సెట్ కౌన్సెలింగ్

>> జులై 19న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. జులై 20న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 20 నుంచి 21 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జులై 24న సీట్ల కేటాయింపు చేస్తారు. జులై 24 నుంచి 26 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో జులై 30న వివరాలను అప్‌లోడ్ చేయాలి. జులై 31న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. ఆగస్టు 5న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 5 నుంచి 7 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఆగస్టు 12, 13 తేదిలోన దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఆగస్టు 16న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 16, 17 తేదిల్లో కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 17న వెలువడనున్నాయి.

**జూన్ 10 నాటికి ఎఐసిటిఇ గుర్తింపు..**

జూన్ 10న అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఎఐసిటిఇ) రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయనుంది. ఏఐసీటీఈ గుర్తింపు ఇచ్చిన తరువాత రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఆయా యూనివర్సిటీలు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన గుర్తింపును ఇవ్వనున్నాయి.

# అడుగడుగున బుంగలు!

>> ఇతర జియాలోజికల్ నిపుణుల సలహాలు కూడా స్వీకరిస్తున్నారు. ఏడో బ్లాక్‌లో షీట్‌పైల్స్ పునరుద్దరణ చేయడానికి కూడా కసరత్తు చేస్తున్నారు.దిగువనున్న సిసి బ్లాక్ అమరికల పనులుకూడా బుంగల కారణంగా నత్తనడకన కొనసాగుతోన్నది.

శనివారం కొంత మంది నిపుణులు మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శించి బుంగలు పరిశీలించే అవకాశం ఉంది.మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద 16వ గేటు నుంచి 22 గేటు వరకు ఎత్తిపెట్టేందుకు ప్రయత్నం భారీ శబ్దాలు ప్రకంపనాలు భయాలు రేకిత్తిస్తున్నాయి. ఎల్ అండ్ టి సంస్థతోకలిసి నీటిపారుదలశాఖ అధికారులు మరమ్మతు చేయబోగా గొయ్యి ఏర్పడింది. జియోఫిజికల్ టెక్నికల్ టెస్టుల తరువాత మరమ్మతులు కొనసాగించాలని లేదంటే మరింత ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. బుంగ సైజు ఏడు అడుగులు ఉందని కొందరు లేదు 20వేల క్యూబిక్‌మీటర్ల ఉంటుందని కొంత మంది అధికారులు ఉజ్జాయింపుగా అంటున్నారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడర్‌తో టెస్టులు చేసి ప్రాథమిక అంచనాతో అక్కడి గోతులపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని అన్నారు.19,20,21 పియర్ల మధ్య ఉన్న గేట్లను అత్యంత జాగ్రత్తగా ఎత్తాలని నిర్ణయానికి వచ్చారు. గొయ్యిపై స్పష్టత వచ్చాక సిమెంట్ ఇసుక మిశ్రమం పంపించి పూడుస్తారు. ఎన్‌డిఎస్ఏ నిపుణుల కమిటీసూచనలు పాటిస్తూ మరమ్మతులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:24/05/24

| DAY - SINGAM SERIES Dr No:240 | DAY - KUIL SERIES Dr No:240 |
|---|---|
| 1st Prize Rs.100000/- 455293 | 1st Prize Rs.100000/- 999749 |
| 2nd Prize Rs.7000/- 29433 | 2nd Prize Rs.7000/- 98882 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08072 10238 26173 28122 32481 | 07817 15999 22961 26957 34108 |
| 71402 71537 88591 91779 94746 | 34637 64242 66421 81216 97059 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0654 0797 3973 4761 5028 6144 6224 | 2489 5539 5974 6011 6451 6530 6870 |
| 6972 7269 7610 | 8416 8899 9216 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0308 1460 1602 1814 2933 5216 5683 | 1867 2015 3950 7235 7322 7426 7531 |
| 6719 6822 7903 | 8731 8861 9289 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0076 1937 3820 4801 6739 7892 8951 | 0240 1588 2606 4006 5492 7155 8714 |
| 0335 2037 3904 4871 6775 7936 9058 | 0250 1703 2754 4097 5507 7163 8718 |
| 0449 2356 3941 4936 6779 7968 9104 | 0346 1897 2771 4171 5524 7169 8738 |
| 0594 2376 3949 5089 6953 8018 9194 | 0347 1936 2798 4301 5526 7294 8894 |
| 0644 2404 3999 5288 7029 8020 9204 | 0397 1943 2867 4387 5704 7487 9047 |
| 0665 2416 4202 5479 7117 8103 9410 | 0398 1979 2880 4598 5806 7608 9531 |
| 1054 2536 4223 5531 7173 8180 9556 | 0401 1991 3299 4607 5930 7700 9567 |
| 1148 2702 4241 5781 7194 8200 9805 | 0779 1999 3303 4669 5941 8003 9811 |
| 1415 2724 4242 5831 7242 8307 9906 | 1093 2225 3316 4860 5972 8206 9868 |
| 1507 2906 4324 5874 7344 8482 9921 | 1177 2286 3320 5065 6272 8282 9894 |
| 1539 3317 4435 6001 7364 8503 | 1208 2302 3418 5099 6717 8423 |
| 1545 3448 4485 6049 7432 8576 | 1310 2577 3455 5163 6820 8436 |
| 1576 3479 4504 6152 7510 8770 | 1391 2587 3541 5226 6848 8517 |
| 1641 3750 4593 6327 7622 8821 | 1503 2588 3599 5387 6976 8520 |
| 1705 3785 4595 6596 7878 8944 | 1511 2600 3724 5459 7147 8534 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:24/05/24

| DAY - ROSA SERIES Dr No:240 | DAY - DEAR SERIES Dr No:240 |
|---|---|
| 1st Prize Rs.100000/- 668387 | 1st Prize Rs.100000/- 229402 |
| 2nd Prize Rs.7000/- 31739 | 2nd Prize Rs.7000/- 82465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12865 13663 35396 47912 49516 | 02265 11149 14200 19332 36199 |
| 52541 56864 64342 87757 96211 | 37426 50662 54002 86139 89929 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0497 0540 1400 1437 3960 5168 6131 | 1355 1443 1651 3596 4161 5791 6110 |
| 6396 7986 9047 | 7693 8270 9433 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1061 1528 2269 3295 4507 5049 6632 | 1489 3532 3544 5480 5626 5665 8035 |
| 7126 7773 9615 | 8474 9439 9910 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1518 2917 4250 6085 7853 9312 | 0132 2092 3188 4641 6028 7279 9124 |
| 0228 1577 2982 4423 6418 7936 9419 | 0218 2099 3261 4849 6047 7378 9137 |
| 0282 1658 3017 4631 6729 7955 9524 | 0219 2298 3364 4852 6165 7408 9170 |
| 0335 1660 3110 4758 6911 8026 9527 | 0269 2318 3375 4968 6172 7479 9363 |
| 0426 1709 3183 4790 6951 8123 9571 | 0299 2401 3507 5225 6201 7611 9399 |
| 0465 1734 3375 4971 6967 8188 9734 | 0439 2512 3616 5377 6314 7658 9421 |
| 0702 1748 3546 4978 7027 8231 9852 | 0525 2519 3685 5412 6369 7779 9885 |
| 0752 1842 3616 5067 7271 8244 9921 | 0741 2692 3862 5438 6394 8002 9912 |
| 0795 1885 3817 5101 7512 8296 9972 | 0955 2770 3945 5512 6418 8055 9913 |
| 0903 2032 3902 5199 7626 8570 9995 | 1435 2860 4129 5531 6551 8201 9961 |
| 0918 2055 3952 5221 7630 8768 | 1495 2863 4162 5625 6766 8549 |
| 1026 2264 4061 5392 7674 8854 | 1515 2896 4220 5644 6928 8619 |
| 1092 2424 4181 5485 7808 8946 | 1749 3008 4345 5761 6988 8711 |
| 1214 2599 4184 5608 7823 9163 | 1855 3055 4355 5983 7206 8768 |
| 1245 2810 4218 5757 7845 9202 | 1931 3159 4429 6016 7258 8975 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:24/05/24

| DAY - THANGAM SERIES Dr No:240 | DAY - VAIRAM SERIES Dr No:99 |
|---|---|
| 1st Prize Rs.100000/- 186210 | 1st Prize Rs.50000/- 638586 |
| 2nd Prize Rs.7000/- 80703 | 2nd Prize Rs.7000/- 72963 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11957 22226 22885 26907 46805 | 00791 14156 17603 17987 19425 |
| 72781 78214 82213 87228 91387 | 23168 26114 49624 67574 77756 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1003 3039 3188 4294 7746 7977 8590 | 1045 2513 3661 3779 4767 5762 7177 |
| 9232 9925 9934 | 7394 8110 9096 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1492 1659 1829 1885 4322 6045 6494 | 1268 2860 3220 3381 6027 6063 6278 |
| 7393 7941 8250 | 8380 8966 9914 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1020 2751 4287 6459 8237 9385 | 0061 0883 2265 3885 5782 7604 9035 |
| 0028 1248 2855 4331 6478 8273 9458 | 0115 0892 2369 3989 5845 7698 9115 |
| 0077 1312 2930 4386 6589 8315 9554 | 0182 0938 2394 3993 5897 7798 9198 |
| 0133 1348 2961 4446 6908 8377 9598 | 0356 0954 2640 4195 6363 7803 9339 |
| 0176 1360 3036 4915 7126 8439 9750 | 0371 1327 2828 4373 6372 7863 9728 |
| 0179 1557 3038 4962 7187 8442 9811 | 0394 1360 2830 4377 6385 8063 9765 |
| 0225 1705 3073 4984 7472 8446 9822 | 0485 1539 2981 4513 6593 8073 9778 |
| 0266 1823 3131 4988 7830 8470 9901 | 0499 1723 3056 4556 6897 8254 9840 |
| 0324 1944 3307 5144 7861 8594 9933 | 0574 1891 3176 4566 7017 8359 9863 |
| 0434 2029 3616 5310 7864 8643 9959 | 0613 2063 3320 4723 7087 8388 9939 |
| 0697 2108 3642 5333 8009 8964 | 0646 2076 3414 5058 7309 8453 |
| 0698 2358 3687 5511 8077 9059 | 0686 2123 3483 5109 7325 8500 |
| 0751 2432 3717 5818 8079 9062 | 0704 2128 3575 5231 7345 8590 |
| 0909 2565 3887 5874 8088 9149 | 0807 2149 3627 5256 7395 8608 |
| 0981 2727 3900 6279 8183 9188 | 0809 2166 3633 5274 7498 9006 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:24/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:240 | DAY - MANI SERIES Dr No:99 |
|---|---|
| 1st Prize Rs.50000/- 471897 | 1st Prize Rs.50000/- 816458 |
| 2nd Prize Rs.7000/- 73474 | 2nd Prize Rs.7000/- 87635 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09110 15190 16362 25680 28202 | 03994 19550 23174 27778 35373 |
| 38162 38737 52807 64009 84539 | 44865 48713 58340 72947 93226 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1734 2053 2142 3643 4264 4573 5687 | 0507 0681 1069 2093 2539 3063 4054 |
| 8319 8947 9634 | 4417 6464 9157 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1989 2090 5540 5867 7110 7149 8480 | 1326 1905 2353 3433 6459 7186 7935 |
| 8492 8645 9664 | 9127 9611 9847 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1611 2533 4084 5366 6888 8778 | 0136 1991 3126 4336 5447 7387 9088 |
| 0172 1725 2609 4091 5374 7066 8972 | 0185 2050 3131 4438 5539 7424 9118 |
| 0187 1737 2625 4167 5390 7209 9112 | 0313 2110 3207 4565 5842 7731 9142 |
| 0381 1849 2739 4201 5396 7335 9187 | 0485 2201 3212 4567 6064 7784 9266 |
| 0389 1894 2841 4227 5598 7420 9202 | 0605 2208 3422 4606 6092 7844 9345 |
| 0411 1964 2855 4237 5626 7532 9307 | 0672 2467 3509 4637 6281 8014 9484 |
| 0481 1974 2862 4520 6012 7909 9894 | 0673 2506 3694 4799 6445 8108 9523 |
| 0529 1985 2881 4542 6073 8160 9921 | 0710 2579 3862 4883 6479 8289 9585 |
| 0606 2022 2972 4648 6102 8281 9951 | 0803 2675 4036 4949 6549 8343 9739 |
| 0621 2070 3077 4871 6112 8303 9980 | 0897 2681 4062 5090 6868 8367 9898 |
| 0813 2181 3528 4887 6234 8323 | 0976 2714 4064 5140 6969 8584 |
| 0937 2253 3634 4982 6330 8399 | 1224 2750 4096 5159 7056 8696 |
| 1174 2263 3895 5127 6479 8451 | 1281 2980 4103 5169 7321 8817 |
| 1341 2282 4001 5257 6585 8458 | 1294 2997 4296 5250 7334 8844 |
| 1561 2495 4037 5337 6883 8682 | 1927 3077 4301 5316 7345 9073 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:24/05/24

| DAY - KUMARAN SERIES Dr No:240 | DAY - VISHNU SERIES Dr No:240 |
|---|---|
| 1st Prize Rs.50000/- 578943 | 1st Prize Rs.50000/- 885534 |
| 2nd Prize Rs.7000/- 72858 | 2nd Prize Rs.7000/- 68901 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00212 22801 35168 55227 57793 | 01386 36638 42054 48468 52703 |
| 64792 70948 79793 81039 99843 | 54920 56637 63226 69609 97554 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1102 1646 3887 4387 4720 6106 6779 | 1184 1485 3267 3369 3708 3883 5254 |
| 8119 9628 9867 | 6377 8725 8982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0720 1656 2234 2901 3079 5085 6247 | 0062 1007 1317 2814 3378 5382 6334 |
| 8101 9138 9707 | 6604 9250 9778 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 1659 2816 4430 5909 7632 9226 | 0000 1600 3214 4536 5596 7044 8812 |
| 0152 1783 3088 4481 5930 7908 9250 | 0034 1629 3261 4537 5728 7090 8825 |
| 0226 1973 3144 4543 5947 8158 9638 | 0038 1706 3368 4609 5748 7227 8897 |
| 0281 2035 3390 4546 5985 8166 9720 | 0128 1973 3372 4636 5776 7499 8975 |
| 0320 2057 3514 4554 6063 8214 9830 | 0349 2120 3506 4744 5798 7557 9180 |
| 0519 2295 3658 4588 6216 8339 9853 | 0646 2230 3559 4755 5820 7585 9438 |
| 0594 2360 3666 4629 6254 8406 9888 | 0660 2266 3586 4796 5880 7642 9656 |
| 0637 2416 3711 4904 6513 8428 9889 | 0664 2443 3721 4799 6270 7731 9769 |
| 0669 2446 3827 4979 6725 8468 9927 | 0702 2535 3898 4819 6299 7735 9835 |
| 0749 2532 3828 5065 6788 8627 9937 | 0859 2761 4014 4903 6426 8003 9988 |
| 0761 2674 3848 5133 6982 8666 | 0911 2896 4031 4919 6467 8222 |
| 1056 2702 3934 5145 7149 9021 | 1225 2931 4062 4940 6658 8284 |
| 1122 2715 4297 5679 7270 9088 | 1352 3081 4088 5091 6741 8338 |
| 1464 2796 4298 5726 7276 9107 | 1456 3150 4250 5165 6749 8497 |
| 1574 2802 4357 5831 7415 9109 | 1548 3188 4498 5183 7040 8728 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:24/05/24

| SWARNALAXMI SERIES Dr No:240 | DAY - LION SERIES Dr No:99 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241389 | 1st Prize Rs.50000/- 638218 |
| 2nd Prize Rs.7000/- 52320 | 2nd Prize Rs.7000/- 95731 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17358 28136 28398 39771 41772 | 16567 27256 27702 38935 49967 |
| 52923 63738 74813 85480 96648 | 51564 62137 62529 73433 84660 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2442 2447 2999 3169 3894 5579 7721 | 0303 0407 2440 4070 5185 7450 8053 |
| 8089 8147 9105 | 8088 8097 8214 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0524 3926 4526 4981 5849 6328 6683 | 1229 2281 3281 3317 3615 6756 8494 |
| 7166 7471 9894 | 8512 8941 9135 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1452 3876 5202 6392 7070 8866 | 0128 1826 2853 3608 5401 6964 8598 |
| 0095 1688 3937 5257 6408 7084 9043 | 0210 1865 2952 3619 5511 7074 8759 |
| 0181 1812 3965 5494 6432 7433 9056 | 0224 1883 3077 3656 5691 7195 9026 |
| 0191 2015 4205 5581 6437 7456 9112 | 0244 1907 3107 3664 5806 7398 9162 |
| 0288 2081 4215 5646 6491 7458 9134 | 0265 1965 3113 3702 5978 7481 9367 |
| 0459 2091 4230 5806 6598 7463 9225 | 0382 2100 3174 4251 5987 7632 9568 |
| 0483 2204 4472 5884 6705 7598 9577 | 0513 2148 3207 4350 6031 7851 9757 |
| 0739 2327 4476 5915 6898 7834 9753 | 0826 2215 3243 4427 6076 7858 9897 |
| 0779 2518 4520 5918 6899 7841 9944 | 0860 2258 3373 4528 6198 7881 9995 |
| 0825 2567 4591 5938 6919 7939 9982 | 1065 2376 3458 4885 6414 8020 9999 |
| 0926 3526 4607 6044 6952 8248 | 1143 2589 3504 4922 6434 8040 |
| 1097 3600 4965 6096 6982 8288 | 1207 2590 3573 4984 6505 8167 |
| 1312 3651 4989 6099 6986 8402 | 1208 2624 3581 5235 6621 8240 |
| 1346 3657 5040 6214 7017 8577 | 1612 2664 3587 5307 6714 8304 |
| 1447 3690 5157 6279 7031 8595 | 1686 2820 3605 5333 6764 8336 |

# హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు కొనసాగించే కుట్ర

## కెసిఆర్‌కు తెలంగాణతో ఉన్న సంబంధం పేగు బంధం లాంటిది

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించండి : మాజీమంత్రి హరీశ్‌రావు



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** హైదరాబాద్‌ను మరో పదేండ్లపాటు కొనసా గించే కుట్ర జరుగుతుందని బీజేపితో కలిసి ఈ కుట్రకు పాల్పడుతుందని తెలంగాణ ప్రజలు ఏకమై తిప్పి కొట్టాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ సీని యర్ నాయ కులు హరీశ్‌రావు పిలుపు నిచ్చారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్ట భద్రుల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాలోని సత్తుపల్లి, మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, పాలేరు నియోజకవర్గంలోని బారుగూడెంలో జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. వచ్చే నెల 2తేదితో ఆంధ్ర, తెలంగాణకు ఉమ్మడి రాజధాని హైద్రాబాద్ గడువు ముగుస్తుందని చెప్పారు. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాలు మరో పదేండ్లు కొనసాగించాలని కుట్ర పన్నుతున్నాయని చెప్పారు. అలాగే హైద్రాబాద్ కేంద్ర పాలిత ప్రాంతంగా చేసేందుకు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైద్రాబాద్ తెలంగాణ ప్రజల హక్కు అని హైద్రాబాద్ తెలంగాణకు గుండెకాయ వంటిదని దానిని తెలంగాణ నుంచి వీడదీసే కుట్రలు మానుకోకపోతే ప్రజలు మరోసారి ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఆంధ్రాలో కలిపి తెలంగాణకు ద్రోహం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం కొట్లాడిన కేసీఆర్‌కు కాంగ్రెస్, బీజేపి ఎత్తులను ఎదుర్కోవడం పెద్ద సమస్య కాదన్నారు. కేసీఆర్‌కు తెలంగాణతో ముడిపడి ఉన్న పేగుబందాన్ని ఎవరు వీడదీయలేరని చెప్పారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ సీటు రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని మరో మారు మేధావులు, విద్యావంతులు, వృద్దులు, యువకులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రాకేష్‌రెడ్డిని గెలిపించుకుంటారా... అవినీతి, ఆరాచకాలకు, హత్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మెగా డిఎస్సీ, 2లక్షల ఉద్యోగాలు తాము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఒక నోటిఫికేషన్‌కూడా ఇవ్వలేక పోయారని అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరాలని పిలుపునిచ్చారు. విద్యావంతులు, జ్ఞానవంతులకు ఈ ఎన్నికలకు పరీక్ష లాంటిదని సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రైతులు, పేదలు, ఉద్యోగులు, బడుగు బలహీన వర్గాల కష్టాలు తెలిసిన బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే శాసన మండలిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారని, సమస్యలపై నిలదీస్తారని, ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక అవుతారని తెలిపారు. ఈ సభలల్లో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధు, ఖమ్మం జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో నిత్యకల్యాణోత్సవానికి విశేషస్పందన



**శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి గా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది.

# ఆస్ట్రేలియాలో షాద్‌నగర్ వాసి మృతి

## హత్య, ఆత్మహత్య అనే విషయమై అక్కడి పోలీసుల ఆరా

## ఐదు రోజుల క్రితం అదృశ్యమై సముద్రంలో శవమై తేలాడు



అరవింద్ (ఫైల్)

**షాద్‌నగర్, మే 24, ప్రభాతవార్త :** బిజెపికి చెందిన షాద్‌నగర్ ప్రాంత ఒకప్పటి సీనియర్ నేత అరటి కృష్ణ ఏకైక కుమారుడు అరటి అరవింద్ ఆస్ట్రేలియాలోని సముద్రంలో మృతి చెందాడు. తండ్రి మరణానంతరం ఉద్యోగరీత్యా ఆస్ట్రేలి యాకు వెళ్లి సిడ్నీలో స్థిరపడిన అరవింద్ 5 రోజుల క్రితం అదృశమైనట్లు అక్కడి ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఇంట్లో నుంచి వెళ్లిన అరవింద్ తిరిగి రాకపోవడంతో అక్కడి పోలీసులు మిస్సింగ్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా సముద్రానికి కొంతదూరంలో అరవింద్ కారు కనిపించింది. సముద్రంలో యువకుడికి శవం లభ్యం కావడంటో ఆ మృతదేహాన్ని అరవింద్‌గా పోలీసులు ధ్రువీకరించారు.

అతనిది హత్యా? ఆత్మహత్యా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అరవింద్ తండ్రి అరటి కృష్ణ సహితం 2006లో ఓ లారీ ప్రమాదంలో చనిపోవడం, ఇప్పుడు కొడుకు కూడా చనిపోవ దంతో కుటుంబ సభ్యుల రోదనలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆస్ట్రేలి యా పోలీసులు పూర్తివిచారణ జరుపు తున్నారని త్వరలోనే అన్ని రిపో ర్టులు వస్తాయని వారు పేర్కొన్నారు. మృతుని భార్య ప్రస్తుతం ఆస్ట్రేలియాలోనే ఉన్నారు. తల్లి షాద్‌నగర్‌లో ఉన్నారు.

### మృతదేహాన్ని స్వదేశానికి తీరుసుకురావడానికి బిజెపి నేతలు యత్నం

ఆస్ట్రేలియాలో మృతి చెందిన అరవీంద్ మృత దేహాన్ని షాద్‌నగర్‌కు తీసుకు రావడానికి బీజేపీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. స్థానిక సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఈ విషమై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలియ జేయడంతో ఆయన స్పందించి వెంటనే విదేశాంగ మంత్రి జైశంకర్‌కు సిఫార్సు చేశారు. విష్ణు వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందన్నారు.

# జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, కారు ఢీ

## ఘటనాస్థలంలోనే ముగ్గురు యువకులు దుర్మరణం

## అతివేగమే ప్రమాదానికి కారణమా?



మణిదీప్‌గౌడ్,



శివకృష్ణవరప్రసాద్,



మేఘావత్ నిఖిల్

**ఆమనగల్లు, మే 24, ప్రభాతవార్త:** హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి 765పై శుక్రవారం ఉదయం మృత్యువు ముగ్గురిని కబలించింది. గంటలో గమ్య స్థానాలకు చేరవలసిన ఆ యువకులను మృత్యువు రూపంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రమాదానికి అతివేగమే కారణమని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా మృతదేహాలు ఛిద్ర మైన కారులో ఇరుక్కు పోగా జేసీబీ సహాయంతో మృతదేహాలను బయటకు తీయవలసి వచ్చింది. ఆమనగల్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. స్థానిక ఎస్సై బాల్‌రాంనాయక్ కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం వైశాలినగర్‌కు చెందిన బండారి శివకృష్ణ వరప్రసాద్, నల్లగొండ జిల్లా నాంపల్లి రాందాస్‌తండాకు చెందిన మేఘావత్ నిఖిల్(26), బాలాపూర్‌లోని బొగ్ర మణిదీప్‌గౌడ్(25) ఐ-20 కారు లో కల్వకుర్తి వైపు నుండి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్నారు. ఇదే క్రమంలో సూపర్ లగ్జరి ఆర్టీసీ బస్సు ఆమనగల్లు వైపు వస్తున్నది. ఉదయం 6:15 గంటలకు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం రాంనుంతల గేటు సమీపంలో హైదరాబాద్- శ్రీశైలం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వచ్చి బలంగా ఢీకొన్నాయి. ప్రమాదంలో కారు నడుపుతున్న మణిదీప్‌గౌడ్, పక్కనున్న నిఖిల్, వెనుక సీట్లో ఉన్న శివకృష్ణవరప్రసాద్ తీవ్రంగా గాయపడి మృత్యువాత పడ్డారు. ఎస్సై బాల్ రాంనాయక్, సిబ్బంది హుటాహుటిన ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను జేసీబీ సహాయం తో బయటకు తీశారు. ఆర్టీసీ డ్రైవర్ వడ్యావత్ వెంకటయ్యపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు యువకుల మృతదేహాలను కల్వకుర్తి ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

# అలరించిన చాగంటి ప్రవచనం

**ఇంద్రకీలాద్రి, మే 24, ప్రభాత'వార్త' :** శ్రీమాతా వైభవం గురించి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆసాంతం ఆస్వాదించారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగింది. ముందుగా ప్రాంగణానికి విచ్చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేదికపై వుంచిన శ్రీ దుర్గ అమ్మవార్లకు పూజలు నిర్వహించిన అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం కొనసాగింది. ముఖ్యంగా దుర్గమ్మ అవతార విశేషాలు, రాక్షస సంహారం, లోకరక్షణ తదితర అంశాలను భక్తుల మనస్సులు చూరగొనేలా చాగంటివారి ప్రసంగం ఆకట్టుకుంది.

దుర్గమ్మ ఆలయంలో జరిగే బంగారు తాపడం పనులకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన మేరుగు గోపాల్ రు.1,01,116ల విరాళాన్ని అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన మర్రి కృష్ణమూర్తి దంపతులు రు.1,01,116ల విరాళాన్ని అందించారు.

# పాలిసెట్-2024 పరీక్షకు 89.23 శాతం హాజరు

## ప్రశాంతంగా 259 కేంద్రాల్లో నిర్వహణ

## జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలిసెట్)-2024 పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 89.23 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు పాలిసెట్-2024 కన్వీనర్, సాంకేతిక విద్యామండలి కార్యదర్శి పుల్లయ్య తెలిపారు.

పరీక్ష కోసం రాష్ట్రంలో 92,808 మంది దరఖాస్తు చేసు కోగా.. వారి కోసం 259 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరిగింది.

ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలే జీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వాటితోపాటు అగ్రికల్చర్ యూని వర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టీకల్చర్ యూని వర్సిటీలోని హార్టీకల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెం డరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిసెట్-2024ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్ష కోసం 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు.

అందులో 46,313 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్షకి దరఖాస్తు చేసుకున్న బాలురలో 89.72 శాతం మంది హాజరయ్యారు. పరీక్షకి బాలికలు 41,190 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 36,496 మంది పరీక్షకి హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 88.60 శాతం మంది బాలికలు పరీక్షకి హాజరయ్యారు. 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేయ నున్నారు.

## ఢిల్లీ ఎల్జీ పరువునష్టం కేసులో

# మేధాపాట్కర్‌ను దోషిగా తేల్చిన కోర్టు



**న్యూఢిల్లీ, మే 24:** హక్కుల కార్యకర్త, నర్మదా బచావో ఆందోళన్ నేత మేధా పాట్కర్ చిక్కుల్లో పడ్డారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా వేసిన పరువునష్టంకేసులో ఆమెను దోషిగా నిర్ధారిస్తూ సాకేత్‌కోర్టుమెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రాఘవ్‌శర్మశుక్రవారం తీర్పుచెప్పారు. చట్టంప్రకారం క్రిమినల్ డిఫమేషన్ కేసులో దోషిగా తేలినందున ఆమెకు రెండేళ్లజైలు లేదా జరిమానా లేకుంటే రెండూ పడే అవకాశం ఉంటుంది. మేధాపాట్కర్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా మధ్య 2000వ సంవత్సరం నుంచి న్యాయ పోరాటం జరుగు తోంది. తనపైనా, నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతి రేకంగాను వాణిజ్య ప్రకటనలు ప్రచురించారని వికెసింగ్‌పై ఆమె కేసు పెట్టారు. అప్పట్లో వికెసక్సేనా అహ్మదాబాద్‌కు చెందిన నేషనల్ కౌన్సిల్‌ఫర్ సివిల్ లిబర్టీస్ అనే ఎన్జీఓకు చీఫ్‌గా ఉన్నారు. సక్సేనా సైతం ఒక టివిఛానెల్‌లో మేధాపాట్కర్ తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేసారని పరువు నష్టం కలిగించే విధంగా పత్రికా ప్రకటనలుచేసారని ఆరోపిస్తూ రెండు కేసులు పెట్టారు. మేధాపాట్కర్ నర్మదా బచావో ఆందోళన్‌కు నాయకత్వం వహించే వారు. ఇలా పాట్కర్, సక్సేనాలు తరచూ ఒకరిపై ఒకరు కోర్టుల కెళ్లేవారు. తనపై పాట్కర్ అనుచిత వ్యాఖ్యలు చేసారని సక్సేనా క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేసారు. ఈ కేసులో ప్రస్తుతం ఢిల్లీ సాకేత్ కోర్టు పాట్కర్‌ను దోషిగా తేల్చింది.

# జూన్ 8 నుంచి ఇసెట్-2024 కౌన్సెలింగ్

## 10 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తోపాటు

## వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజినీరింగ్ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఇసెట్-2024 కౌన్సెలింగ్‌ను జూన్ 8 నుంచి ప్రారంభించ నున్నారు. జూన్ 10 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనుండగా.. అదే రోజు నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, సాంకేతిక విద్య శాఖ కమిషనర్‌గా కొనసాగుతున్న బుర్రా వెంకటేశం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితో కలిసి ఇందుకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను శుక్రవారం వెల్లడించారు. ఈ సెట్-2024 అడ్మిషన్లకి సంబంధించిన కమిటీ శుక్రవారం సమావేశమై షెడ్యూల్‌ను ఖరారు చేసింది. జూన్ 08 నుంచి విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 11 వరకు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 10 నుంచి జూన్ 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. జూన్ 10 నుంచి జూన్ 14 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశ మిచ్చారు. జూన్ 18న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జూన్ 18 నుంచి 21 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో జులై 15, 16 తేదిల్లో వివరాలను అప్‌లోడ్ చేయాలి. జులై 17న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 17, 18 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జులై 21న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యా ర్థులు జులై 21 నుంచి 23 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. సీటు పొందిన విద్యార్థులు జులై 22 నుంచి 24 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను 24న వెలువడ నున్నాయి.. స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను జులై 30లోపు పూర్తి చేయనున్నారు.

# వేసవి సెలవులతో భక్తజనసంద్రంగా తిరుమల

## వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,మే 24 ప్రభాతవార్తప్రతినిధి:** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగి యడం.. విద్యార్థులకు పరీక్షల ఫలితాలు వెలు వడటం.. మొక్కులు తీర్చుకునేందుకు అనేక రాష్ట్రాల నుండి తిరుమలకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు. వేసవిసెలవులు కొనసాగుతుండటంతో వారాంతం శని, ఆదివారాలు సెలవులు కూడా కావడంతో ఏడుకొండలు భక్త జనసంద్రంగా మారింది. శుక్రవారం ఉదయానికి లక్షమందికిపైగాభక్తులు తిరు మలలో ఉండటంతోకొండ కిటకిటలాడు తోంది. ఉదయం 6 గంటలకే వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల రెండు కిలోమీటర్లు వరకు చేరాయి. వెలుపల క్యూ లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిల బడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టే సూచనలు ఉన్నాయి. టిటిడి అధికారులు కూడా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా సామాన్యభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారాంతం శుక్ర, శని, ఆది వారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ప్రముఖులు, సామాన్య భక్తులు ఈ మార్పును గమనించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# ఎసిపి ఉమామహేశ్వరరావు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో ఎసిబికి చిక్కిన సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావు కస్టడీ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో శుక్రవారం జరిగిన విచారణ వాయిదా పడింది. అక్రమాస్తుల కేసులో ఎసిపి ఉమా మహేశ్వరరావు గత మంగళవారం అరెస్టవడం తెలిసిందే. బుధవారం నాడు ఆయనను ఎసిబి అధి కారులు రిమాండుకు తరలించారు. ఆయన వద్ద 50 కోట్ల రూపాయలకు పైగా అక్రమా స్తులు వున్నట్లు గుర్తించిన ఎసిబి అధికారులు ఈ ఆస్తులు ఎలా సంపాదించాడనే దానిపై విచారించేందుకు ఎనిమిది రోజులు తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరుతూ గురువారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎసిబి తరపున వాదనలు వినిపించిన న్యాయ వాదులు ఎసిపి ఉమామహేశ్వరరావు అక్రమాల ను కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై ఎసిపి తరపు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనల తరువాత కేసు విచారణను న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు.

# భూంపల్లి ఎస్ఐ రవికాంత్‌పై వేటు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని భూంపల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న రవికాంత్‌ను మల్టీజోన్ 1 ఐజి రంగనాథ్ సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూతగాదా కేసులో బాధితుడికి కాకుండా ప్రత్యర్థులకు వత్తాసు పలికినందుకు సదరు ఎస్ఐపై వేటు పడింది. కాగా ఇంతకుముందు ఇదే ఎస్ఐ రవికాంత్ మెదక్ జిల్లా శివంపేట్ పోలీసు స్టేషన్ ఎస్ఐగా పనిచేసిన సమయంలో ఒక మామిడి తోటలో 50 టన్నుల మామిడిపళ్లు చోరీ అయినట్లు తోట యజమానురాలు ఫిర్యాదు చేయగా దీనిపై వెంటనే కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు ఇది సివిల్ కేసుగా పరిగణించి దానిని మూసివేసేందుకు యత్నించాడు. దీనిపై మెదక్ జిల్లా ఎస్పి అంతర్గతంగా జరిపిన విచారణలో సదరు ఎస్ఐ గోల్‌మాల్ వ్యవహారాలు నిజమని నిర్ధారణ అవడంతో ఆయనపై వేటువేస్తూ ఐజి రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు.

# జీయంగార్ల నమ్మాళ్వార్‌శాత్తుమొర



**తిరుమల,మే 24 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో కపిలతీర్థం సమీపంలోని ఆళ్వార్ తీర్థంలో వేంచేసి ఉన్న నమ్మాళ్వార్ సన్నిధిలో శుక్రవారం నమ్మాళ్వార్ శాత్తుమొర జీయంగార్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ ఆలయం 1500 సంవత్సరాల పురాతన మైనది, భగవద్ రామానుజులు మొదటిసారి తిరుపతికి వచ్చినపుడు మొట్టమొదట ఈ ఆలయాన్ని సందర్శించి ఒక సంవత్సరంపాటు ఈ ఆలయంలో వేంచేసినట్లు శాసనాలద్వారా తెలుస్తోంది. అలిపిరి పాదాల మండపం వద్ద రామాయణ కాలక్షేపం, అధ్యయనం చేసే వారని అర్చకులు తెలిపారు. ఈ ఆలయంలో నమ్మాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, భగవద్ రామానుజులు, తిరువరంగత్తు అముదనార్ విగ్రహాలను ప్రతిష్టించి ఉన్నారు. ఈ శాత్తుమొరలో పెద్దజీయంగారు, చిన్న జీయంగార్లు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 3 మాల్‌ప్రాక్టీస్ కేసులు

## 91 శాతం మంది విద్యార్థులు హాజరు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీ డియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్ర వారం ప్రారంభమయ్యాయి. శుక్రవారం జరిగిన ఇంటర్ పరీక్షల్లో మొదటి సంవత్సరంలో 2 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. ద్వితీయ సంవత్సరంలో ఒక మాల్ ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్య దర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రా లను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యా ర్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 పరీక్షకి 85,165 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 78,113 మంది హాజరయ్యారు. ఖమ్మంలో రెండు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇక ఇంటర్ సెకండియర్ సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2కి 32,310 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,625 మంది హాజరయ్యారు. హైదరా బాద్‌లో ఒక మాల్ ప్రాక్టీస్ కేసు నమోదయింది.

**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**E132400055** - Transport of Ammonium Nitrate Melt from Chembur / Taloja to SME manufacturing plants located at Ramagundam area of SCCL for a period of 2 Years - 30.05.2024 - 17:00 Hrs.

**E152400014** - Procurement of 35HP and 90HP VT Pump Sets with Mechanicals & Electricals to civil department, Corporate kothagudem - 06.06.2024 - 17:00 Hrs.

**E052400015** - Procurement of Non-ferric Alum on Rate contract basis for a period of two years for 2X600 MW STPP - 06.06.2024 - 17:00 Hrs.

**E152400026** - Procurement of 15 HP and 40 HP Pumps to various areas of SCCL - 06.06.2024 - 17:00 Hrs.

**E152400028** - Procurement of 40 LB and 60 LB Rails for various areas of SCCL - 06.06.2024 - 17:00 Hrs.

**E092400035** - Procurement of Items required for S&PC Department - 06.06.2024 - 17:00 Hrs.

**E172400039** - Comprehensive AMC for 800 lines TADIRAN make EPABX system working at Head office of SCCL for a period of 3 years - 07.06.2024 - 17:00 Hrs.

**E052400016** - Procurement of EN-8 BRIGHT STEEL BARS of 25.4 MM DIA and 30.5 MM DIA for use at Main Work Shop, KGM - 10.06.2024 - 17:00 Hrs.

**E192400045** - Hiring of 10T capacity Non-Tipper Lorries for a period of 4 (Four) years with a Clause for 1 (One) year extension based on condition and performance of the Vehicle and requirement of SCCL for use at Areas and Departments - 11.06.2024 - 17:00 Hrs.

**E022400048** - Procurement of KENNAMETAL make Dual Tungsten Carbide Tipped Cutting Edge sets for Motor Graders on Rate Contract for a period of 1 year - 13.06.2024 - 17:00 Hrs.

**E082400046** - Procurement of Plastic Pedastals for Coal Tubs under RC for 2 years - 13.06.2024 - 17:00 Hrs.

**E102400038** - Supply, Supervision & testing for erection and commissioning of 145 KV 3150A SF6 Gas Circuit Breakers - 19.06.2024 - 17:00 Hrs.

**E042400011** - Procurement of Transformer Oil New on RC basis for a period of 2 years to use at all areas of SCCL against Open enquiry through Critical mode Tender cum E-Reverse auction - 21.06.2024 - 17:00 Hrs. **GM (MP)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**CW/KGM/e-08/2024-25, Dt.21.05.2024** - Providing APP membrane for arresting roof leakages to workmen quarters of Babu Camp & Burma Camp areas etc., at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 26,53,751/- - 06.06.2024 - 04.00 P.M.

**CW/KGM/e-09/2024-25, Dt.21.05.2024** - Arresting roof leakages by providing APP membrane over the slab of MC type qtrs., near Santa market at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 33,27,318/- - 06.06.2024 - 04.00 P.M. **GM (Civil)**

PR/2024-25/ADVT/MP/CVL/05

**DIPR.No.7-PP/CL/Advt/1/2024-25, Dt: 24.05.2024**

వార్త

ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్ద పెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# పర్యావరణ ముప్పు!

తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్లుగావ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవతప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ,ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో అనూహ్యమైన మార్పులు తలెత్తి విపత్తు వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి విపత్తులకు కారణం అవుతున్నాయని ఎన్నోఅధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్‌లో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన చేస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఇంకొకపక్క భూగర్భ జలాలను విపరీతంగా తోడివేయడంతో భూమి కుంగడం, ఉష్ణోగ్రతలు పెరిగి మంచుకొండలు కరగడంతో సముద్ర మట్టాలు పెరిగి నగరాలను ముంచి వేస్తాయని తాజాగా పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వెలిబుచ్చారు. దాదాపు డెబ్బైఐదుకుపైగా నగరాలు ముంపునకు గురవుతాయని స్పష్టం చేస్తున్నారు. ఇక ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగు తుందని, ప్రధానంగా అటవీ సంపద వేగంగా హరించుకు పోతుందని స్పష్టం చేసింది. భారత్‌లో రోజూ దాదాపు మూడువందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్, విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. అనాదిగా మానవాళి జంతుజాలం అడవులపై ఆధారపడి మనుగడ సాగిస్తూ వస్తున్నాయి. నదుల పుట్టుకకు అపారమైన సహజవనరులకు అడవులే నిలయాలు. జీవవైవిధ్యాన్ని పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో అడవులుఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రెండువందల కోట్ల మందికిపైగా అటవీ వనరులపై జీవనం సాగిస్తున్నారు. యేటా అటవీ ఉత్పత్తుల విలువ దాదాపు డెబ్బైవేల కోట్ల డాలర్లకుపైగా ఉంటుందని ఇటీవలే ప్రపంచబ్యాంకు నివేదిక స్పష్టంచేస్తున్నది. భూమిపై లభిస్తున్న ప్రాణవాయువులో అధికశాతం అడవుల నుంచే వస్తున్నది. జాతీయ అటవీ విభాగం 1952నాటి నివేదిక ప్రకారం దేశ భూభాగంలో మూప్పైమూడు శాతంవిస్తీర్ణంలో అడవులుండాలి. ఎత్తైన పీఠభూముల ప్రాంతాల్లో అరవైశాతం, మైదాన భూముల్లో ఇరవైశాతం ఉండాలి. ఈశాన్యభారతం మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్,జార్ఖండ్, అండమాన్ నికోబార్ ప్రాంతాల్లో మాత్రమే ఈ విధానాలకు లక్ష్యాలకు అనుగుణంగా అడవులున్నాయి. మిగిలిన నష్టాల్లో ఇప్పటికే కనీసస్థాయి నుంచి తగ్గుముఖం పట్టాయి. 2019నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.67శాతం అధికంగా ఉన్నరాష్ట్రాల్లో మిజోరం,అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, తదితర రాష్ట్రాలున్నాయి. దక్షిణ భారతంలో కేరళలో 54 శాతం పైగా అడవులు ఉండగా తమిళనాడులో 20.17 శాతం,కర్ణాటకలో 20.11 శాతం,తెలంగాణలో 18.36 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 17.88శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే అటవీవిస్తీర్ణం మరింత పడిపోయే ప్రమాదం ఉంది. ఈ కారణంగానే భూతాపం పెరిగిఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని పర్యావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే ధోరణులు కొనసాగితే మరో డెబ్బైఐదేళ్లనాటికి వాతావరణంలో ఊహించని మార్పులు చోటుచేసుకొని సమస్త ప్రాణకోటి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని శాస్త్రజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లోనే కాదు ప్రపంచంలో ఎక్కడైనా అడవులు తరిగి కొండలు మైదానాలుగా మారితే వన్యప్రాణుల ఉనికి కూడా ప్రమాదంలో పడుతుంది. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఐక్యరాజ్యసమితి ప్రపంచస్థాయి సదస్సులు నిర్వహిస్తున్నది. అందులో భాగంగానే 2015లో జరిగిన పారిస్ వాతావరణ ఒప్పందం సదస్సులో అనేక తీర్మానాలు చేశారు. ప్రపంచ సరాసరి ఉష్ణోగ్రత పెరుగుదల, పారిశ్రామికీకరణ, పూర్వస్థాయి కంటే రెండు డిగ్రీల సెంటిగ్రేడ్‌లకు తక్కువ ఉండేలా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. దాని ప్రకారం భారత్‌లో2030 నాటికి 250కోట్ల నుంచి 300కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా విస్తరణ చేపట్టాల్సి ఉంది. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణత 33శాతానికి పెరగాల్సిన అవసరముంది. కానీ ఆ కోణంలో అడుగులు పడుతున్నట్లు కన్పించడం లేదు. ఏదిఏమైనా అడవుల సంరక్షణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా జీవకోటి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.

నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.



రాగూర్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలి

రాష్ట్రంలో 125మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉండే పాలిథిన్ కవర్లపై కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా నిషేధంవిధించినా ఆచరణలోమాత్రం అదికనిపించడం లేదు. పాలిథిన్ సంచుల వినియోగం మరీ ఎక్కువగా ఉంది. ఎప్పుడో నిషేధించిన 75మైక్రాన్ల మందం కలిగిన సంచులు కూడా నేటికీ వినియోగిస్తున్నారు. కూరగాయలు, టిఫిన్, కిరాణా, పెద్ద దుకాణాలు, హోల్‌సేల్ దుకాణాల్లో పెద్దసంఖ్యలో పాలిథిన్‌కవర్లు వినియోగిస్తున్నారు. పాలిథిన్ కవర్లను నిషేధించడంలో అధికారులు విఫలమవ్వడంతో రహదారులు, కాలువలు ఇలా ప్రతి చోటా అవి దర్శనమిస్తున్నాయి. ఇళ్ల ముందర, రోడ్డుపై ఈ కవర్లలో పారేసిన వ్యర్థాలను పశువులు తిని అనారోగ్యానికి గురవుతున్నాయి. ఇన్ని అనర్థాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యావరణానికి హాని కలిగించే పాలిథిన్ సంచులపై అధికారులు ఉక్కుపాదం మెపాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### మద్యాన్ని నిషేధించాలి

హైదరాబాద్ సహా పలునగరాల్లో, కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనవాసాలు, పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంతమంది వ్యాపారులు పట్టించుకోకుండా వారివ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ దుకాణాలు ఉండడంవల్ల అక్కడగొడవలు, ప్రమాదాలుజరిగే అవకాశముంది.

-ఇట్టబోయిన రాజు, కొండాపూర్

### క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యాహక్కు చట్టంప్రకారం అన్నిప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో ఆడుకోవడానికి ఆటస్థలాలు, క్రీడాపరికరాలు ఉండితీరాలి. అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్ వంటిదేశాలు పోటీపడుతూ విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహించే దిశగా ముందుకు దూసుకెళ్తున్నాయి. కావునా మనదేశంలో కూడా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడామైదానాలు ఏర్పాటు చేయాలి.

-ఎన్.రాజేష్, వరంగల్

### సినిమా థియేటర్ల మూత

వినోదంతోపాటు విజ్ఞానాన్ని, సంగీత జ్ఞానాన్ని ఆహ్లాదకరమైన కుటుంబ వ్యవస్థ రూపాన్ని, సామాన్యుల మనస్సుల్లో సజీవ శిల్పంగా నిల్పిన సినిమాపరిశ్రమ ఒకనాటి మాట. మారుతున్న జనరేషన్‌కు అనుకూలంగా కొత్త సాంకేతికతను జోడించడం ప్రారంభించడం అసహజం, అతిశయోక్తి చోటుచేసుకుని ప్రేక్షకులకుఈరంగం దూరమైంది. రాజకీయ నటుల జీవితాలు సినిమా కథల్లో బలవంతపు బయోపిక్‌లై, మరోపక్క సినిమా రంగం వారు తమ ఉనికికోసం రాజకీయాల్లో కలగాపులగమై వీటిల్లోనే చట్టాలు, న్యాయాలుభాగమై, ఒకరినొకరు విమర్శించుకుంటున్న కారణం కూడా వాస్తవాలకు, అవాస్తవాలకు హద్దులు చెరిగిపోయి అదికూడా కొంతసినిమా రంగంవిలువ తగ్గడానికి కారణమవుతోంది. లక్షలాది మంది కార్మికులకు జీవనాధారమై, కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి తీస్తున్న సినిమాలు థియేటర్లలో పట్టుమని పదిరోజులు కూడా ఆడకపోవడానికి కారణాలు ఇప్పటికైనా నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులు విశ్లేషించుకోకపోతే భవిష్యత్తులో ఇప్పటికే కుదేలైపోయిన నాటకరంగానికి నకలుగా మిగులుతుంది సినీ పరిశ్రమ.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### చైనాతో సవాళ్లు

భారత ప్రధాని మార్చిలో ప్రారంభించిన టన్నెల్ చాలా వ్యూహాత్మకమైంది. అవసరమైంది. అంత మాత్రమే కాదు చైనా నుండి ఎదుగుతున్న సవాళ్లను తట్టుకోవడానికి గౌహతి మీదుగా తవాంగ్ వరకు నిర్మించిన ఈ సొరంగం అత్యవసర పరిస్థితులలో తొందరగా లక్ష్యం చేరడానికి ఉపయోగపడుతుంది. అంతే కాదు తవాంగ్‌లో వేళ్లు విరిసిన సాంస్కృతిక వైవిధ్యం గొప్ప చరిత్ర ఉన్న నేపథ్యం ఒకవైపు, బ్రహ్మపుత్ర నది అడ్వాంటేజ్ ఈ సొరంగాన్ని బహుళ ఉపయోగంగా మారుస్తున్నాయి.

-భారత అవినాష్, జనగామ

### పేదరికం తగ్గిందా?

పేదరికం నిజంగా తగ్గిందా అని అనిపిస్తుంది. ప్రపంచ ఆకలి సూచిలో 111వస్థానంలో ఉన్నదంటే పేదరికం తగ్గినట్టేనా లేక పెరిగినట్టా? దేశంలో 47శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. దేశంలో పేదరికం తగ్గింది అని చెప్పడానికి అనుసరించిన ప్రామాణికాలు ఏమిటనేది స్పష్టత లేకుండానే పేదరికం తగ్గిందంటున్నారు. దేశంలో మానవవనరుల అభివృద్ధి జరగకుండాపేదరికంఎలా తగ్గుతుంది?

-ఎం.నాగరాజు, కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాబడి కోసం భద్రతకు నీళ్లు

**మద్యం ద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించినా, మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. లక్షల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులీడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లుతెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, అలక్ష్యంతోనో వాహనాలను నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోలాగా మరణాలకు కారణమైన వాహనచోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.**

**దామెర్ల సాయిబాబ**

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో, వీరస్వర్గమో అన్నట్లుగా కదనరంగంలోకి దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగిరావడమో లేక పోరులో అమరుడుకావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా, దానికి ఒక లక్ష్యం, అర్థం పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశంకోసం ప్రాణాలు త్యాగం చేశాడనే మాటలకు అందని సంతృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన వీరజవానులను ఇప్పటికీ మననం చేసుకుంటూనే ఉంటాం. అలాగే దేశంకోసం పోరాటాల్లో అసువులు బాసిన మన నేతలకు జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు. పోరాటమూ లేదు. ఏ కార్యసిద్ధి సాధించే ప్రయత్నమూ లేదు. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డుప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తూ జీవచ్ఛవంలా బతుకీడుస్తున్నారు. ఒకరోఇద్దరో కాదు. ఒక రోజో, రెండు రోజులో కాదు. యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు తొంభైఆరులక్షల అరవైరెండువేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మంది మృత్యువాతపడినట్లు అధికార రికార్డులు వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రుల సంఖ్య ఎన్ని లక్షల్లో ఉంటుందో అంచనాకే అందదు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీనికితోడు ఇటీవల కాలంలో రోడ్లపక్కన నిలుపుతున్న వాహనాలు భారీ ప్రమాదాలకు చోటు ఇస్తున్నాయి. కేంద్ర, రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం రోడ్లపై నిలిపిన వాహనాల కారణంగా 2021లో పదకొండువేల ఆరువందలకు పైగాప్రమాదాలు జరిగితే దాదాపు నాలుగువేలతొమ్మిది వందల మందికిపైగా అసువులు బాసారు. 2022నాటికి అవి పద్నాలుగువేల నూటముప్పైకిపైగా ప్రమాదాలు పెరగగా ఆరువేల మందికిపైగా మృతిచెందారు. గత పదేళ్లలో ఇలాంటి ప్రమాదాలు యాభైవేలకుపైగా ఉండవచ్చునని అధికార అంచనాలను బట్టే తెలుస్తున్నది. వాహనాలు నిర్లక్ష్యంగా, నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ కారణంగా ప్రధానంగా తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తదితర రాష్ట్రాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో రోడ్లపక్కన ఎలాంటి సంకేతాలు లేకుండా నిలిపిన వాహనాలు కన్పించక చోదకులు నేరుగా పోయిఢీకొడుతున్నారు. ఈ ప్రమాదాలు ఇంతగా పెరుగుతున్నా అధికారులు ఏమాత్రం స్పందనలేక, చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరం. బెంగళూరు జాతీయ రహదారిలో ఇటీవల గస్తీ బృందాలతో పర్యవేక్షణ చేస్తూ నిర్లక్ష్యంగా రోడ్డుపక్కన పార్కింగ్‌చేసే వాహనాల సమాచారం సేకరించి చర్యలు ప్రారంభించారు. జాతీయ రహదారులపై వాహన చోదకుల కోసం ప్రతి యాభై కిలో మీటర్ల దూరానికి నిర్మించిన విశ్రాంత గదులు నిరుపయోగంగా ఉన్నాయి. ఇలా రోడ్డుపక్కన పార్కింగ్ చేసిన వాహనాలు రోడ్లపైన గుంతలు, అధిక వేగంతో దూసుకువెళ్లడం, వీటన్నింటిని మించి మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నది. కేంద్ర, రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వశాఖ ఇటీవల ప్రకటించిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షలఅరవైవేలకు పైగా ప్రమాదాలు చోటుచేసుకొని లక్షాఅరవై ఎనిమిదివేల మంది ప్రాణాలుకోల్పోగా దాదాపు నాలుగున్నర లక్షలమంది గాయపడ్డారు. 2021తో పోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం, మరణాలు 9.4 శాతం మేర పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేనుశాతం పెరిగింది.


## ఒక్క మాట

భారతదేశంలో సగటున నిత్యం రోజూ పన్నెండు వందలకు పైగా ప్రమాదాలు జరుగుతుండడం, వాటిల్లో ప్రతిరోజూ నాలుగువందల అరవైమందికిపైగా ప్రాణాలు వదులుతున్నారు. 2022లో ముప్పైమూడు శాతం రహదారి దుర్ఘటనలు జాతీయ రహదారిపైనే చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నవారిలో అరవైశాతం దాకా పద్దెనిమిది నుంచి ముప్పైఐదేళ్ల ఉన్నవారే. ఈ ప్రమాదాలను నియంత్రించి మరణాల సంఖ్యను తగ్గించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2010- 2021 మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా రోడ్డుప్రమాదాల మరణాలు ఐదుశాతం మేరతగ్గాయి. సగటున యేటా పదిలక్షలకు పైగా దిగివచ్చినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం 108 ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో రహదారి ప్రమాదాలు తగ్గుముఖం పడుతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం అదేకాలానికి పదిహేను శాతానికి పెరిగిపోయాయి. ఇక రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలనే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారు. 2024నాటికి రోడ్డు ప్రమాదాల మరణాలు యాభై శాతం మేర తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యం కాదని ఆ తర్వాత గ్రహించి ఆ లక్ష్యాన్ని 2030వరకు పొడిగించారు. ప్రమాదాలకుగురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదులుతున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రమాదాల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నాయి. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. సంపాదన చేస్తున్న భర్తో,కుమారుడో, లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితిని మనసు పెట్టి పెద్దలుఆలోచించాలి. ఒక్కోసారి ఆ కుటుంబాల విషాద గాథలు వింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందోరెండు వందల మందో అసువులు బాస్తే భూమి, ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదాల్లో ఇలా వేలాదిమంది మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గూర్చిపాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు పెద్ద ఎత్తున మరణాల సంభవించినప్పుడు చేసే హడావుడి అంతా ఇంతాకాదు. సమీక్షలు, సమావేశాలు ఏర్పాటుచేసి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామని ప్రకటించడం, ఆ తర్వాత మరచిపోవడం సర్వసాధారణమైంది. ఈ ప్రమాదాల నివారణకు ఏ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి రోడ్డుభద్రతా సంస్థను ఏర్పాటుచేశారు. కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షణ చేసేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్‌హోదా కలిగిన అధికారిని నియమించారు. రెండు రాష్ట్రాల్లో రెండు సేఫ్టీ అథారిటీలున్నాయి. దాదాపు మూడు దశాబ్దాల కాలంగా ఆ కార్యాలయాలకు పని కల్పించకుండా కేవలం సంతకం పెట్టే పరిస్థితి కల్పించారు. ఇక కేంద్ర ప్రభుత్వం కూడా 2005లోనే రహదారి భద్రత ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్ సుందర్ నేతృత్వంలో కమిటీని నియమించింది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆ కమిటీ 2007లో ఒక నివేదికను సమర్పించింది. అప్పుడే ఎనభైశాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం ద్వారా జరుగుతున్నాయని ఆ నివేదికలో స్పష్టంగా పేర్కొంది. ఆ తర్వాత కూడా కమిటీలెన్నో వచ్చాయి. చట్టంలో కూడా మార్పులు చేశారు. అధిక శాతం ప్రమాదాలు మద్యం మత్తువల్లనే జరుగుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించినా, మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కల్లోకి తీసుకోవడంలేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. లక్షల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులీడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యంసేవించో, అలక్ష్యంతోనో వాహనాలను నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లో లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. •

# విసిల నియామకంలో తొందరపాటు వద్దు!

**డా.కాటేపాగ యుగంధర్**

యూనివర్సిటీలలో వైస్‌ఛాన్సలర్ పదవీకాలం మొన్న 21వతేదీన ముగియడంతో సీనియర్ అధికారులతో తాత్కాలికంగా విసి పోస్టులను భర్తీ చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కొత్త వైస్‌ఛాన్సలర్ నియామకం కసరత్తుకు శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. తెలంగాణలోని వివిధ యూనివర్సిటీలకు నియమించిన విసిల పనితీరును ప్రభుత్వం పరిశీలించి అందులో జరిగిన లోటుపాట్లను సరిదిద్దాలి. యూనివర్సిటీలు అంటే ఉన్నత విద్యావ్యవస్థలు. ఎంతోమంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేసి దేశ, విదేశాలలోని వివిధ రంగాలలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడం జరిగింది. కావున ప్రభుత్వం పతనమవుతున్న విశ్వవిద్యాలయాలను పవిత్రమైన విశ్వవిద్యాలయాలుగా తీర్చిదిద్దాలి. ఏ ప్రభుత్వం అయినా యూనివర్సిటీలను కాపాడకుంటే ఆ ప్రభుత్వాలు పతనమవుతాయి. ఎందుకంటే యూనివర్సిటీలలో చదువుకునే వారు గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద విద్యార్థులు, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, అగ్రకులాల పేద బిడ్డలు. ఈ వర్గాలకు చెందిన బిడ్డలు చదువుకుని బాగుపడాలంటే ప్రభుత్వం నాణ్యమైన విద్యనందించాలి. నాణ్యమైన విద్యతోపాటు వారి బంగారు భవిష్యత్‌కు పునాది వేయలి. విసిలు అంటే యూనివర్సిటీ నియమ నిబంధనలను పాటించి వాటినే అమలు పరిచే విధంగా నిర్ణయాలు ఉండాలి. యూనివర్సిటీ విద్యా ప్రమాణాలను, శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచి పటిష్టమైన విద్యను అందించాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్య కావాలంటే వాటికి సంబంధించిన బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి తోడ్పడాలి. అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, అసోసియేట్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించుకోవాలి. వీటి




నియామకంలో ఏవిధమైనటువంటి రాజకీయ పలుకుబడి లేకుండా ఆర్థిక లాభార్జన కోసం (ఆర్థిక దోపిడీ, అవినీతి) కోసం పాటుపడకుండా అర్హులైన వారిని నియామకం చేసుకోవాలి. అలాగే అనుభవం కలిగిన ప్రొఫెసర్లతో పేద విద్యార్థులకు వివిధ రంగాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అవగాహన, శిక్షణ ఇప్పించాలి. 'కార్పొరేట్ విద్య' పడగ విప్పి కోరలు చాచి బుస కొడుతుంది. పేద విద్యార్థులు వాటిని అందుకోలేరు. కనుక కార్పొరేట్ శక్తుల కంటే దీటుగా యూనివర్సిటీ విద్యార్థులను తీర్చిదిద్దాలి. విద్యార్థుల భవిష్యత్‌తోపాటు యూనివర్సిటీల భవిష్యత్‌ను కూడా కాపాడాల్సిన బాధ్యత విసిలదే. యూనివర్సిటీల్లో విద్యార్థులను రాజకీయ, ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతికపరమైన మేధోసంపత్తి కలిగిన మేధావులుగా తీర్చిదిద్దాలి. కాని రాజకీయ పార్టీలకు, నాయకులకు కాని వారి ప్రలోభాలకు లొంగకుండా రాజకీయ ప్రమేయంలేని విద్యావ్యవస్థను నిర్మించుకోవాలి. యూనివర్సిటీ విద్య అంటే సిసి కెమెరాల ఫుటేజీలతో నిఘాపెట్టి పరిశీలించడం కాదు. విశ్వవిద్యాలయాలు అంటే విశ్వ పరిజ్ఞానాన్ని కలిగిన 'జ్ఞాన' సంపాదన పంపిణీ సంస్థలుగా వాటిని మెరుగుపరచాలి. విసిలు అంటే యూనివర్సిటీ రూపురేఖలను మార్చేవిధంగా ఉండాలి. కానీ యూనివర్సిటీలను పతనం చేసి విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసి ప్రభుత్వానికి ఏజెంట్‌గా పనిచేసే అధికారిగా ఉండకూడదు. విసిలను నియమించేటప్పుడు అన్ని విధాలుగా ఆలోచించి అనుభవజ్ఞులు అయిన మేధోసంపత్తి కలిగిన వారిని ఏ విధమైన రాజకీయ పార్టీకి సంబంధం లేని వ్యక్తులను యూనివర్సిటీలకు విసిలుగా నియమిస్తే విద్యార్థుల భవిష్యత్‌తోపాటు యూనివర్సిటీల భవిష్యత్ కూడా బాగుపడుతుంది. కనుక ప్రభుత్వం తొందరపాటు నిర్ణయం తీసుకోకుండా ఆలోచించి అనుభవజ్ఞులైన వారిని విసిలుగా నియమించాలి. •

# విదేశీ ఉద్యోగాలపై అప్రమత్తత అవసరం!

**మహమ్మద్ ఆరిఫ్**

విదేశాల్లో పెద్ద ఉద్యోగం, ఎసి రూముల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ పని. రూ.లక్షల్లో సంపాదన అని చెప్పి నిరుద్యోగ యువతను నమ్మించి విదేశీ ముఠాలకు విక్రయిస్తున్న ముగ్గురు సభ్యులను విశాఖ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. ఫారిన్ జాబ్స్ పేరుతో గతంలోనూ రష్యా ఆర్మీలో భారత యువతను చేర్పించిన విషయం బయటికొచ్చింది. అంతేకాకుండా చాలా మంది గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల పేరుతో విజిటింగ్ వీసాలపై పంపి మోసం చేస్తున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. అందుకే విదేశాల్లో ఉద్యోగం అంటే ఒకటికి రెండు సార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. విశాఖలో వెలుగు చూసిన ఫారిన్ జాబ్ స్కామ్‌లో విస్తుగొలిపే విషయాలు వెలుగు చూశాయి. కంబోడియాలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేయడానికి పిలిచి, వారిని చైనా కంపెనీ ఏజెంట్లకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అక్కడ వారితో జాబ్ స్కామ్‌లు, టాస్క్‌గేమ్ వంటి సైబర్ ఫ్రాడ్స్ చేయిస్తున్నట్లు నిర్ధారించారు. రెండేళ్లలో ఏజెంట్ల ద్వారా తెలంగాణ, ఎపితోపాటు దేశవ్యాప్తంగా ఐదువేల మంది కంబోడియా వెళ్లినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. వీరిని చైనా ముఠాలు కనుక్కొని సైబర్ నేరాలపై శిక్షణ ఇచ్చి మోసాలు చేయిస్తున్నట్లు గుర్తించారు. ఎవరైనా నిరాకరిస్తే చీకటి గదుల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఓ బాధితుడు పోలీసులకు తెలిపాడు. అంతేకాకుండా కొంతకాలం క్రితం రష్యాలో ఉద్యోగాల పేరిట కొందరు ఏజెంట్లు భారతీయులను తీసుకువెళ్లి రష్యా ఆర్మీలో సహాయ సిబ్బందిగా చేరుస్తున్నారని విదేశాంగ శాఖ గుర్తించింది. అలాంటి ఉద్యోగాల్లో చేరి తమ ప్రాణాలను ప్రమాదంలో పడేసుకోవద్దని హెచ్చరించింది. టర్కీ సమీపంలోని అజర్ బైజాన్‌కు 29 మందిని స్టూడెంట్ వీసాపై తీసుకువెళ్లి ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేసిన ఘటన గతంలో శ్రీకాకుళంలో వెలుగుచూసింది. అక్కడి పోలీసులు గుర్తించి బాధితులను ఇండియాకు తిరిగి పంపించారు. విశాఖపట్నంలో ఓ కన్సల్టెన్సీ సంస్థ సౌదీలో రెండేళ్లపాటు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని 76 మంది నుంచి రూ. 60వేల చొప్పున వసూలు చేసింది. విజిటింగ్ వీసాపై సౌదీకి తీసుకెళ్లి పని కల్పించింది. అయితే ఆరు నెలలకే వీసా గడువు ముగియడంతో ఆ దేశం వారందరినీ ఇండియాకు వెనక్కి పంపించేసింది. బాధితులంతా పోలీసు



లను ఆశ్రయించారు. విదేశాల్లో ఉద్యోగాల ఆశ చూపి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటనలు గతంలో అనేకం వెలుగు చూశాయి. స్వీడన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ విశాఖలో ఓ సంస్థ నిరుద్యోగులకు టోకరా వేసింది. 70 మంది నుంచి రూ.కోటి వరకు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. యూరప్, మలేషియా పంపిస్తామని ఏజెంట్లు మోసం చేశారని జగిత్యాలలో చాలా మంది పోలీసులను ఆశ్రయించారు. అంతేకాకుండా తెలంగాణ వంటి రాష్ట్రంలో గల్ఫ్ మోసాలు తరచూ బయటపడుతూనే ఉంటాయి. గల్ఫ్ పంపిస్తామని నిజామాబాద్ జిల్లాలో ఓ ఏజెంట్ రూ.4కోట్ల వరకు వసూలు చేసి పరారయ్యాడు. విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలు ఎక్కువగా తూర్పు, ఐరోపా దేశాలు. గల్ఫ్ కంట్రీస్, ఇజ్రాయెల్, కెనడా, మయన్మార్ వెళ్లే నిరుద్యోగులకు ఎదురవుతున్నట్లు భారత విదేశాంగ శాఖ గుర్తించింది. అందుకే విదేశాల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు చేయాలనుకుంటే రిజిస్టర్డ్ రిక్రూటింగ్ ఏజెంట్స్‌ను మాత్రమే సంప్రదించాలని, చట్టపరమైన నిబంధనలను అనుసరించి మాత్రమే విదేశాలకు వెళ్లాలని సూచిస్తున్నది. విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడేవారు ఎక్కువగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విటర్‌లాంటి సామాజిక మాధ్యమాల ద్వారానే సంప్రదిస్తున్నారని తమ ఆఫీసు అడ్రస్‌గానీ, ఇంటి అడ్రస్‌గానీ తెలియనివ్వడంలేదని గుర్తించింది. అందుకే రిజిస్టర్డ్ ఏజెంట్లందరూ తమ కార్యాలయం ఎదుట ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్‌ను కచ్చితంగా డిస్‌ప్లే చేయాలని కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ గుర్తింపులేని రిక్రూటింగ్ ఏజెంట్లు ఎవరైనానిరుద్యోగులకు మాయమాటలు చెప్పి విదేశాలకు పంపిస్తే కఠినశిక్షలు ఉంటాయని హెచ్చరించింది. ఇమ్మిగ్రేషన్ చట్టం 1983 ప్రకారం ఇది మానవ అక్రమ రవాణా కిందికి వస్తుందని స్పష్టం చేసింది. మెరుగైన ఉపాధి కోసం చాలామంది భారతీయులు విదేశాలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే చాలా మంది నకిలీ ఏజెంట్ల చేతుల్లో మోసపోతూ, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అందుకే విదేశీ ఉద్యోగ ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రిజిస్టర్ చేయని రిక్రూట్‌మెంట్ ఏజెంట్ల ద్వారా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవద్దని పేర్కొంటున్నారు. ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారు ముందుగా ఏజెంట్ వివరాలను తెలుసుకోవాలి. విదేశాంగ శాఖలో ఏజెంట్‌గా నమోదు చేసుకున్నారా లేదా పరిశీలించాలి. ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ నంబర్ చెక్ చేయడానికి భారత ప్రభుత్వ వెబ్‌సైట్‌ను విజిట్ చేయాలి. అసలైన ఏజెంట్ల రిజిస్ట్రేషన్ నంబర్లు ఈ వెబ్‌సైట్లో లిస్ట్ అయి ఉంటాయి. అంతేకాకుండా ఆఫర్ లెటర్‌ను నిశితంగా పరిశీలించాలి. ఉద్యోగ నిబంధనలు, షరతులతోపాటు జీతం, జాబ్ కాంట్రాక్ట్ వివరాలు లేకుంటే ఆ ఆఫర్ లెటర్ మోసపూరితమని గ్రహించాలి. అప్రమత్తంగా ఉండాలి. •

# పాక్ ఒకప్పుడు మాదేశమే అని అక్కడే చెప్పా!

## లాహోర్ పర్యటనపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 24:** దాయాది పాకిస్థాన్ ఆందోళనలకు ప్రధాన కారణం తానేనని ప్రధాని మోడీ అన్నారు. ఆదేశం ఎంతశక్తిమంతమైందో తాను స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించానని అన్నారు. పొరుగుదేశాన్ని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ నేతలుచేస్తున్న వ్యాఖ్యలకు ప్రధాని కౌంటర్ ఇచ్చారు. పాక్‌వద్ద అణుబాంబులున్నాయని, ఆదేశాన్ని భారత్ గౌరవించాలంటూ ఇటీవల కాంగ్రెస్‌నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 2015లో తన లాహోర్ పర్యటనను గుర్తుచేసారు. తాను వ్యక్తిగతంగా ఆదేశం వెళ్లి ఆదేశం ఎంత శక్తివంతమైనదో పరిశీలించానని లాహోర్ పర్యటనలో ఒక మీడియా జర్నలిస్టు వీసాలేకుండా తమ దేశానికి ఎలా వచ్చారని ఆశ్చర్యం వ్యక్తం చేసారని చెప్పారు. ఒకానొక సమయంలో ఈ ప్రాంతం మా భారత్‌లో భాగమేకదా అని నేను అన్నట్లు ఆయన గుర్తు చేసారు. ఈ మధ్య పాకిస్థాన్ ప్రభుత్వం ఆందోళనలో ఉందని, దానికి నేనే ఒక కారణమని అన్నారు. వారు ఆందోళన చేయడంలో అర్థం ఉందని, కానీ మన దేశంలోనూ కొంతమంది వ్యక్తులు దాయాదిపై సానుభూతి చూపిస్తున్నారని, ముంబయి పేలుళ్లకు పాల్పడిన కసబ్ మనవాడే అంటూ మరో నేత అన్నారని, ఇలాంటి వ్యాఖ్యలు వింటుంటే సిగ్గుతో తలకొట్టేసినట్లవుతుందని మోడీ కాంగ్రెస్‌పై విమర్శలు కురిపించారు.

పంజాబ్‌లోని పాటియాలా సభలో ప్రధాని మాట్లాడుతూ కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను ప్రస్తావించారు. 1971యుద్ధంలో 90వేల మంది పైగా పాకిస్థాన్ సైనికులు భారత్‌కు లొంగిపోయారని అప్పుడు తాను అధికారంలో ఉండి ఉంటే ఆసైనికులను విడుదలచేసేముందు పాక్ నుంచి కర్తార్‌పూర్ సాహిబ్‌ను వెనక్కి తీసుకునేవాడినని అన్నారు.

2015 డిసెంబరు 25న ఆఫ్ఘనిస్తాన్ పర్యటనకు వెళ్లినప్రధాని తిరిగి వస్తూ లాహోర్‌లో ఆకస్మికంగాదిగారు. ఆరోజు నాటిప్రధాని నవాజ్‌షరీఫ్ పుట్టినరోజు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లారు. 2004 తర్వాత ఓ భారతప్రధాని దాయాది దేశంలో అడుగుపెట్టడం ఇదే తొలిసారి.



## మాస్కో మారణహోమంలో ఉక్రెయిన్ సైన్యం

**మాస్కో, మే 24:** రష్యా రాజధాని మాస్కోలోని అతిపెద్ద సంగీత కచేరీ హాలులో ఇటీవల జరిగిన మారణకాండతో ఉక్రెయిన్‌కు సంబంధమున్నట్లు రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) అధిపతి అలెగ్జాండర్ బోర్ట్నికోవ్ ఆరోపించారు. ఈ మారణహోమంలో ఉక్రెయిన్ మిలటరీ ఇంటెలిజెన్స్ అధికారులు నేరుగా పాల్గొన్నట్లు ఆయన ఆక్షేపించారు. ఈ మేరకు రష్యా వార్తా సంస్థ 'టాస్' ఓ కథనాన్ని ప్రచురించింది. మార్చి 22న దాదాపు 6 వేల మంది సామర్థ్యమున్న క్రాకస్ సిటీ హాలులో సంగీత కచేరీ జరుగుతుండగా దుండగులు రెచ్చిపోయి విచణారహితంగా కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 140 మందికిపైగా మరణించారు. ఇందుకు సంబంధించి రష్యా భద్రతా సిబ్బంది 11 మందిని ఇప్పటికే అదుపులోకి తీసుకుంది. ఈ దాడిలో నేరుగా నలుగురు తజకిస్థాన్ జాతీయులూ పాల్గొన్నారు.

టాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కాల్పుల ఘటనపై ఓవైపు రష్యా దర్యాప్తును కొనసాగిస్తున్నప్పటికీ.. ఇప్పటికే ఓ స్పష్టత వచ్చింది. దాడి వెనక ఉక్రెయిన్ హస్తం ఉందని బలంగా నమ్ముతున్నామని బోర్ట్నికోవ్ తెలిపారు. మరోవైపు రష్యాకు వ్యతిరేకంగా పోరాడేందుకు అఫ్గానిస్థాన్‌తోపాటు మధ్య ప్రాచ్య, ఉత్తర ఆఫ్రికా దేశాలు ఉక్రెయిన్‌కు కిరాయి సైనికులను సమకూరుస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. అయితే, ఈ ఘటనతో తమకేమీ సంబంధం లేదని ఇప్పటికే ఉక్రెయిన్ స్పష్టం చేసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఈ ఘటనలో సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకు ఆధారాలేమీ లేవని అమెరికా వెల్లడించింది. కాగా, ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించుకుంది.

### పపువా న్యూగినియాలో విరిగిపడిన కొండచరియలు

# 100 మందికిపైగా మృతి

**మెల్‌బోర్న్, మే 24:** పసిఫిక్ దేశం పపువా న్యూగినియాలో ప్రకృతి విపత్తు సంభవించింది. మారుమూల ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఈ దుర్ఘటనలో 100 మందికిపైగా మరణించినట్లు ఆస్ట్రేలియా అధికారిక మీడియా వెల్లడించింది. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు తెలిపింది. పపువా న్యూ గినియా రాజధాని పోర్ట్ మోర్స్బీకి 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్గా ప్రావిన్స్‌లోని కావోకలం గ్రామంలో ఈ విపత్తు సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3గంటలకు కొండచరి యలు విరిగి గ్రామంపై పడ్డాయి. దీంతో పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది.

శిథిలాల కింద నలిగిపోయిన వారి కోసం గ్రామస్థులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అనేక ఇళ్లు పూర్తిగా నేటమట్టమై బండరాళ్లు, చెట్ల కింద కూరుకుపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటిరకు 100కుపైగా మృతదేహాలను వెలికి తీశామని, మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలిపారు. కాగా.. ఈ గ్రామానికి పోలీసులు, సహాయక బృందాలు ఇంకా చేరుకోలేదని సమాచారం. మృతుల సంఖ్యపై పపువా న్యూ గినియా ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన జారీ చేయలేదు.



## సాంకేతిక లోపంతో చక్కర్లు కొట్టిన హెలీకాప్టర్, పరుగులు తీసిన ప్రయాణికులు

**కేదార్‌నాథ్, మే 24:** కేదార్‌నాథ్‌కు ప్రయాణికులతో వెళ్తున్న హెలీకాప్టర్‌లో సాంకేతిక సమస్యలుతలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. పైలట్ చాకచక్యం వల్ల ప్రయాణికులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయపడ్డారు.పవిత్ర చార్‌ధామ్ యాత్రలో ఒకటైన కేదార్‌నాథ్ బయల్దేరిన యాత్రికులకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. వారు ప్రయాణిస్తున్న హెలీకాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తి గాల్లో చక్కర్లు కొట్టింది. అయితే, పైలట్ అప్రమత్తత వల్ల వారంతా సురక్షితంగా బయపడ్డారు.

కేస్టల్ ఏవియేషన్‌కు చెందిన హెలీకాప్టర్ సీర్సీ నుంచి కేదార్‌నాథ్‌కు బయల్దేరింది. అందులో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా గాల్లో చక్కర్లు కొడుతూ హెలీపాడ్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో గడ్డి నేలపై ల్యాండ్ అయ్యింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో అక్కడ ఉన్న పర్యాటకులు భయభ్రాంతులకు గురయ్యారు. గట్టిగా కేకలు వేస్తూ అక్కడి నుంచి పరుగులు తీశారు.




ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం జరగలేదు. హెలీకాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు, పైలట్ సురక్షితంగా ఉన్నారు. 'సీర్సీ నుంచి కేదార్‌నాథ్ ధామ్‌కు ఆరుగురు ప్రయాణికులతో వస్తున్న హెలీకాప్టర్‌ను కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. సాంకేతిక సమస్యకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది' అని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి తెలిపారు. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లతో కూడిన చార్‌ధామ్ యాత్ర మే 10న ప్రారంభమైంది. హిందువులకు ఈ యాత్ర ఎంతో పవిత్రమైంది. సాధారణంగా చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ - మే నుంచి అక్టోబర్ -నవంబర్‌వరకు జరుగుతుంది. ఇది యమునోత్రి నుంచి మొదలై, గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగి, చివరకు బద్రీనాథ్‌తో ముగుస్తుంది. ఈ యేడాది యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం యాత్రికులందరికీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది.




## ఎంపి పదవికి రాజీనామా చేయను

### తేల్చి చెప్పిన ఆప్ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్

**న్యూఢిల్లీ, మే 24:** ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ తన పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేశారు. పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా అభ్యర్థిస్తే పదవి నుంచి వైదొలగేదాన్నన్నారు. అలా కాకుండా దాడి చేయడంతో ఇప్పుడు పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. 2006లో వీరితో కలిసి పనిచేసేందుకు వీలుగా నా ఉద్యోగాన్ని వదులుకున్నాను. అప్పుడు మా సంస్థలో ముగ్గురే ఉండేవారు. వారిలో నేను ఒకరిని. ఆప్ స్థాపించిన నాటి నుంచి పార్టీ కోసం ఎంతో శ్రమించాను. ఎవరికైనా నా రాజ్యసభ సీటు కావాలంటే నన్ను అడగాలి. పార్టీ కోసం జీవితాన్నే ఇచ్చాను. ఎంపి సీటు చాలా చిన్న విషయం. నేను ఆప్‌లో చేరినప్పటినుంచి ఎటువంటి పదవీ కోరలేదు. కానీ, వారు నాతో ఇలా ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు నేను ఎట్టిపరిస్థితుల్లోను రాజీనామా చేయను అని మలివాల్ అన్నారు. మే 13న ఢిల్లీ సిఎం నివాసంలో ఆప్ ఎంపి స్వాతి మలివాల్‌పై అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అనంతరం ఢిల్లీ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నిందితుడు సాక్ష్యాలను నాశనం చేసేందుకు ఫోన్‌ను ముంబయిలో ఫార్మాట్ చేయించినట్లు గుర్తించిన పోలీసులు అతడిని విచారిస్తున్నారు.

## 'కూలడానికి 90 సెకన్ల ముందు'

# ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్ ప్రమాదంపై తొలి నివేదిక

**టెహ్రాన్, మే 24:** ఇరాన్ దివంగత అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణించిన హెలికాప్టర్ ప్రమాదం ప్రాథమిక నివేదిక వెలువడింది. ఘటనాస్థలంలో ఎలాంటి అనుమానస్పద ఆధారాలు లభించలేదని తెలిపింది.ఇరాన్ దివంగత అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంపై ఆ దేశ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ తొలి నివేదిక విడుదల చేశారు. ఘటన తర్వాత వివిధ విభాగాలకు చెందిన నిపుణులతో కూలిన దర్యాప్తు బృందం ప్రమాద స్థలానికి చేరుకున్నట్లు నివేదికను ఉటంకిస్తూ తస్నిమ్ వార్తా తెలిపింది. నివేదిక ప్రకారం హెలీకాప్టర్ ముందు నిర్ణయించిన మార్గంలోనే ప్రయాణించింది. ఎక్కడా నిర్దేశిత మార్గాన్ని దాటి వెళ్లలేదు. ప్రమాదం సంభవించడానికి దాదాపు 90 సెకన్ల ముందు కూలిన హెలీకాప్టర్ పైలట్ కాన్వాయ్‌లోని ఇతర రెండు హెలికాప్టర్లను సంప్రదించారు. మరోవైపు శకలాల్లో బుల్లెట్లు లేదా ఇతర పేలుడుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదు. కొండను ఢీకొట్టిన తర్వాత హెలీకాప్టర్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పొగమంచు, అత్యల్ప ఉష్ణోగ్రత కారణంగా సహాయక చర్యలు ఆలస్యమయ్యాయి. రాత్రంతా గాలింపు కొనసాగింది. ప్రమాదం జరిగిన ఉదయం 5 గం.కు డ్రోన్‌ల సహాయంతో ఘటన జరిగిన ఖచ్చితమైనప్రదేశం తెలిసింది. అని నివేదికలో పేర్కొన్నారు. హెలీకాప్టర్ సిబ్బంది, వాచ్‌టవర్ మధ్య జరిగిన సంప్రదిం పుల్లో ఎలాంటి అనుమానస్పద సంభాషణలను గుర్తించలేదని తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు తర్వాత మిగిలిన విషయాలు వెల్లడిస్తామని నివేదిక వెల్లడించారు.

ఇబ్రహీంరైసీ అంత్యక్రి యలు షియా మతస్థులకు అత్యంత పవిత్రమైన మషహద్ నగరంలో జరిగాయి. మషహద్..రైసీ స్వస్థలం. ఆదివారం జరిగిన హెలీకాప్టర్ ప్రమా దంలో రైసీ,విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్ అబ్దొల్లాహియన్ సహా మరో ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే.

## బిభవ్‌కుమార్‌కు నాలుగు రోజుల జ్యుడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, మే 24:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్ పై దాడి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్‌కుమార్‌కు తీస్ హజారీ కోర్టు నాలుగు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి శుక్రవారం ఆదేశించింది. గత శనివారం సిఎం నివాసం నుంచి అరెస్టు చేసిన బిభవ్‌కుమార్‌కు అయిదు రోజుల పోలీసు కస్టడీ విధించగా, అది ఈ రోజుతో ముగిసింది. దీంతో ఆయనను కోర్టు ముందు ఢిల్లీ పోలీసులు హాజరుపరిచారు. సిసిటివి ఫుటేజ్‌ను, డివిఆర్‌ను పదిలపరచాలని కోరుతూ బిభవ్ తరఫు లాయర్ కోర్టులో పిటిషన్ వేశారు. బిభవ్ పిటిషన్‌ను ఢిల్లీ పోలీసులు వ్యతిరేకిస్తూ, విచారణ ఇంకా మొదలుకాలేదనందున ఆ డిమాండ్‌లో అర్థం లేదని కోర్టుకు తెలిపింది. కాగా, దీనికి ముందు బిభవ్ కుమార్‌ను ముంబై నుంచి పోలీసులు తిరిగి ఢిల్లీకి తీసుకువచ్చారు. బిభవ్‌కుమార్ తన అరెస్టుకు ముందు ఐఫోన్‌ను ఫార్మెట్ చేశాడనే ఆరోపణలపై ఆయనను ముంబై తీసుకువెళ్లారు. బిభవ్‌కుమార్ తన ఐఫోన్‌లోని డాటాను ముంబైలోని అజా'తవ్యక్తికి, లేదా ఫోన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసి ఆ తర్వాత ఫార్మెట్ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేజ్రీవాల్ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న బిభవ్‌కుమార్ ఫోన్లు, ల్యాప్‌టాప్, సిసిటివి రికార్డింగ్‌ను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. దీనికితోడు దాడికి పాల్పడినట్లు చెబుతున్న ప్రదేశానికి బిభవ్‌ను పోలీసులు తీసుకువెళ్లి సుమారు 20 మంది వ్యక్తుల స్టేట్‌మెంట్లను రికార్డు చేసినట్లు తెలుస్తోంది. అవసరమయితే ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయాలని అనుకుంటున్నారు.

## బంగ్లాదేశ్ ఎంపీ హత్యకేసులో సంచలన నిజాలు



**కోల్‌కతా, మే 24:** బంగ్లాదేశ్ ఎంపీ మహ్మద్ అన్వర్ హత్యకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. చికిత్సకోసం బంగ్లాదేశ్ నుంచి కోల్‌కత్తా వచ్చిన ఎంపీ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన ఓ వలసదారుడిని కోల్‌కత్తా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ హత్యచేసే క్రమంలో నిందితులు దారుణంగా ప్రవర్తించినట్టు వార్తలు బయటకు వస్తున్నాయి. ఓ మహిళను ఉపయోగించి ఆ ఎంపీని హనీట్రాప్ చేసినట్టు తెలుస్తోంది.అన్వర్ హత్యకేసులో సీసీటీవీ దృశ్యాలు కీలకంగా మారుతున్నాయి.అన్వర్ స్నేహితుడు అయిన కలకత్తా వాసి ప్రస్తుతం అమెరికాలో నివాసముంటున్నాడు. అతడికి కోల్‌కత్తాలోని టౌన్‌హాల్‌లో ఓ అపార్ట్‌మెంట్ ఉంది. అ అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన అన్వర్ తిరిగి రాలేదు. నిందితులు ఓ మహిళను ఉపయోగించి హనీట్రాప్ చేయించి అన్వర్‌ను అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లినట్టు తెలుస్తుంది. అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లినవెంటనే అన్వర్‌ను నిందితులు హత్యచేశారు. హత్య అనంతరం మృతదేహాన్ని మాయం చేసే క్రమంలో నిందితులు దారుణంగా వ్యవహరించారు.'ఎంపి గొంతును నులిమి చంపిన తర్వాత మృతదేహాన్ని ముక్కలుగా నరికారు. చర్మాన్ని వలిచారు. దుర్వాసన రాకుండా శరీర భాగాలకు పసుపురాశారు. కొన్ని భాగాలను ఫ్రిజ్‌లో ఉంచారు. ఇతర భాగాలను పడేసి ఉంటారు.బంగ్లాదేశ్‌నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన జిహాద్ హవల్దార్ ఈ హత్యలో కీలక నిందితుడు అని పోలీసులు తెలిపారు. బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికాపౌరుడు అఖ్తర్ జమాన్ సూచన మేరకే తాను ఈ హత్య చేసినట్టు నిందితుడు హవల్దార్ అంగీకరించినట్టు పోలీసులు చెబుతున్నారు.

# 'పోల్' పదనిసలు



శుక్రవారం హిమాచల్ ప్రదేశ్ మండిలో జరిగిన సభలో బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్‌తో ప్రధాని మోడీ

## సరిహద్దులను గాలికొదిలేసిన కాంగ్రెస్

### హిమాచల్‌లో ప్రధాని మోడీ ఎన్నికల ర్యాలీ



**సిమ్లా, మే 24:** దేశసరిహద్దులను కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో గాలికొదిలేసారని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. శతాధిక వర్షపార్టీ ఇప్పటికీ 21వ శతాబ్దంలోకి రాలేదని కాంగ్రెస్ పార్టీ మొత్తం మహిళా వ్యతిరేక పార్టీ అని హిమాచల్ ఎన్నికల ర్యాలీల్లోమోడీ కాంగ్రెస్‌పై విమర్శల దాడిచేసారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హిమాచల్‌ను అధ్వాన్నస్థితికి చేర్చేందుకే వచ్చిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని సిమ్లా, మండి జిల్లాల్లో మోడీ ర్యాలీ నిర్వహించారు. దేశానికి మోడీ అంటే ఎవరో ఒకప్పుడు తెలియదని, ఇపుడు నేను మీమధ్యన ఉన్నానని, కాలం మారిందని, మోడీలో మాత్రం ఎలాంటి మార్పులు లేవని, హిమాచల్‌తో మోడీ బంధం అలాగే కొనసాగుతోందని ప్రధాని పేర్కొన్నారు. మూడోసారి బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు మీ అందరి ఆశీస్సులు కావాలని ఆయన కోరారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు పోవాలంటే మరోసారి అధికారం ఛాన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. మీ ఓట్లను వృధా చేయవద్దని, ఫిక్‌ఏక్‌బార్ మోడీ సర్కార్ అని నినదించాలని కోరారు. హిమాచల్‌కు అంతర్జాతీయ సరిహద్దు ఉన్న రాష్ట్రమని ప్రజలకు ఇక్కడ పటిష్టమైన ప్రభుత్వం అవసరమని గుర్తించారని, ప్రాణాలకు అయినాతెగిస్తాను కానీ హిమాచల్‌ప్రజలకు హాని తలపెట్టనీయబోనని అన్నారు. బలహీన కాంగ్రెస్ ప్రభుత్వం తన హయాంలో ప్రపంచంచుట్టూ తిరిగి బతిమాలుకునే ధోరణితో ఉండేదని, భారత్ ప్రపంచ దేశాల మీదకు ఎందుకు వెళ్లాలని ప్రశ్నించిన మోడీ భారత్ తానే సొంతంగా యుద్ధం చేయగలిగేస్థాయిలో ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన నిధులకంటే రెట్టింపు నిధులు తమ హయాంలో రాష్ట్రానికి ఇచ్చానన్నారు. కొన్ని వందల కిలోమీటర్ల కొత్త రోడ్లు సరిహద్దుల్లో వచ్చాయని, గుర్తుచేసారు. మిలిటరీ సిబ్బంది చిరకాల డిమాండ్ అయినవన్‌ర్యాంక్ వన్‌పెన్షన్ విధానం అమలుకు తెచ్చామన్నారు. ఒఆర్‌ఒపి ద్వారా సుమారు 1.25 లక్షలకోట్లు మన సైనికులకు చెల్లించామన్నారు. అయోధ్య రామమందిరంపై కాంగ్రెస్ వివాదం చేస్తోందని, అలాగే రిజర్వేషన్ల వ్యతిరేకి కాంగ్రెస్ అని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఒబిసి రిజర్వేషన్లను పూర్తిగా రద్దుచేసి వాటిని ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, రామ్ మందిరాన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తుచేసారు. కాంగ్రెస్ పార్టీ వేర్పాటు రాజకీయాలు చేస్తోందని, ఇప్పటికీ ఆపార్టీ 21వ శతాబ్దంలోకి రాలేకపోతోం దన్నారు. ప్రజలుప్రగతిని కోరుతుంటే కాంగ్రెస్ వ్యతిరేకదిశగా వెళుతోందని అన్నారు. కాంగ్రెస్ రాజకుటుంబం మన సోదరీమణులకు వ్యతిరేకి అని మొత్తం కాంగ్రెస్‌మహిళా వ్యతిరేకిఅని అన్నారు. అక్కచెల్లెళ్లకోసం మిలిటరీ స్కూళ్లు, రక్షణరంగ అకాడమీలను కూడా సడలించామని సాయుధ బలగాల్లో మహిళాశక్తిగడచిన పదేళ్లలో రెట్టింపు అయిందన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ పైల ట్లుగా కూడా మహిళలు వచ్చారని గుర్తు చేసారు. హిమాచల్‌ప్రదేశ్ దేశానికి గర్వకా రణమైన రాష్ట్రమని, ఈ రాష్ట్ర సంస్కృతి వారసత్వ సంపదను తాము పరిరక్షిస్తామని మోడీ హామీ ఇచ్చారు. కాలంచెల్లిన కాంగ్రెస్ సిద్ధాంతాలను వీడాలని, బిజెపికి మద్దతిచ్చి భారీ మెజార్టీతో తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఏడు స్థానాల్లోను ఇండియా కూటమి అభ్యర్థులదే గెలుపు


### ఢిల్లీలో రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మే 24:** సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలోని అన్ని స్థానాల్లోను ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దిల్‌షాద్ గార్డెన్స్‌లో తూర్పుఢిల్లీనుంచి పోటీచేస్తున్న కన్హయ్యకుమార్ విజయాన్ని కాంక్షిస్తూ మాట్లాడిన రాహుల్ ఈసారి లోక్‌సభ ఎన్నికలు అందరినీ ఆశ్చర్యపరుస్తాయని, ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని, గత ఎన్నికల్లో వలే కాకుండా ఈసారి ఢిల్లీలోని అన్ని స్థానాలను ఇండియా కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ఇండియా కూటమికి ఢిల్లీ మొత్తం సానుకూల వాతావరణం ఏర్పడిందని, పూర్తిమెజార్టీతో ఇండియా కూటమి ప్రభుత్వం వస్తుందని అన్నారు. ప్రధాని మోడీ ప్రసంగాలు ఆయన పార్టీ, ఎన్డీయే కూటమి ఓటమిని సూచిస్తోందని అన్నారు. ఢిల్లీలోని ఏడు స్థానాలకు ఆరోవవిడత ఎన్నికల్లో అంటే శనివారం పోలింగ్ జరగనున్నది. గత ఎన్ని కల్లో ఏడుస్థానాలు బిజెపి కైవసంచేసుకోగా ఈసారి కాంగ్రెస్,ఆప్ కలయికలో జరుగుతన్న ఎన్నికల్లో విజయావకాశాలపై రెండుపార్టీలు ఎంతో ధీమాగా ఉన్నాయి.

## నేను జైలు నుంచి పోటీ చేస్తే 70/70 గెలుస్తా

### ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 24:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లోనే ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో 70 సీట్లకు 70 గెలుచుకుంటుందని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లోనే ఉంటే తన భార్య పోటీ చేయదని స్పష్టం చేశారు. తాను జైలు నుంచే పోటీ చేస్తానన్నారు. అప్పుడు ఢిల్లీలో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మా ఎమ్మెల్యేలందరినీ జైల్లో పెట్టి ఢిల్లీలో ఓటింగ్‌కు వెళ్లాలన్నారు. ప్రజలు ఏమైనా అమాయకులా? వారు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఢిల్లీలో తనను ఓడించలేనని తెలిసే ప్రధాని మోడీ ఢిల్లీ మద్యం కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ కేసులో ఇరికించి తాను ముఖ్యమంత్రి పదవిని వదులుకోవాలని చూస్తున్నారన్నారు. తనకు అధికార యావ లేదని కానీ తాను రాజీనామా చేస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. తనను ఎంతకాలం జైల్లో ఉంచుతారనే దానికి ప్రధాని మోడీ మాత్రమే సమాధానం చెప్పగలరని ఎద్దేవా చేశారు. తాను సిఎం పదవికి రాజీనామా చేస్తే కనుక ఆ తర్వాత మిగిలిన ప్రతిపక్ష ముఖ్యమంత్రులను టార్గెట్ చేస్తారన్నారు.



శుక్రవారం సిర్మౌర్ జిల్లాలోని నాహన్‌లో ప్రధాని మోడీ బహిరంగసభకు హాజరైన బిజెపి కార్యకర్తలు

# శ్రీధర్‌రెడ్డి హత్యపై బిఆర్ఎస్ శవ రాజకీయాలు

## ఏం జరిగిందో తెలియకుండానే మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు

## హంతకులకు కఠినశిక్ష పడేలా చూస్తాం: మంత్రి జూపల్లి




శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యపై ఆ పార్టీ నేతలు శవ రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ఏం జరిగిందో తెలియదంటూనే కేటీఆర్ తనపై బురద జల్లుతున్నారని విమర్శించారు. శుక్రవారం ఇక్కడి గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మం త్రి జూపల్లి మాట్లా డుతూ శ్రీధర్ రెడ్డి హత్యకు దురల వాట్లు, భూ తగాదాలు, ఆర్థిక లావాదేవీలే కారణ మన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్యను కేటీఆర్ రాజకీయ హత్యగా చిత్రీక రించడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియకుండా తన ప్రోద్బలంతోనే హత్య జరిగిందని ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యేతో శ్రీధర్‌రెడ్డికి ఆర్థిక పరమైన సంబంధాలు ఉన్నాయనీ, ఆస్తి, కుటుంబ తగాదాలే ఆయన హత్యకు కారణమై ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

పోలీసులు కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారనీ, నిస్పక్షపాతంగా దర్యాప్తు జరిపి హంతకులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని స్పష్టం చేశారు. తాను, పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేయడంతో ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలిందనీ, అప్పటి నుంచి ఆ పార్టీ నేతలు తనపై కక్ష పెంచుకున్నారని వివరించారు. ఒకాయన మంత్రిగా పని చేసిన వ్యక్తి, మరొకరు ఐపీఎస్‌గా విధులు నిర్వర్తించారు. వీళ్లిద్దరూ కలిసి నిరాధారమైన ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. నన్ను, పొంగులేటిని బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేసినందుకు ప్రజలు మిమ్మల్ని బర్తరఫ్ చేశారు, పార్లమెంటు ఎన్నికల్లోనూ ఇదే సీన్ రిపీట్ అవుతుందని స్పష్టం చేశారు.

తనపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలనీ, లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. శ్రీధర్ రెడ్డి ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలనీ, దమ్ము, ధైర్యం ఉంటే ప్రజల సమక్షంలో చర్చకు రావాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి సవాల్ విసిరారు. సీనియర్ కాంగ్రెస్ నేత మల్లు రవి మాట్లాడుతూ జూపల్లి కడిగిన ముత్యం, మచ్చలేని మనిషనీ, ఆయనకు నేర చరిత్ర లేదన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని వదులుకున్న త్యాగధనుడనీ, కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి ఆయనపై బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

జూపల్లిపై హత్య, రాజకీయ ఆరోపణలు చేసిన వారందరూ ఆయనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా మల్లు రవి డిమాండ్ చేశారు.

# ముస్లిం రిజర్వేషన్లపై మాట్లాడితే పిఎంపై పరువునష్టం కేసు వేస్తా

## హిందూ-ముస్లింల మధ్య రిజర్వేషన్ చిచ్చు పెడుతున్న బిజెపి

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** ముస్లిం రిజర్వేషన్ల మీద మళ్లీ ఒకసారి ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడితే డిఫమేషన్ కేసు వేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడతూ హిందూ-ముస్లింల మధ్య రిజర్వేషన్ చిచ్చుపెడుతు రాజకీయ ప్రయోజనం పొందేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘపరివార్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో దేశంలో చేసిన అభివృద్ధిని బిజెపి చర్చబట్టెడానికి ముందుకు రాక భావోద్వేగాలను పెంచే విన్యాసాలతో ప్రజలను వంచిస్తున్నదని ఆయన విమర్శించారు. మత పరమైన రిజర్వేషన్‌లు తీసి వేస్తామని మోడీ ఎలాల చెబుతారు అని షబ్బీర్ నిలదీశారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంపై మోడీ, అమిత్‌షాలు ఎలా మాట్లాడు తారని ఆయన ప్రశ్నించారు. ముస్లింలలో కూడా అందరికి రిజర్వేషన్‌లు లేవు కేవలం వెనుకబడిన తరగతుల వాళ్లకు మాత్రమే రిజర్వేషన్ ఇస్తున్నారని అలీ చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో బిజెపి రాన్ను ఐదు సంవత్స రాలలో దేశంను ఏవిధంగా అభివృద్ధివైపు తీసుకెళ్ళుతానని ప్రజలకు తెలడానికి ఒక కార్యచరణ లేదని ఎందుకంటే గత పదేళ్లలో కూడా దేశానికి చేసింది కూడా ఏమిలేదని ఆదాని అంబాని కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను వూడ్చి పెట్టిందని ఆయన ఆరోపించారు.

# టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలపై విషం చిమ్మడం బాధాకరం

## మంత్రి కోమటిరెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 24:** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషం చిమ్మడం బాధాకరమని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కోమటిరెడ్డిపై శుక్రవారంనాడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేదలకు అందించేందుకు హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసింది. 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్య వేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆసుపత్రులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బి శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ హాస్పిటల్ నిర్మాణం జి+14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడటం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చు తున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆసుపత్రికి ఎందుకు కనిపించడం లేదు? సిఎం ఆర్వింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కడుతున్న 22 అంత స్తుల హాస్పిటల్ ఎందుకు కనిపించడం లేదన్నారు.

# హిట్లర్ కేబినెట్‌లో గోబెల్ తీరుగా మోడీ మంత్రివర్గంలో కిషన్‌రెడ్డి!

## సిఎంను విమర్శిస్తే బిజెపి కార్యాలయాన్ని ముట్టడిస్తాం: మల్లు రవి

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** హిట్లర్ కాబినెట్‌లో గోబెల్ ఉన్నట్లు మోడీ కాబినెట్‌లో కిషన్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేయనీకి ఉన్నాడని టిపిసిసి సినియర్ ఉపాధ్యాక్షుడు నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లురవి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రుణమాఫి చేస్తామని ముఖ్యమంత్రి చేసిన హామికి కట్టుబడి ఉంటామని రెండులక్షల రుణమాఫి జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణలో జరిగే రాజకీయ పునరేకీకరణ తప్పుపడుతూ బిజెపి నాయకులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సోది చెప్పేస్థాయికి వెళ్ళాడని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే బిజెపి కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మను తెలంగాణ ఆవిర్భావరోజున సన్మానిస్తామని తెలిపారు. సోనియాగాంధీ రాకను అడ్డుకుంటే ప్రజలు తిరగబడుతారు కిషన్‌రెడ్డి అని ఆయన హితవు చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌హవా కొనసాగుతోందని ఆయన తెలిపారు. భారతదేశానికి ప్రధానమంత్రి రాహుల్‌అవుతారనిఆయన జోస్యం చెప్పారు. ప్రజలు కూడా రాహుల్‌ను ప్రధాని చేయాలని డిసైడ్ అయ్యారు. కెసిఆర్‌కు డిసెంబర్ 23న సన్మానం చేశారుఇక ఆయనకు అంతకంటే గొప్ప సన్మానం ఉంటుందా అని ప్రశ్నించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు త్యాగధనుడు ఆయనపై హత్యానేరం మోపిన వాళ్లు బహిరంగ క్షమాపణ కోరుకోవాలి లక్ష్మీపల్లిఘటన బాధ్యులను వెంటనే శిక్షించాలని ముల్లురవి డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో అనర్హులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్లు

## విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** ఫార్మసీ డిప్లొమా కోర్సులో ఫెయిలైన విద్యా ర్థులకు తెలంగాణ పార్మసీ కౌన్సిల్‌లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి ఆరోపించారు. కౌన్సిల్ మాజీ రిజిస్ట్రార్, ప్రస్తుతం డీసీఏ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న జి.రామ్‌దన్ 2021 22 మధ్య కాలంలో వందల మందికి దొడ్డిదారిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ఫార్మాసిస్టులు కీలక పాత్ర పోషిస్తారనీ, అలాంటి అర్హత లేనివాళ్లు ఫార్మసిస్టులుగా చెలామణి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఫార్మసీ, ప్రైవేట్ మెడికల్ షాపులలో వీరు ఫార్మసిస్టులుగా చేరి ఒక మందుకు బదులుగా వేరేవి ఇస్తే ప్రజలు, రోగుల ప్రాణాలకు ఎంత ప్రమాదకరమో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తీర్ణత పరీక్షలో ఫెయిలైన వారికి కూడా సర్టిఫికెట్లు ఇస్తే ఇక కాలేజీలు, లెక్చరర్లు, నియమ నిబంధనలు ఎందుకని ప్రశ్నించారు. అర్హత లేకుండానే వందల మందికి దొడ్డిదారిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చిన వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) మోంటు పటేల్, పిసిఐ రిజిస్ట్రార్ అనిల్ మిట్టల్‌కు మెయిల్ ద్వారా పిర్యాదు చేసినట్లు ఈ సందర్భంగా ఆకుల సంజయ్ రెడ్డి తెలిపారు.

# మోడీ ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు

## రాష్ట్రంలో ఆర్థికభారం కెసిఆర్ పాపమే

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్ల కాలంలో కేంద్రంలోని బీజేపీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిందేమీ లేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. విభజన హామీలతోపాటు.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. తెలంగాణతోపాటు ఏపీకి కూడా మోడీ సర్కార్ చేసిందేమీ లేదన్నారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మతో కలిసి కూనంనేని సాంబశివరావు శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల్లో ఆవేశాలను రెచ్చగొట్టేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కూనంనేని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి అధికారపిచ్చి పట్టిందని .. అందుకే 2047 వరకు తానే ప్రధానిగా ఉంటానని చెబుతున్నారని అన్నారు. బీజేపీ తాచుపాము లాంటిందని .. దానికి తలతోపాటు, తోకలో కూడా విషం ఉంటుందన్న సాంబశివరావు.. ఆ పార్టీది దేశాన్ని ఖండఖండాలుగా విభజించే రాక్షస, షాడిస్టు ఆలోచనా విధానమని విమర్శించారు. 75 సంవత్సరాలున్న ప్రధాని మోడీ తనకు వందేళ్లు వచ్చే వరకు తానే ప్రధానిగా ఉంటానని చెబుతున్నారని.. ఇటువంటి నిరంకుశ, నియంతృత్వ, ఏకవ్యక్తి పాలనను ఎక్కడా చూడలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరువాత బీఆర్ఎస్‌కి చెందిన 25మంది కాంగ్రెస్‌లో చేరనున్నట్టు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రకటించడమంటేనే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని, బీజేపీ ఓడిపోతుందని .. బీజేపీ అంగీకరించనట్టేనని కూనంనేని సాంబశివరావు అన్నారు. విభజన చట్టంలోని బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వ విద్యాలయం, ఐఐఎం, షెడ్యూల్ 9లోనిని సంస్థల విభజన పూర్తికాలేదని విమర్శఇంచారు. శ్రీరాముని కళ్యాణం జరగకుండానే శ్రీరామ నవమికి ముందే తలంబ్రాలు పంచడం పాపమని కూనంనేని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక భారానికి మాజీ సిఎం కేసీఆర్ పాపాలే కారణమని కూనంనేని తెలిపారు. కేసీఆర్ దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్థికభారం వేశారని అన్నారు.

# ముస్లిం మహిళలను లక్ష్యం చేసుకుంటున్నారు

## బిజెపిపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి ఆరోపణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 24:** ఓటింగ్ ప్రక్రియలో ముస్లిం మహిళలను బిజెపి కావాలని లక్ష్యం చేసుకుంటోందని మజ్లీస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి ఆరోపించారు. బిజెపి ఢిల్లీ యూనిట్ బురఖా ధరించిన ఓటర్లను సక్రమంగా పరిశీలించాలని కోరింది. 'బురఖా ధరించిన ఓటర్లను ప్రత్యేకించి పరిశీలించాలని(స్పెషల్ చెక్) ఎన్నికల సంఘాన్ని కోరింది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలప్పుడు వారి అభ్యర్థులు ముస్లిం మహిళా ఓటర్లను పరిశీలన పేరిట అవమానించారు. ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి ఏదో ఒక కారణంతో ముస్లిం మహిళలను వేధిస్తోంది అని అసదుద్దీన్ ఓవైసి తెలిపారు. దీనికి ముందు ఢిల్లీ బిజెపి ప్రతినిధి బృందం ప్రధానాధికారి(సీఈవో)ను బుధవారం కలిసింది. మే 25న జరగే ఎన్నికల్లో బురఖా ఓటర్లను బాగా పరిశీలించాలని(థరో వెరిఫికేషన్) చేయాలని కోరింది. ఈ పరిశీలన ప్రక్రియను మహిళా అధికారిణిలతో జరిపించాలని కూడా పేర్కొంది.

# ఎన్టీపిసి నుండి తెలంగాణకు అత్యధిక విద్యుత్

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** తెలంగాణలోని రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)లో ఉత్పత్తి చేసే కరెంటులో అత్యధిక భాగం తెలంగాణకు సరఫరా అవుతోంది. ఎన్టీపీసీ స్టేజ్-1 కింద నిర్మించిన ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్‌లో రాష్ట్రానికే 85 శాతం సప్లై చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. రామగుండంలో 1983లో 200 మెగా వాట్లతో ప్రారంభమైన విద్యుత్ ప్లాంట్ విస్తరిస్తూ ఇప్పుడు 4,200 మెగావాట్లకు చేరుకోవడం విశేషం. దేశంలోనే అతి పెద్ద 100 మెగా వాట్ల సామర్థ్యం గల ఫ్లోటింగ్ సోలార్ కరెంట్ ఉత్పత్తి రామగుండంలో జరుగుతోంది. త్వరలోనే మరో 76 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, 56 మెగావాట్లతో ఖాళీ ప్రదేశాల్లో ల్యాండ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటున చేయనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

ఇదే సమయంలో తెలంగాణ ఎన్టీ పీసీ ప్లాంట్‌లో భాగంగా స్టేజ్-2 కింద 2,400 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణానికి సంబం ధిం చిన ప్రక్రియ కొనసాగుతోందని ఎన్టీపీసీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్‌రంజన్ వెల్లడించారు.




ప్రొఫెసర్ లింబాద్రికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో అక్రమాలను అరికట్టండి

## హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తివిద్యా కోర్సుల కాలేజీల అక్రమాలను అరికట్టాలని, కన్వీనర్ కోటా సీట్లు, మేనేజ్ మెంట్ సీట్లకు డొనేషన్లు వసూలు చేయకుండా చూడాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రొఫెసర్ లింబాద్రిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కృష్ణయ్య మాట్లాడుతూ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద ఒకొక్క కాలేజీ యాజమాన్యం కోర్సును, కాలేజీని భట్టి డొనేషన్ల కింద 2 నుంచి 10లక్షల వరకు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు.

కన్వీనర్ కోటా సీట్లలో కూడా కాలేజీ యాజమాన్యాలు స్లైడింగ్ చేస్తూ సీట్లను మిగిల్చుకుని అమ్ముకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని మేనేజ్‌మెంట్ సీట్లను కౌన్సిలింగ్ చేయడమో లేదా డొనేషన్లు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, గొరిగె మల్లేష్ యాదవ్, నందగోపాల్, పృథ్వీ గౌడ్, రఘుపతి, ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల నేపథ్యంలో..

# 27న మూడు జిల్లాల్లో వైన్‌షాపులు బంద్

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని మూడు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఈనెల 27న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల పోలింగ్ జరిగే 3 జిల్లాల పరిధిలోని వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు 48 గంటల పాటు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మే 25 శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 27న సోమవారం సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూత పడనున్నాయి. కాగా, రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈమేరకు అన్ని పార్టీల అభ్యర్థులు నువ్వా నేనా అనే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. మూడు జిల్లాలలో కలిపి మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.

# పత్తి విత్తనాలకు కొరత లేదు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పత్తి విత్తనాలకు ఎక్కడా ఎటువంటి కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రైతులకు కావాల్సినంత మేర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. సెక్రటేరియట్‌లో శుక్రవారం జరిగిన సమావేశం జరిగినట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో 56 లక్షల పత్తి ప్యాకెట్లను అందుబాటులో ఉంచగా, ఇప్పటికి 7.22 లక్షల ప్యాకెట్లు విక్రయాలు జరిగాయన్నారు.

అలాగే 1,140.22 కోట్ల రూపాయల సబ్సిడీతో 20,518.40 క్వింటాళ్ల జనుము, జీలుగ విత్తనాలను రైతులు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. సన్న రకాల వరిని సాగు చేసేందుకు వీలుగా 13.33 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కంపెనీలకు చెల్లించాల్సిన బకాలను త్వరలో విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. కాగా వానాకాలానికి సంబంధించి 6.26 లక్షల టన్నుల యూరియా, 76 వేల టన్నుల డిఎపి, 3.84 లక్షల టన్నుల కాంప్లెక్స్, 29 వేల టన్నుల ఎంఒపి ఎరువులను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

**మార్కెట్‌లో శెనగ విత్తనాలు**

అధిక దిగుబడులు ఇచ్చే మూడు శనగ వంగడాలు మార్కెట్‌లో రైతులకు అందుబాటులో ఉంచేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ప్రధానంగా వాతావరణ ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే ఈఐపీసీఎల్-4, బీజీఎం-4005, ఐపీసీఎంబీ 19-3 శనగ వంగడాలు వచ్చాయి. ఇక్రిశాట్ సహకారంతో కాన్పూర్‌లోని ఐసీఏఆర్, భారతీయ పప్పుధాన్యాల పరిశోధనా సంస్థ, భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థఆధ్వర్యంలో రూపొందించిన ఈ శనగ వంగడాలు సగటు దిగుబడి కంటే 14.76 శాతం, 11.9 శాతం అధిక దిగుబడి ప్రయోజనం పొందవచ్చని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అంతేకాకుండా కరువు పరిస్థితుల్లో 60 శాతం నష్టాలను అధిగించవచ్చు. ఈ కొత్త శనగ వంగడాలను దేశ వ్యాప్తంగా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ రకం శనగ వంగడాలు వేసుకుని అధిక ఉత్పత్తి, ఆదాయాన్ని పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

# కంపోస్టు పేరుతో ఇసుక అమ్మకం

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నకిలీ ఎరువుల దందా సాగుతోంది. వీటిని కొనుగోలు చేస్తున్న కొందరు రైతులు వాటిని పంటలకు వేసినా అవి పని చేయక మోసపోతున్నారు. కొన్ని చోట్ల అయితే గడ్డలు కట్టిన యూరియా, ఇంకొన్ని చోట్ల గుళికలు కలిపి కొందరు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను కూడా విక్రయింస్తూ రైతులను మోసగిస్తున్నారు. ఈవిధంగానే కరీంనగర్ జిల్లాల్లో కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను అమ్ముతున్నట్లు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫెర్టిలైజర్ షాప్‌లో కంపోస్ట్ ఎరువు అడిగిన రైతులకు గుళికలతో కూడిన కార్బర్ పేరు గల కంపోస్ట్ ఎరువును అంటగడుతున్నట్లు చెబుతున్నారు. వాటిని పొలంలో చల్లగా అది ఎంతకూ కరగకపోవడాన్ని రైతులు గమనించారు.

# రైతాంగానికి అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాం



ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం రూపొందించిన కరపత్రాలను విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి

## రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో విత్తన మేళా.. పెద్దఎత్తున హాజరైన రైతులు

**హైదరాబాద్ (అత్తాపూర్) మే 24, ప్రభాతవార్త:** ఈ వానకాలం సాగుకు రైతాం గానికి అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో అందు బాటులో ఉంచేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకున్నామని, ఇప్పటికే రాష్ట్రంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ ముమ్మరంగా సాగుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ బి.గోపి పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడి టోరియంలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ బి గోపి హాజరై ప్రారంభించి మాట్లాడారు. రైతుల డిమాండ్‌కు అను గుణంగా అన్ని జిల్లాల్లో ఆయారకాల విత్త నాలను అందుబాటులో ఉంచడానికి రెండు నెలల నుంచి ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నా మని ఆయన వివరిం చారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుం టుందన్నారు. విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతుల్లో చైతన్యం తీసుకురావడానికి అనేకచర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. కొత్త టెక్నాలజీలు, సాగు విధానాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు రైతు నేస్తం కార్యక్రమంతో రైతు వేదికల్లో విడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, శాస్త్రవేత్తల మధ్య చర్చా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలతో రైతుల నష్టపోయినప్పుడు తక్షణ నష్టపరిహారానికి వీలుగా విత్తన చట్టంలో సవరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరరత్తున చేస్తుందన్నారు. ఈ అంశాలపై అసెంబ్లీలో చర్చ జరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గోపి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశోధన స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాల్లో విత్తనాలను అందుబాటులో ఉంచామని, రైతులు ఆందోళన చెంద వద్దని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు పి.రఘు రామిరెడ్డి వివరించారు. ప్రధాన పంటలకు సంబంధించి నాణ్యమైన, మేలైన తెగుళ్లను తట్టుకోగలిగే అనేకరకాల విత్తనాల్ని విశ్వ విద్యాలయం అందు బాటులోకి తెచ్చిందని, వాటిని వినియోగించుకోవాలని రఘురాంరెడ్డి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. వివిధ పంటలకు సంబంధించి ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం రూపొందించిన అనేక కరపత్రాలను సమావేశంలో విడుదల చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు సుధారాణి, విశ్వవిద్యాలయం విత్తన పరిశోధన సాంకేతిక సంస్థ సంచాలకులు పి.జగన్మోహన్‌రావు, విత్తన ధ్రువీకరణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేశవులు, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్ బిజెపి కిషన్‌రెడ్డి!

## పదేళ్లు కెటిఆర్, హరీశ్‌రావుతో దందాలుచేసి అదే భ్రమల్లో ఉన్నారు!

## బిజెపి నుంచి ఐదుగురు ఎమ్మెల్యేల్లో కొందరు కాంగ్రెస్ దారిపట్టారు

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు బ్రాండ్ అంబాసిడార్‌గా కిషన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కిషన్‌రెడ్డి వాజ్ పేయిలా గొప్ప మనస్సుతో అన్నారని టిపిసిసి వర్కింగ్ ప్రిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు నెలలుగా మంచి పాలన అందించడం వల్లేకదా బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరడానికి వస్తున్నారు, అంతేకాదు బిజెపిలో ఉన్న ఐదుగురిలో కూడా కొందరు బయటకు వస్తారని అనుకుం టున్నాం అని ఆయన తెలిపారు. కిషన్‌రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తు న్నారని డైరెక్టుగా, బిజెపి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ దారి పట్టారని ఇన్‌డైరెక్టుగా చెప్పారని జగ్గారెడ్డి తెలిపారు. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్‌పార్టీకి సంతోషం నింపిందని ఆయన అన్నారు. మాజీ ప్రధాని ఎబివాజ్‌పాయి దారిలో కిషన్‌రెడ్డి నడుస్తున్నారని గతంలో ఇందిరను దుర్గామాతతో పోల్చారని మంచి పనిచేస్తే ఎదుటి పక్షంను కూడా కొనియాడే తత్వం వాజపాయ్ నుంచి కిషన్‌రెడ్డి అలవర్చుకున్నట్లు ఉందని ఎద్దేవాచేశారు. వరి పంట విషయంలో అవగాహన లేని కిషన్‌రెడ్డి మద్దతుధర ఎవరు నిర్ణయిస్తారో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో ప్రభుత్వం కూల్చివేయాలని ఎన్ని కుట్రలు చేసినా కూలదని బిజెపి కేంద్రంలోనే అధికారంలోకి రాదని జగ్గారెడ్డి జోస్యంచెప్పారు. మోడీ ఏరాష్ట్రంకు వస్తే ఆరాష్ట్రం వేశం వేస్తున్నారని భాషమారుస్తున్నారని వంగివంగి దండాలు పెడుతున్నారని రంజాన్‌రోజు ముస్లింలు మా ఇంటికి బిర్యాని పంపించేవారి ప్రధాని చెప్పుకుంటున్నారని ఆయన ఎకసెక్కాలు చేశారు. కెటిఆర్ హరీష్‌రావు ఏం మాట్లాడినా బురదజల్లడమే వారి పనిగా పెట్టుకున్నారని అన్నారు. పదేళ్ళు కెటిఆర్ హరీష్‌రావులతో కిషన్‌రెడ్డి దందాలు చేసిఇప్పుడు మేం ప్రజాపాలన అందిస్తుంటే మేం కూడా దందాలు చేశామనే భ్రమల్లో ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో హత్యరాజకీయాలు లేవని జూపల్లి పై అబండాలు వేయడం తగదని హితవు చెప్పారు. మా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని పోలీసులతో వేధింపులు చేయడంలేదని ఆయన తెలిపారు.

# అపార్టుమెంట్‌లో పేలుడు

## 14 మంది మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**హనోయి(వియత్నాం), మే 25:** వియత్నాం రాజధాని హనోయిలోని ఒక అపార్టుమెంట్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది చనిపోగా మరో ముగ్గురు తీవ్రగాయాల పాలయ్యారు. దట్టమైన పొగ, కలుషిత రసాయన గ్యాస్ ఈ భవనాన్ని చుట్టు ముట్టింది. దీనితో ఊపిరాడక మరి కొంతమంది అస్వస్థతకు లోనయానయరు. కావు గియాయ్ జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన ఈప్రమాదం నగర ప్రజలను భయాందోళనలకు గురిచేసతంది. వియత్నాం రాజధాని హనోయిలో అనేక యూనివర్సిటీలు కూడా ఉన్నాయి. సహాయక బృందాలు అక్కడకు చేరుకుని బయటికి వచ్చే గేటు తాళం బద్దలుకొట్టి లోపల చిక్కుకున్న ఏడుగురిని బయటికి తెచ్చారు. లోపలినుంచి భారీ పేలుడు శబ్దాలు వచ్చాయని, బాణాసంచా కాల్పులుజరిగాయని భావించామని, అయితే లోపల ఉన్న వ్యక్తులనుంచి అరుపులు కూడా వినిపించాయన్నారు. మంటలుఒక్కసారిగా తీవ్రస్థాయికి చేరుకుని అనేక మోటారు బైకులు, విద్యుత్‌బైక్‌లు, సైకిళ్లను కూడా దగ్ధంచేసాయని హనోయి పోలీసులు తెలిపారు. రాత్రి 1.26 గంటలకల్లా మంటలను పూర్తిగా అదుపుచేసారు. సహాయక బృందాలు 14 మంది మృతులను గుర్తించారు. మరో ముగ్గురు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స తీసుకుంటున్నారు.



# ఫైనల్స్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్

## 36 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి




**చెన్నై, మే 24:** ఐపిఎల్ 17వ సీజన్ తుది అంకానికి చేరింది. క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయభేరి మోగించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఆరెంజ్ ఆర్మీ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. తదనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి కేవలం 139 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 36 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలిచి ఫైనల్స్‌కు చేరింది. ఫైనల్స్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో ఆరెంజ్ ఆర్మీ తలపడుతుంది. చేపాక్‌స్టేడియంలో సన్‌రైజర్స్ చెలరేగిపోయిందనే చెప్పాలి. ఐపిఎల్ చరిత్రను తిరగరాసిన కమిన్స్ సేన క్వాలిఫయర్2లో సూపర్‌విక్టరీసాధించి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. క్వాలిఫయర్ వన్‌లో ఓటమినుంచి తేరుకున్న హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్‌కు తన సత్తాచూపించింది.

ఇంపాక్ట్ ప్లేయర్ షెహబాజ్ అహ్మద్, అభిషేక్‌శర్మలు తిప్పేయడంతో క్వాలిఫయర్2లో రాజస్థాన్ టాప్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. రాంచీ టెస్టు హీరోధ్రువ్‌జురెల్ 55 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ఒంటరి పోరాటంచేసినా ఓటమిని తప్పించలేకపోయాడు. 26వ తేదీ ఆదివారం జరిగే టైటిల్‌పోరులో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌తో తలపడుతుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ రాజస్థాన్ పేసర్ ట్రెంట్‌బౌల్ట్ ధాటికి టాపార్డర్ చేతులెత్తేసింది. రాహుల్‌త్రిపాఠి 37 పరుగులుచేసి తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. తర్వాత హెన్రిచ్‌క్లాసెన్ 50 పరుగులతో మరోసారి ఆదుకున్నాడు. చివరిలో ఇంపాక్ట్‌ప్లేయర్ షహబాజ్ అహ్మద్ 18 పరుగులుచేసి హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 175పరుగులుచేసింది. టాస్ ఓడిన హైదరాబాద్ తొలి ఓవర్‌లోనే వికెట్‌నష్టపోయింది. డేంజరస్ ఓపెనర్ అభిషేక్‌శర్మ 12ను బౌల్ట్ వెనక్కిపంపించాడు. 13 పరుగులకే తొలి వికెట్‌పడ్డాక వచ్చిన రాహుల్‌త్రిపాఠి 37 పరుగులుచేసి ఆదుకున్నాడు. బౌల్ట్, అశ్విన్‌ల ఓవర్లలో అలవోకగా భారీ షాట్లు ఆడుతూ బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. దాంతోరాజస్థాన్ జట్టు ఒత్తిడలో పడింది.

ఐదో ఓవర్‌లో బౌల్ట్‌వేసిన స్లోబాల్‌కు ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన మార్క్‌రమ్ ఒకే ఒక్కపరుగుతో నిరాశపరిచాడు. 57కే మూడు వికెట్లుపడినదశలోట్రావిస్‌హెడ్ 34, హెన్రిచ్‌క్లాసెన్50 పరుగులు జట్టుకు భారీ స్కోరు తెచ్చారు. నాలుగో వికెట్‌కు 42 పరుగులు జతచేసిన ఈ జోడీని సందీప్‌శర్మ విడదీసాడు. హెడ్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన నితీశ్‌కుమార్‌రెడ్డి ఐదుపరుగులుమాత్రమేచేసాడు. ఆవేశ్‌ఖాన్ ఓవర్‌లో చాహల్‌చేతికి చిక్కాడు. తర్వాత బంతికే అబ్దుల్‌సమద్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసిన ఆవేశ్‌ఖాన్ ఆరెంజ్ ఆర్మీకి భారీనష్టం కలిగించాడు. ప్రధాన ప్లేయర్లు డగౌట్‌చేసిరవేళ ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ష్‌బాజ్ అహ్మద్ 18 పరుగులిచ్చి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్లాసెన్‌కు సహకారం అందించి 17 ఓవర్లకు జట్టుస్కోరు 150కి చేరింది. చివరి మూడు ఓవర్లలో దంచికొట్టాలన్న క్లాసెన్ పట్టుకు సందీప్ తెరదించాడు. సూపర్ యార్కర్‌తో బౌల్డ్‌చేసి రెండో వికెట్ సాధించాడు. ఆవేశ్‌ఖాన్ వేసిన 20వ ఓవర్‌లో ప్యాట్‌కమిన్స్ ఐదుపరుగులుచేసి నాటౌఇట్‌గా నిలిచాడు. ఉనద్కత్ కూడా ఐదుపరుగులుచేసాడు. హైదరాబాద్‌చివరకు తొమ్మిది వికెట్లనష్టానికి 175 పరుగులుచేసింది. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బైల్ట్ 45 పరుగులిచ్చి మూడు, అవేశ్‌ఖాన్ 27 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసారు.

# భార్యను హత్య చేసి.. ముక్కలు చేయబోయి..

## బాచుపల్లిలో ఓ కిరాతకుడి దారుణం

## నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** కట్టుకున్న భార్యను దారుణంగా హత్య చేసి ముక్కలు చేసే ప్రయత్నం కుదరక, గ్యాస్ లీక్ చేసి కప్పిపుచ్చేందుకు ఒక ప్రభుద్ధుడు ప్రయత్నించాడు. బాచుపల్లి ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే, బాచుపల్లిలో సాయి అనురాగ్ కాలనీలో నాగేంద్ర భరద్వాజ అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తన భార్య మధులతను క్షణికావేశంలో కత్తితో పొడిచి చంపాడు.

అనంతరం ఆమె మృతదేహాన్ని ముక్కలు చేసేందుకు ప్రయత్నించగా అతని వల్ల కాలేదు. దాంతో ఈ హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు ఒక విఫల యత్నం చేశాడు. అందులో భాగంగా గ్యాస్ లీక్ చేసి జరగని ప్రమాదాన్ని సృష్టిద్దామనుకున్నాడు. ఇవేవీ ఫలించకపోవడంతో ఎలాగైనా తప్పించుకోవాలనుకుని తనని తానే కత్తితో గాయపరుచుకుని ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడ్డాడు. ఇది కూడా ఫలించక చివరికి కటకటాలు పాలయ్యాడు. మృతురాలు మధులత తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు అతడిపై హత్యతో పాటు, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించిన కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# కౌంటింగ్‌కు వెళ్లొద్దు : పిన్నెల్లికి హైకోర్టు షరతు

**విజయవాడ, మే 24, ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌కు సంబంధించిన ఉత్తర్వులను ఏపీ హైకోర్టు శుక్రవారం జారీ చేసింది. పిన్నెల్లి కదలికలపై కొన్ని కీలక షరతులు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు మాచర్లకు వెళ్ళొద్దని ఆదేశించింది. నరసరావుపేట కౌంటింగ్ కేంద్రానికి వెళ్ళవచ్చని స్పష్టం చేసింది. వచ్చే నెల 6 వరకు లోక్‌సభ నియోజకవర్గ కేంద్రంలోనే ఉండాలని చెప్పింది. కేసు గురించి మీడియాతో మాట్లాడొద్దని, సాక్షులతో మాట్లాడే ప్రయత్నం చేయొద్దని తెలిపింది. పిన్నెల్లి కదలికలపై పూర్తి స్థాయి నిఘా ఉంచాలన్న ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు సీఈవో, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఉత్తర్వులో పేర్కొంది. పాల్వాయిపేట పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో ఏ1నిందితునిగా ఉన్న పిన్నెల్లిపై జూన్ 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించిన పూర్త ఉత్తర్వుల పాఠం నేడు అందుబాటులో ఉంచింది, పిన్నెల్లి ఈ కాలంలో మీడియాతో మాట్లాడటంగాని, సాక్షులను ప్రభావితం చేయకూడదు. ఈ నెల 6వ వరకు ఆయన పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంలో ఉండాలి. ఆయన కదలికలపై ఈసీ, పోలీసు నిఘా పెట్టాలని ఆదేశించింది.

# బాలీవుడ్‌నటి లైలాఖాన్ హత్యకేసులో దోషి సవతితండ్రే

## మరణశిక్ష విధించిన న్యాయస్థానం



**ముంబయి, మే 24:** ఒకనాటి బాలివుడ్ తార లైలాఖన్ ఆమె కుటుంబం 2011లో దారుణ హత్యకు దురయిన సంగతి ముంబయి ప్రజలు ఇప్పటికీమరిచిపోలేరు. ఈకేసులో సుదీర్ఘ విచారణ అనంతరం ఆమె సవతి తండ్రిని ఇటీవలముంబయి సెషన్స్‌కోర్టు దోషిగా తేల్చింది. తాజాగా ఆతడికిమరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. ఈకేసులో దోషులకు 13 ఏళ్ల తర్వాతశిక్షపడటం గమనార్హం. 2011 జనవరి 30న లైలా తన తల్లిషెలీనా నలుగురు సోదరీమణులతో కలిసినాసిక్ జిల్లాలోని ఇగత్‌పురిలో గల తమ ఫామ్‌హౌస్‌కువెళ్లింది. ఆ తర్వాతనుంచి వీరంతా కనిపించకుండాపోయారు. దీనితో షెలీనా మొదటి భర్త లైలా తండ్రి నదీర్‌షా పోలీసులకుఫిర్యాదుచేసారు. దీనిపైకేసునమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో షెలీనా మూడోభర్త పర్వేజ్ తక్‌పై అనుమానాలు వచ్చాయి. ఆతడికోసం గాలింపు చేపట్టారు. ఆ మరుసటి సంవత్సరం 2012 జూన్‌లో పర్వేజ్‌తక్‌ను జమ్ముకాశ్మీర్‌పోలీసులు ఒక కేసులో అరెస్టుచేసారు. విచారణసమయంలో లైలా ఆమెకుటుంబాన్నితానే హత్యచేసినట్లు నిందితుడు అంగీకరించారు. వెంటనే వారు ముంబయి పోలీసులకు సమాచారం ఇస్తే ఈసామూహిక హత్యల విషయం వెలుగులోకివచ్చింది. షెలీనా, ఆమె పిల్లల ఆస్తులపై కన్నేసిన పర్వేజ్ అవి తనపేరుమీద రాయాలంటూ ఆమెపై ఒత్తిడిపెంచాడు. ఘటన జరిగినరోజుకూడా ఫామ్‌హౌస్‌లో ఇదే విషయమై ఆతడు గొడవపడ్డాడు. అది తీవ్రం కావడంతో షెలీనా తలపై బలమైనవస్తువుతో కొట్టిచంపాడు. అదిచూసిన లైలా ఆమె సోదరీమణులనుసైతం అతిదారుణంగా కాల్చి చంపినట్లు పోలీసుల దర్యాప్తులోతేలింది. నిందితుడు ఇచ్చిన సమాచారంమేరకు ఫామ్‌హౌస్‌నుంచి ఆరుగురి మృతదేహాల అవశేషాలను పోలీసులు బయటకు తీసారు. అనంతరం ఆతడినిఅరెస్టుచేసారు. నిందితుడికి లష్కరే తాయిబాతో సంబంధాలున్నట్లు తేలింది. హత్య అనంతరం నేపాల్ పారిపోయేందుకు ప్రయత్నిస్తుంటే జమ్ముకాశ్మీర్‌పోలీసులు పట్టుకున్నారు. 2002లో కన్నడచిత్రంమేకప్‌తో లైలాఖాన్ వెండి తెరకు పరిచయం అయింది. తర్వాత కొన్ని చిన్నచిన్న చిత్రాల్లోకనిపించింది. 2008లో రాజేష్‌ఖన్నా సరసన ఆమెచేసిన వఫా ఎ డెడ్లీలవ్‌స్టోరీ సినిమా ఆమెకు గుర్తింపు తెచ్చింది.

# ఆర్టీసీ కొత్త లోగో చూపుతున్న వారిపై కేసులేవి?: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 24:** కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నవారిపై కేసులు ఎందుకు పెట్టట్లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రశ్నించారు. డిజిపి, డిజిఎస్‌ఆర్టీసి ఎండీకి ఆయన ప్రశ్నలు సంధించారు. ఆర్టీసి కొత్త లోగో చూపుతున్న వారిపై ఏసులు పెట్టట్లేదని ప్రశ్నించారు. రాజకీయ పెద్దల మాటలు విని వేధిస్తే మిమ్మల్ని కోర్టుకు లాగుతామని హెచ్చరించారు. నా బంధువుకు రూ.10వేల కోట్ల కోవిడ్ కాంట్రాక్టు వచ్చిందని సిఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు కథ అల్లారు. కేంద్ర హోంమంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయుకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను పోస్ట్ చేశారు. నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైలులో ఎందుకు పెట్టరు? అని కెటిఆర్ ప్రశ్నించారు. మరోవైపు టిజిఎస్‌ఆర్టీసి కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై గురువారం ఆ సంస్థ ఎండీ సజ్జనార్ స్పందించారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని తెలిపారు.

# భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లాకు అరుదైన గౌరవం.. వరించిన డీన్స్ మెడల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 24:** ప్రజారోగ్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న భారత్ బయోటెక్ కో ఫౌండర్ కృష్ణ ఎల్లాను జాన్స్ హోప్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ అత్యున్నత పురస్కారం డీన్స్ మెడల్ వరించింది. వారి విశిష్ట సేవలకు కృష్ణ ఎల్లాకు ఈ అవార్డు అందజేసినట్లు జాన్స్ హోప్ కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకటించింది. బ్లూమ్‌బర్గ్ స్కూల్ స్నాతకోత్సవం సందర్భంగా డీన్ ఎల్లన్ జే మెకంజీ అవార్డును ఆయను అందజేశారు.

ప్రజారోగ్య పరిరక్షణలో భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. కొవిడ్ సమయంలో కొవాగ్జిన్‌తో వారు చేసిన సేవలను ప్రశంసించారు.

# జనరేటర్లను చెక్ చేసుకోండి

## ఆస్పత్రులకు డిఎంఇ ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 24:** ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న జనరేటర్లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డిఎంఈ) కార్యాలయం ఆదేశించింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే వెంటనే పనిచేసేలా సిద్ధంగా ఉంచుకోవాలని సూపరింటెండెంట్లు, డైరెక్టర్లకు సర్క్యులర్ జారీ చేసింది. ఇటీవల విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు, కోతల నేపథ్యంలో వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. వరంగల్ ఎంజీఎం. భువనగిరి జిల్లా దవాఖానాల్లో విద్యుత్ కోతలు, అదే సమయంలో జనరేటర్లు పనిచేయక రోగులు తీవ్ర అవస్థలు పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి ఇలాంటి ఘటనలు జరుగుకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.

# 200 టన్నుల పసిడితో నీట మునిగిన నౌక

## సముద్రగర్భంలో నిధి కోసం ముమ్మర వేట..!

**బొగొటా (కొలంబియా), మే 24:** టన్నుల కొద్దీ బంగారం, రత్నాలతో స్పానిష్‌కు బయలుదేరిన ఓ నౌక దాదాపు 300 యేళ్ల క్రితం శత్రుదాడిలో దెబ్బతిని సముద్రంలో మునిగిపోయింది. నాటి నుంచి అత్యంత విలువైన ఆ నిధి సముద్ర గర్భంలో నిక్షిప్తమై ఉంది. కొన్నేళ్ల కిందట దానిని గుర్తించినా.. వాటాల్లో తేడా వచ్చి ఎవరూ వెలికి తీయలేదు. తాజాగా దానిని దక్కించుకునేందుకు ఓ దేశం వేగంగా పావులు కదుపుతుండటం వార్తల్లో నిలిచింది. కరేబియన్ సముద్రంలో మునిగిన శాన్‌బోస్ అనే పురాతన నౌకను తాము పరిశోధించడం మొదలుపెడతా మని కొలంబియా ప్రకటించింది. ఈ ప్రకటనతో అమెరికా, స్పెయిన్, పెరూ సహా పలు దేశాలు అప్రమత్తమ య్యాయి. ఇందుకో కారణం ఉంది. 1708లో స్పెయిన్‌కు చెందిన నౌక పెరూలోని దాదాపు 200 టన్నుల బంగారం, వెండి, రత్నాలను తీసుకొని పనామా కాల్వ మీదు గా కొలంబియాకు బయలుదేరింది. శత్రు దాడిలో దీనికి రక్షణగా ఉన్న 600 మంది సిబ్బం ది లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. కొందరు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. ఆ సంపద మొత్తం నాటి నుంచి సముద్రగర్భంలో 600 మీటర్ల లోతున నౌక శిథిలాల కిందే ఉండిపోయింది. దీనికి ఉన్న దాదాపు 64 భారీ రాగి తుపాకులు కూడా అక్కడే పడిపోయి ఉన్నాయి.

# కేరళ కిడ్నీ రాకెట్‌తో హైదరాబాద్‌కు లింకులపై పోలీసుల ఆరా

## గతంలో వెలుగుచూసిన కార్పొరేట్ ఆస్పత్రుల స్కాంలతో సంబంధాల కోణంలో విచారణ

## ఇప్పటివరకు టర్కీ, శ్రీలంక కేంద్రంగానే గోల్‌మాల్, నేడు ఇరాన్‌కు పాకిన మాఫియా

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** కేరళలో వెలుగు చూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ ముఠా మాఫియా కార్యకలాపాలు రాష్ట్రంలోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇరాన్ కేంద్రంగా కొనసాగిన ఈ గోల్‌మాల్ వ్యవహారంలో బాధితులు తెలంగాణకు చెందిన వారు కూడా వున్నట్లు కేరళ పోలీసుల విచారణలో తేలడంతో వారి కోసం రాష్ట్ర పోలీసులు ఆరా తీయసాగారు. ఇదే సమయంలో కేరళ కిడ్నీ రాకెట్‌కు గతంలో హైదరాబాద్ కేంద్రంగా సాగిన అడ్డగోలు కిడ్నీల మార్పిడికి ఏమైనా సంబంధాలు వున్నాయా...? అనే కోణంలోనూ పోలీసులు విచారించసాగారు. గతంలో హైదరాబాద్ కేంద్రంగా నడిచిన కిడ్నీ రాకెట్ స్కాం శ్రీలంక, టర్కీ దేశాలకు విస్తరించగా ఈ జాబితాలో ఇప్పుడు ఇరాన్ కూడా చేరింది. అమాయకుల పేదరికాన్ని ఆసరగా తీసుకుంటున్న బడా ఆసుపత్రుల వైద్యులు, కొందరు దళారులతో మాఫియాగా ఏర్పడి బాధల్లో వున్న వారి కిడ్నీలను కాజేస్తున్న వైనం ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపుతుండగా మూత్ర పిండాలను పోగొట్టుకున్న వారి జీవితాలు చిద్రంగా మారుతునా న్నయి.

దక్షిణాది రాష్ట్రాల్లో మరోసారి కిడ్నీ రాకెట్ స్కాం రట్టయ్యింది. కేరళకు చెందిన ఓ యువకుడు ఇరాన్‌కు వెళ్లి కిడ్నీ దానం చేసిన క్రమంలో అనారోగ్యంతో మరణిం చడంతో ఈ స్కాం వెలుగు చూడడం తెలిసిందే. ఈ స్కాంలో కేరళ వైద్యుడు సబిత్‌ను ఆ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయగా అతగాడు ఇచ్చిన సమాచారంతో ఈ గోల్ మాల్‌లో హైదరాబాద్‌కు చెందిన ఓ బడా ఆసుపత్రి వైద్యుడికి సంబంధం వుందని సమాచారం రావడంతో ఈ దిశగా కేరళతో పాటు రాష్ట్ర పోలీసులు విచారణ చేబ ట్టారు. కేరళ కిడ్నీ రాకెట్ బాధితుల్లో తెలంగాణకు చెందిన వారు 30 మందికి పైగానే వున్నారని తేలడంతో వీరి వివరాలను రాష్ట్ర పోలీసులు సేకరించసాగారు. హైదరాబాద్‌లో 2000లో తొలిసారిగా వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో పది మందికి జరిగిన కిడ్నీ మార్పిడి చట్ట వ్యతిరేకంగా జరిగినట్లు పోలీసులు తేల్చడంతో పాటు బాధితులను, వైద్యులను అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. నగరంలోని లిబర్టి ప్రాంతంలో గల పేరుగాంచిన కిడ్నీ మార్పిడి ఆసుపత్రిగా వున్న ఓ బడా ఆసుపత్రిపై కేసు నమోదయ్యింది. దీని తరువాత ఇదే క్రమంలో మరిన్ని ఆసుపత్రులపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ముంబయికి చెందిన ఓ వైద్యుడు దేశ వ్యాప్తంగా అనేక నగరాలకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాలు, విదేశీ పర్యటనల పేరిట గాలం వేసి వారి కిడ్నీలను అతి తక్కువ ధరలకు కాజేయడంతో పాటు బాధితులను నిండా ముంచాడు. ఈ స్కాంకు శ్రీలంక రాజధాని కొలంబో వేదిక కావడం విశేషం. ఇండియాకు చెందిన యువకులను శ్రీలంకకు పర్యాటక వీసాల పై తీసుకువెళ్లి అక్కడ వారి కిడ్నీలను కాజేయడం ద్వారా కిడ్నీ రాకెట్ ముఠా కొత్త రకం నేరానికి తెరలేపింది. నగరానికి చెందిన ఓ యువకుడు శ్రీలంకలో కిడ్నీ ఆపరేషన్ చేస్తున్న సమయంలో చనిపోవడంతో ఈ స్కాం రట్టయింది. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ముంబాయి వైద్యుడితో పాటు పలువురిని అరెస్టు చేశారు. ఇదే సమయంలో నల్లగొండ, గుంటూరు, ఢిల్లీ, ముంబాయికి చెందిన వ ంద మంది వరకు నిరుద్యోగులు ఈ మాఫియా చేతిలో ఇరుక్కుని కిడ్నీలు పోగొట్టుకున్నట్లు తేలింది. శ్రీలంకతో పాటు టర్కీ, ఇరాన్ దేశాల్లో ఇలాంటి నిబంధన లేదు. ఎవరు ఎవరికైనా కిడ్నీ ఇచ్చేందుకు వీలుంది. ఈ కారణంగానే 2014 నాటి కిడ్నీ రాకెట్ స్కాంలో అక్కడి వైద్యులను పోలీసులు ఇప్పటి వరకు కనీసం విచారించలేక పోయారు. మనదేశ చట్టాల ప్రకారం అక్రమంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేసిన శ్రీలంక వైద్యులు నిందితులు. కానీ ఆ దేశ చట్టాల ప్రకారం వారు అమాయకులు. అయినప్పటికీ ఈ ఆపరేషన్లు చట్టవ్యతిరేకంగా జరిగినవి కావడంతో వీరిపై చర్యలు తీసుకోవాలని అప్పట్లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సమయంలో మరణించిన యువకుడి కుటుంబ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరినా ప్రయోజనం లేకుండా పోయింది. దీని తరువాత 2017 జులై నెలలో శేరిలింగంపల్లిలోని ఓ బడా ఆసుపత్రిలో ఇదే తరహా గోల్‌మాల్ వ్యవహారం రట్టయింది. 2016 జులై నెలలో జరిగిన రెండు కిడ్నీ ఆపరేషన్లు సరిగ్గా జరగలేదసాయి. ఈ ఆసుపత్రిలో గతంలో పనిచేసి బయటకు వచ్చిన ఓ డాక్టర్ ఇచ్చి న ఫిర్యాదు ఆధారంగా ఆ ఆసుపత్రికి చెందిన ముగ్గురు వైద్యులపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. తన సంతకం ఫోర్జరీ చేసి విదేశీయులకు అక్రమంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేశారని ప్రవీణ్ కుమార్ అనే వైద్యుడు చేసిన ఫిర్యాదుపై ఈ కేసు నమోదయ్యింది. దీని తరువాత 2018 జనవరి నెలలో గుంటూరులో వె లుగు చూసిన కిడ్నీ రాకెట్‌లో మరో బడా ఆసుపత్రిపై ఆరోపణలు వచ్చాయి. మొత్తం నలుగురికి కిడ్నీ ఆపరేషన్లు చట్ట విరుద్ధంగా జరిగినట్లు అభియోగాలు వచా ్చయి. దీని తరువాత 2020లో వైజాగ్‌లో రట్టయిన కిడ్నీ రాకెట్ ఏకంగా మరో బడా ఆసుపత్రిని జప్తు చేసే వరకు వెళ్లింది. ఇదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తన కుటుంబ పోషణ కోసం కిడ్నీ అమ్మగా ఆసుపత్రి యాజమాన్యం ఇస్తానన్న డబ్బులు ఇవ్వక పోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో వ్యవహారం రట్టయింది. ఈ కే సులో పలువురు అరెస్టవడంతో పాటు ఆసుపత్రిని సర్కారు జప్తు చేసింది. దీని తరువాత రాచకొండ పరిధిలో వెలుగు చూసిన మరో రాకెట్‌లో నల్లగొండకు చెందిన ఒక బాధితుడు విదేశంలో పర్యటన కోసం వెళ్లి తన కిడ్నీని అమ్మడం, ఆ తరువాత డబ్బులు చెల్లించే విషయంలో వివాదాలు తలెత్తడంతో అతను పోలీసులకు ఫిర్యాదు చే శాడు. ఈ ఫిర్యాదుపై ఐదుగురిని అరెస్టు చేశారు. పాత కేసుల విచారణ ఇంకా కొనసాగుతుండగానే కొత్తగా మరో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ రాష్ట్రంలో ప్రకంపనలు రేపుతోంది. తా జా కేసులో ఏ ఆసుపత్రి పాత్ర వుందనేది చూడాల్సి వుంది.



# 29న పుష్ప-2 రెండో పాట విడుదల



ఇటీవలే పుష్ప పుష్ప పుష్పరాజ్ అంటూ తొలి లిరికల్ సాంగ్‌తో ప్రపంచవ్యాప్త శ్రోతలను అలరించి.. యూట్యూబ్ వ్యూస్‌లో ఆల్‌టైమ్ రికార్డులు నెలకొల్పిన పుష్ప-2 ది రూల్‌లోని పుష్పరాజ్ టైటిల్ సాంగ్ ఇంకా అంతటా మారుమోగుతూనే వుంది. ఇప్పుడు తాజాగా మరో లిరికల్ అప్‌డేట్‌ను ఇచ్చారు పుష్ప-2 మేకర్స్. ఈసారి చిత్రంలోని హీరోయిన్ శ్రీవల్లి వంతు వచ్చింది. పుష్పరాజ్ జోడి అయిన శ్రీవల్లి పుష్పరాజ్‌తో కలసి పాడుకున్న మెలోడి సాంగ్‌ను కపుల్‌సాంగ్‌గా నెల 29న ఉదయం 11.07 నిమిషాలకు విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను నేడు విడుదల చేశారు మేకర్స్. ప్రోమోలో కేశవ వాయిస్‌తో సెకండ్ సాంగ్ గురించి రశ్మికను అడుగుతాడు. మేకప్ వేసుకునేందుకు సిద్ధంగా వున్న శ్రీవల్లి సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నాసామీ వుంటాడే నాసామి అంటూ ఆమె పాడుతూ ఐకానిక్ స్టెప్పుతో అలరించింది. ఈ ప్రోమో చూసి సాంగ్ అదిరిపోయే మెలోడిలా వుండబోతుందని అందరూ అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి సెన్సేషనల్ కలయికలో రాబోతున్న పుష్ప-2 ది రూల్‌పై ప్రపంచ వ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక పుష్ప ది రైజ్ చిత్రంలో తన నటనతో మొట్టమొదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకోవడం, మొట్టమొదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకోవడం. మొట్ట మొదటసారిగా దక్షిణ భారత దేశ నటుడు దుబాయ్‌లో మ్యాడమ్ టుస్సార్‌లో స్టాట్యూ కలగటమే కాకుండా మొదటి తెలుగు నటుడుగా గ్యాలరీని ఏర్పాటు చేయటం తెలుగు వారందరికి గర్వకారణం. ఇలాంటి ప్రత్యేకతలు పుష్ప చిత్రంతోనే సంతరించుకున్నాయి. ఇక త్వరలో పుష్ప-2తో మరోక్కసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఒక్కసారి ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపాన్ని చూడబోతున్నారు. 90 సంవత్సరాలు తెలుస సినిమా చరిత్రలో మొదటి సారి తెలుగు నటుడి నటన చూసేందుకు ప్రపంచదేశాలన్ని ఎదురుచూస్తున్నాయి.

నటీనటులు: అల్లు అర్జున్, రశ్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు.

టెక్నికల్ టీం: కథ- కథనం - దర్శకత్వం : బి.సుకుమార్, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: ఎస్.రామకృష్ణ- మోనిక నిగొత్రే, లిరిసిస్ట్: చంద్ర బోస్.

# దర్శకుడిగా మారుతున్న సతీష్‌రాజ్

## ఎస్‌ఆర్ మూవీజంక్షన్ బ్యానర్ ఆవిష్కరించిన మురళీమోహన్

తెలుగు తెరపై ఇప్పటిదాకా పలువురు కొరియోగ్రాఫర్‌లు దర్శకులుగా మారారు. ప్రభుదేవా, లారెన్స్, విజయ్ బిన్నీ, గణేష్ మాస్టర్ లాంటి కొరియోగ్రాఫర్స్ దర్శకులుగా మారి భారీ సినిమాలు రూపొందించారు. ఈ ప్రముఖ కొరియోగ్రాఫర్స్ బాటలోనే మరో కొరియోగ్రాఫర్ సతీష్‌రాజ్ కూడా చేరబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్‌ఆర్ మూవీజంక్షన్ పేరుతో ఓ బ్యానర్‌ను స్థాపించారు. ఈ బ్యానర్ లోగోను ప్రముఖ నటులు మురళీమోహన్ ఆవిష్కరించారు. సతీష్‌రాజ్ స్వయంగా సాయిబాబా భక్తుడు అవడంతో స్వీయ దర్శకత్వంలో సినిమా ప్రారంభంచే తన ఇష్టదైవమైన సాయిబాబాకు అంకితం ఇవ్వాలే ఆశయంతో శ్రద్ధ సబూరి పేరుతో ఓ పాటను రూపొందించారు. ఈ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్‌మాస్టర్, విజయ్‌బిన్నీ మాస్టార్, ఫిలిం ఛాంబర్ కార్యదర్శి బాబాకు అంకితం ఇవ్వడం సతీష్‌రాజ్‌కు సినిమాపై ఉన్న పట్టుదలను తెలియజేస్తున్నదన్నారు. దర్శకుడిగా మారుతున్న సతీష్‌రాజును మురళీమోహన్ అభినందించారు. ఒక దర్శకుడు సినిమా మొత్తాన్ని మూడు గంటల్లో చూపిస్తే కేవలం మూడు నిమిషాల్లో కథ మొత్తం అర్థమయ్యేలా ఒక్కపాటలో చూపించగలిగిన దర్శకుడే కొరియోగ్రాఫర్ అని ఈ సందర్భంగా మురళీమోహన్ అన్నారు. సతీష్ రాజ్ లాంటి కొరియోగ్రాఫర్ దర్శకులుగా మారడం వల్ల చిత్ర పరిశ్రమలో ఎంతో మంచి సినిమాలు వస్తాయని చెప్పారు. సినిమాపరిశ్రమలో ఎంతోమంచి సినిమాలు వస్తాయిని చెప్పారు. సినిమా ప్రారంభించే ముందు సాయిబాబాకు పాటను అంకితం ఇవ్వడం సతీష్‌రాజ్‌కు సినిమాపై ఉన్న పట్టుదలను తెలియజేస్తున్నదన్నారు. దర్శకుడిగా మారుతున్న సతీష్‌రాజ్‌ను మురళీమోహన్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, విజయ్ బిన్నీ మాస్టర్, ఫిలిం చాంబర్ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ కలిసి ఆవిష్కరించారు. తెలుగు సినిమా పరిశ్రమలో ప్రతిభావంతులైన కొరియోగ్రాఫర్లు చాలా మంది ఉన్నారని, అనేక మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. అలంటి అవకాశం ఇప్పుడు సతీష్ రాజ్ మాస్టర్‌కు వచ్చిందని, ఆయనలో ఉన్న ప్రతిభ ఎంటి ఇప్పుడు దర్శకుడి రూపంలో చూడబోతున్నారని చెప్పారు. సతీష్‌రాజ్ మాస్టర్ దర్శకుడిగా మారడం తనకెంతో సంతోషంగా ఉందని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అన్నారు. కొరియోగ్రాఫర్, దర్శకుడు విజయ్‌బిన్నీ మాట్లాడుతూ సతీష్‌రాజ్‌కు తనకు ఎన్నోఏళ్ల అనుబంధం ఉందని, అన్నివిధాలుగా అనుభవం ఉన్న సతీష్‌రాజ్ దర్శకుడిగా మారడం తనకెంతో ఉందని అన్నారు. ఇప్పుడు చేసిన సాయిబాబా పాటను చాలా గొప్పగా, అద్భుతంగా తీశారని ఆయన పేర్కొన్నారు. పోలంగిమాస్టర్ మాట్లాడుతూ సతీష్‌రాజ్ మాస్టర్ దర్శకుడిగా కూడా సక్సెస్ అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు, చరణ్ అర్జున్, దర్శకుడు చంద్రమహేశ్, మెదక్ జిల్లా డిసిసిబి వైస్‌ఛైర్మన్‌పట్నం మాణిక్యం, నటులు కాదంబరి కిరణ్, వినోద్‌బాల, పలువురు కొరియోగ్రాఫర్లు,హీరోయిన్‌శిరీష, నిర్మాత అర్చన తదితరులు పాల్గొన్నారు.



# కొత్త పాత్రలను చేయాలనుకుంటా..: శరద్ కేల్కర్

బాహుబలికి తన గాత్రాన్ని అందించిన శరద్ కేల్కర్ తన నటనపై ఉన్న ప్రేమ గురించి, తెరపై ఎక్కువగా కనిపించడం గురించి ఇలా చెప్పాడు. 'నేను మొదట నటుడిని, నేను కొత్త పాత్రలను, కొత్త పనిని చేయాలనుకుంటున్నాను'.మహిష్మతి, బాహుబలి విశ్వంలో చెప్పని, గుమనించని, సాక్ష్యం లేని కథలు, సంఘటనలు చాలా ఉన్నాయి. యానిమేటెడ్ సిరీస్ 'బాహుబలి', క్రౌన్ ఆఫ్ బ్లడ్', అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ చలనచిత్ర ఫ్రాంచైజీలలో ఒకదానిపై ఆధారపడింది. ఇటీవల డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, గ్రాఫిక్ ఇండియా ద్వారా విడుదల చేయబడింది. ఈకథలో బాహుబలి, భల్లాలదేవ వారు మాహిష్మతి రాజ్యాన్ని, దాని చక్రవర్తిని భయంకరమైన యుద్ధవీరుడు రక్తదేవ నుంచి రక్షించడానికి జట్టుకట్టారు. నటుడు శరద్ కేల్కర్ తన అద్భుతమైన నటనకు, విలక్షణమైన గాత్రానికి ప్రసిద్ధి చెందాడు. పరిశ్రమలో గుర్తించదగిన వ్యక్తిగా మారాడు. అతను బాహుబలి సిరీస్‌లో ప్రభాస్‌కు గాత్రదానం చేశాడు. 'నేను బాగా డబ్బింగ్ చేస్తాను. అలా అని మంచి వాయిస్ అవసరమయ్యే పాత్రను నేను చేస్తాను



అని కాదు, నేను మొదట నటుడిని, నేను నటించగలను, నా వాయిస్ విషయానికి వస్తే నేను దానిని ఏదైనా స్థాయికి తీసుకెళ్లగలను. కానీ అదృష్టవశాత్తూ, గత రెండేళ్లలో చాలా మంది నాపై విశ్వాసం చూపించారు. నేను టైప్‌కాస్ట్‌లో చిక్కుకోకుండా వివిధ రకాల పాత్రలు చేయడానికి ప్రయత్నిస్తాను. నేను రాబోయే మంచి సమయాల కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు.

# నేడే 'భజే వాయువేగం' సినిమా ట్రైలర్ విడుదల

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయువేగం' ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కోప్రొడ్యుసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న 'భజే వాయు వేగం' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తుంది.



తాజాగా ఈ చిత్రట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్‌చేశారు మేకర్స్. నేడు మధ్యాహ్నం 12.15గంటలకు 'భజే వాయు వేగం' సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. సరికొత్త ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా 'భజే వాయువేగం' సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ట్రైలర్‌తో మరింత హైప్ పెరుగుతుందని చిత్ర బృందం ఆశిస్తున్నారు.

నటీనటులు - కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్యమీనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్ లోహితస్వ తదితరులు నటిస్తున్నారు.


టెక్నికల్ టీమ్: మాటలు: మధు శ్రీనివాస్, ఆర్ట్: గాంధీ నడికుడికర్, ఎడిటం :సత్యజీ, సినిమా టోగ్రఫీ: ఆర్.డి. రాజశేఖర్, మ్యూజిక్(పాటలు) - రధన్ ,బ్యాక్ గ్రౌండ్ స్కోర్- కపిల్ కుమార్, పీఆర్‌వో- జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్) కోప్రొడ్యూసర్- పి. అజయ్‌కుమార్ రాజు, ప్రొడ్యూసర్- యూవీ కాన్సెప్ట్స్, దర్శకుడు: ప్రశాంత్ రెడ్డి. చంద్రపు తదితరులు ఉన్నారు.




# ఛార్మింగ్ ఆషికాకు 'విశ్వంభర' టీం స్వాగతం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్మాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మెగా అభిమానులకు, సినీ అభిమానులకు చిరస్మరణీయమైన చిత్రాన్ని నిర్మించే అవకాశాన్ని వశిష్ట అద్భుతంగా వినియోగించుకుంటుండగా, యువి క్రియేషన్స్ రాజీపడకుండా భారీ కాన్వాస్‌పై సినిమాను నిర్మిస్తోంది. తాజాగా మైటీ 'విశ్వంభర' టీం, ఛార్మింగ్ ఆషికా రంగనాథ్‌ను విశ్వంభర ఎపిక్ సినిమాటిక్ జర్నీకి స్వాగతించింది. నా సామిరంగాల్లో తన అద్భుతమైన లుక్స్, నటనతో అందరినీ ఆకట్టుకున్న ఆషికా ఈ సినిమా ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు.

మరికొందరు ప్రముఖ నటీనటులు ప్రముఖ పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన ఏజ్‌లెస్ దివా, త్రిషకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె.నాయుడు సినిమాటో గ్రాఫర్‌గా పని చేస్తున్నారు.విశ్వంభర 2025 సంక్రాంతి జనవరి 10న విడుదల కానుంది.




తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిషకృష్ణన్, ఆషికా రంగనాథ్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, బ్యానం : యువి క్రియేషన్స్, సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ: చోటా కె.నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, ఫైట్స్: రామ్ - లక్ష్మణ్, పీఆర్వో: వంశీ -శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో తదితరులు.

# అలరించే సినిమా 'రాజుయాదవ్'

శ్రీను బుల్లి తెర కమల్‌హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజు యాదవ్'తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయివరుణవి క్రియేషన్స్, చరిష్మాడ్రీమ్స్ ఎంటర్‌టైన్ బ్యానర్‌లపై కె.ప్రశాంత్‌రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీవాస్ ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. మే 24న రాజుయాదవ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో హీరోగెటప్ శ్రీను విలేకరుల సమావేశంలో చిత్రవిశేషాలనిపంచుకున్నారు.

**హీరోగా చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చింది?**

హీరోగా చేయాలని ప్లాన్ చేసుకోలేదు. ఇప్పటివరకూ నటనకు ఎక్కువ స్కోప్ వున్న పాత్రలని చేయడానికి ప్రయత్నించాను. రాజుయాదవ్ కథ విన్నాక ఫుల్‌లెంత్ పెర్ఫార్మెన్స్ చేసే అవకాశం కలుగుతుందనిపించింది. అందుకే ఈ సినిమా చేశాను.

**ఈ పాత్ర చేయడం ఎలా అనిపించింది?**

చాలాకష్టంతో కూడుకున్న పాత్ర. ఈ పాత్ర చేస్తున్నప్పుడు ఒకానొక దశలో ఆర్టిస్ట్‌గా ఫెయిల్ అయిపోయాయోనేమో అనుకునే సందర్భాలు కూడా వున్నాయి. ఒక సీన్ చేస్తున్నపుడు చాలా కష్టంగా అనిపించింది. అయితే దర్శకుడు చాలా స్ఫూర్తిని ఇచ్చి ఈ పాత్ర చేయించారు.

**ఈ కథ విన్నప్పుడు ఎలా అనిపించింది?**

ముందు నా పాత్ర గురించి చెప్పారు. భలే అనిపించింది. తర్వాత కథ పూర్తిగా చదివాను. చాలా నచ్చింది. చాలా రియలెస్టిక్‌గా వుండే సినిమా ఇది.

**సినిమా, కథ గురించి ఒక్కమాటలో చెప్పాలంటే?**

రాజు యాదవ్ ఫన్ అండ్ ఎమోషన్ రైడ్. తల్లిదండ్రులు తమ కొడుకు నుంచి ఏం కోరుకుంటున్నారు. అలాగే కొడుకు కోణంలో తల్లిదండ్రులు ఎలా వుండాలి? తల్లిదండ్రుల కలని సాకారం చేయడానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనకడుగు వేయకూడదనే అంశం ఈ కథకు మూలం.

**దర్శకుడు కృష్ణమాచారి గురించి?**

కృష్ణమాచారి నీది నాది ఒకే కథ, విరాట పర్వం, అలాగే ఒక స్పానిష్ సినిమాకి సహాయ దర్శకుడిగా పనిచేశారు. ఆయన కథ చెప్పే విధానం చాలా నచ్చింది. చాలా సహజత్వంతో సినిమాని తీశారు. ఫన్‌తోపాటు ఎమోషన్‌ని చాలా అద్భుతంగా చూపించారు.

**రాజు యాదవ్‌లా ఎప్పుడూ 'స్మైల్'తో వుండే వారిని నిజజీవితంలో చూశారా?**

ది రియల్ స్టోరీనే.కానీ క్యారెక్టరైజేషన్ ఫిక్షనల్. బౌలర్ లక్ష్మీపతి బాలాజీ గారికి చిన్నప్పుడే ముఖానికి ఓ సర్జరీ జరిగితే సర్జరీలో ఏదో తేడా జరిగి స్మైల్‌ఫేస్ వచ్చింది. ఈ విషయాన్ని ఆయన ఇంటర్వ్యూలో చెప్పారు.

**హీరోయిన్ పాత్ర గురించి?**

ఈకథలో నేను లోకల్ లాడ్జ్‌లా వుంటాను. తనఫైవ్ స్టార్‌హోటల్‌లావుంటుంది (నవ్వుతూ) కథకి తగినట్లుగానే అంకిత కరత్‌ని ఎంపిక చేయడం జరిగింది.

**ప్రమోషన్స్‌లో చిరంజీవి గారిని కలిశారు కదా? ఆయన ఎలాంటి స్పందించారు?**

చిరంజీవి గారి షో రీల్ చూపించాను. చాలా మంచి ప్రయత్నమని అభినందించారు. చిరంజీవి గారు చలం గారితో పోల్చడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అలాగే బ్రహ్మనందం గారు నటుడిగా ఎదగాలనుకునే వారు ఇలాంటి ప్రయత్నం చేయాలని చెప్పారు. ఇండస్ట్రీ నుంచి చాలా మంది సపోర్ట్ చేశారు.



# ఈ 'ఫస్ట్‌లుక్'కు పాతికేళ్లు!

ఆ అక్షరాలకు 'ముహూర్తం 'పెట్టారంటే సినిమా 'సూపర్' కొట్టాల్సిందే! ఎలాంటి సబ్జెక్టుకైనా 'రెడీ' అంటూ 'దూకుడు' చూపించాల్సిందే.. ఆ కుంచే నుంచి 'పరుగు 'తీసే అక్షరాలు ప్రేక్షకుల గుండెల్లోన 'దిల్'గా నిలిచిపోతాయి. సినిమా అనే 'బొమ్మరిల్లు' లో 'దేశముదురు', 'పోకిరి', 'డాన్ శీన్', 'ఆర్య2' 'ఆర్య2', 'అప్పల్రాజు' 'శివమణి', 'ఏకలవ్యుడు', 'దొంగోగు', 'ఆగడు'.. ఇలా ఎలాంటి వారికైనా ఆ కుంచె ఓ రూపమిస్తుంది. నిరంతరం 'కితకితలు' పెడుతూ 'ఇంకోసారి రెడీ' అంటూ పాతికేళ్ల నిరంతరం వెలుగుతోంది. వివరెడ్డి అనే ఓ అక్షరం 'ఆయుధం' వివ అంటే 'విష్ణువర్ధన్ రెడ్డి మా వూరపు'కిషార్ట్ కట్. ఈ పబ్లిసిటీ డిజైనర్ చేతిలో రూపొందే 'చిత్రం' చలన చిత్రాన్ని పరిచయం చేస్తుంది. సినిమా ఇతివృత్తమెంటో చెబుతుంది. ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.థియేటర్‌లకు పరుగులు పెట్టిస్తుంది. అంతటి శక్తి ఉన్న వివ కుంచెకు పాతికేళ్లు నిండాయి. ఇదే సమయంలో (మే 24) విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం జరుపుకుంటున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ. సినీ ప్రస్థానం 'ఇలా.. అనుకున్న రంగంలో విజయం సాధిస్తే జీవితంలో ఎంతో సంతృప్తి ఉంటుంది. వరంగల్‌కు చెందిన విష్ణువర్ధన్ రెడ్డిది దిగువ మధ్యతరగతి కుటుంబం. చిన్నప్పటి నుంచే చిత్రకళలో ఎంతో ప్రతిభ చూపించేవాడు. స్కూల్‌లో డ్రాయింగ్ చక్కగా వేసేవాడు. ఓ సారి స్కూల్ వయసులోనే స్టేట్ ఫస్ట్ వచ్చాడు. తన ప్రతిభకు తగిన ప్లాట్‌ఫాం కావాలి. 1999లో హైదారాబాద్ వచ్చాడు. ఆ క్రమంలో జెఎన్‌టీయు యూనివర్సిటీ యూనిర్సిటీ బ్యాచిలర్‌ఆఫ్ ఫైన్‌ఆర్ట్ బీఎఫ్‌ఏ చేశాడు. ఆ సమయంలోనే హైదరాబాద్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌కు హాజరయ్యేవాడు. అలా ఆర్టిస్ట్ లక్ష్మణ్ ఏలే, పబ్లిసిటీ డిజైనర్ ధని ఏలే వంటి ప్రముఖులతో పరిచయాలు ఏర్పడ్డాయి. అవే ఈ కెరీర్‌కు బాటలు వేశాయి.



ధని ఏలే ఆఫీసులో దిల్ సినిమా లోగో సెలక్షన్ నడుస్తోంది. ఎన్నో లోగోలు తయారు చేసినా దర్శకుడి వద్ద ఓకే కాలేదు. ఆ సమయంలో అక్కడే ఉన్న వివ సరదాగా రాసిన లోగోకు డైరెక్టర్ ఓకే చెప్పారు. ధని ఏలే తన వద్ద ఫ్రీలాన్సర్‌గా పనిచేయాలని అవకాశం ఇచ్చారు. 'దిల్'తో వివ దశ తిరిగిపోయింది. దిల్ సినిమా లోగోతో సిని డిజైనర్‌కెరీర్ ప్రారంభించిన విష్ణువర్ధన్ రెడ్డి.. పాతికేళ్ల కెరీర్‌లో ఇప్పటి వరకు 500 పైగా సినిమాలకు లోగో డిజైన్ చేశాడు. పబ్లిసిటీ డిజైనర్‌గా మొదటి సినిమా 'బంగారు కొండ' వంద సినిమాలకు పైన పబ్లిసిటీ డిజైనర్‌గా చేశాడు.

వివ ఆర్టిస్టు చిత్రాలు గీయడంలోనే కాదు, సినిమాల్లో నటించడం కూడా ఆయనలో ఉన్న మరో కళ. నటించాలనే కల నెరవేర్చుకుంటున్నాడు. ఇప్పటికే పాతిక సినిమాల్లో నటించాడు.

# ఎండల్లో ఫ్రెష్‌గా ఉండాలంటే..



చర్మంపై ఎండ ప్రభావం పడటం వల్ల ముఖం, కళ్లు జీవం కోలోనపతాయి. కంటి చుట్టూ నల్లటి వలయాలు, ముఖంలో తాజాదనం లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి వాటనిననంటికీ చెక్ పెట్టాలంటే ఈ టిప్స్ పాటించాలిననందే అంటున్నారు సౌందర్య నిపుణులు.

**గ్రీన్ టీ బ్యాగులతో...** గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లే కాదు. కెఫీన్ కూడా ఉంటుంది. సాధారణంగా కళ్లు అలసినప్పుడు ఆ టీ బ్యాగుల్ని కళ్లపై పెట్టుకవోడం తెలిసిందే. అయితే వాటి కన్నా, గ్రీన్ టీని ఐసు ముక్కల్లా చేసుకొని వాడితే త్వరగా ఫలితం ఉంటుంది. ఇందుకోసం ముందుగా గ్రీన్ టీని తయారు చేసుకోవాలి. దీన్ని ఐస్ ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచాలి. ఐసు ముక్కల్లా తయారయ్యాక కళ్లపై పెట్టుకుంటే చాలు. లేదంటే ముఖానికి రాసుకొని కాసేపయ్యాక కడిగేసినా కళ తగ్గిన ముఖంలో ఎంతో మార్పు కనిపిస్తుంది.



**ముఖంపై రుద్దుకోవాలి. ...** మేకప్ వేసుకోవడానికి చాలా సందర్భాల్లో సమయం ఉండక పోవచ్చు. అలాగని మేకప్ లేకుండా కొన్నిసార్లు బయటికి వెళ్లలేకపోవచ్చు. ఇలాంటప్పుడు ఒకటి లేదా రెండు ఐసు ముకనకల్ని తీసుకొని ముఖంపై రుద్దుకోవాలి. ముఖంలో రక్త ప్రసరణ పెరిగి చాలా తక్కువ సమయంలోనే తాజాగా మారిపోతుంది. ఇలా తరచూ చేయడం వల్ల ముడతల ప్రభావం కూడా తగ్గుతుంది. ఎండ వల్ల కమిలిన చర్మానికి సాంత్వన చేకూరుతుంది.

**కలబంద గుజ్జుతో...** కలబంద గుజ్జును ఐస్‌ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచేయాలి. కాసేపటి తర్వాత ముఖానికి రాసుకొని నెమ్మదిగా మర్దన చేయాలి. ఇలా చేయడం వల్ల ఎండ కారణంగా కమిలిన చర్మం తాజాగా మారుతుంది. చర్మంపై వేడి ప్రభావం కూడా తగ్గుతుంది.

**కీరదోసతో...** చర్మాన్ని మెరిపించాలను కుంటున్నారా? కీరదోస ఐసు వాడి చూడండి. కీరదోస గుజ్జులో కొద్దిగా నిమ్మరసం, తేనె కలపాలి. తర్వాత ఐస్‌ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచేయాలి. ఈ మిశ్రమం ఐస్‌ముక్కల్లా అయ్యాక ముఖం, మెడకు రాసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే చాలు. ఇది మురికిని తొలగించి, ముఖాన్ని శుభ్రపరుస్తుంది. తద్వారా చర్మం కాంతివంతమవుతుంది.

**గులాబీ నీటితో...** కళ్ల అడుగున నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే ఓ పని చేయండి. గులాబీ నీటిని గోరువెచ్చగా చేసి అందులో కీరదోస రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ఐస్‌ట్రేలో వేసుకొని ఫ్రీజర్‌లో ఉంచాలి. తర్వాత ఆ ఐసు ముక్కలను కళ్లపై పెట్టుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల కళ్ల కింద ఏర్పడిన నల్లటి వయాలు దూరమవడంతో పాటు ఉబ్బిన కళ్లకు సాంత్వన చేకూరుతుంది. □

# శబ్ద కాలుష్యాన్ని అదుపులో ఉంచడానికి..



మొదటిసారి జరిగిన దాడిలో.. దంతాలు విరిగాయి. చేతికి పక్షవాతం వచ్చింది. ఒక కనిపించని గాయాలు చాలానే! రెండోసారి కారుని వెనక నుంచి వేగంగా ఢీ కొట్టి తుక్కు చేశారు. ప్రాణం పోవాల్సిందే.. కాస్తలో తప్పింది. అలాగని ఆమె వెనక్కి తగ్గారా అంటే.. లేదు ధైర్యంగా ముందడుగే వేశారు. ఫలితమే.. నేడు మన దేశంలో శబ్ద కాలుష్యాన్ని అదుపులో ఉంచుతున్న చట్టాలు. ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా పడుతున్న అడుగులు. ఆ ధైర్యం పేరు సుమైరా అబ్దుల్లా అలీ..

పెళ్లిళ్ల సీజన్‌లో బ్యాండ్‌మేళాలు, ఎన్నికల సమయంలో.. లౌడ్‌స్పీకర్లు, పండగలప్పుడు.. టపాకాయల మోత, రోడ్డుమీద.. ట్రాఫిక్ ఎంతగా వేధిస్తాయో ప్రత్యేకించి చెప్పాలా? గాలి, నీటి కాలుష్యాల ప్రభావం గురించి మనకి కొంత అవగాహన ఉంది. కానీ ఈ శబ్ద కాలుష్యం గురించి చాలామందికి తెలియదు. ప్రజలు అవగాహన పెంచుకుంటే తప్ప దీనికి పరిష్కారం లేదంటారు సమైరా.

దేశంలో పదిమంది పర్యావరణవేత్తల పేర్లు తీస్తే అందులో సుమైరా ఉంటారు. పుట్టి, పెరిగింది ముంబయిలో మామగారు హుమాయూన్ అబ్దుల్లా పర్యావరణవేత్త. ప్రముఖ పక్షి శాస్త్రవేత్త సలీం అలీ సోదరుడే ఈయన. మరోవైపు మేనమామ సాద్‌అలీ బాంబే ఎన్విరాన్‌మెంట్ యాక్షన్ గ్రూప్‌ని నడిపేవారు. ఇలాంటి కుటుంబ వాతావరణం ఉన్నా.. పెళ్లై ఇద్దరు పిల్లలు పుట్టేంతవరకూ సాధారణ గృహిణిగానే ఉన్నారు సుమైరా. హైకోర్ట్ సూచనల మేరకు శబ్దకాలుష్యానికి సంబంధించి మామగారు ఒక నియమావళిని తయారుచేస్తున్నప్పుడు ఆయన చెప్పిన పాయింట్లని టైప్ చేస్తూ సహకరించేవారు. అలా ఈ సమస్యపై అవగాహన పెంచుకుని నగరాల్లో సైలెంట్ జోన్స్ కావాలంటూ హైకోర్ట్‌లో ఓ పిల్ వేశారు. ఆ విషయం తెలిసి కొన్ని వందల ఫోన్ కాల్స్ వచ్చాయి నాకు. కల్యాణ మండపాలు, లౌడ్‌స్పీకర్ల కారణంగా ప్రశాంతత కరవవుతోందని మొరపెట్టుకున్నారు. అప్పుడే నాకీ సమస్య ఎంత పెద్దదో అర్థమై 'ఆవాజ్ ఫౌండేషన్ ' ప్రారంభించాననే సుమైరా, 2007లో ట్రాఫిక్ రణగొణ ధ్వనులపై మరో పిల్ దాఖలు చేశారు. ఫలితంగా ముంబయిలో ఏడాదికోసారి 'నో హాంకింగ్ డే' అమలవుతోంది. ఆడియో మీటర్ సాయంతో పెళ్లి మేళాలు, టపాకాయల మోతలు, లౌడ్‌స్పీకర్ల శబ్దాన్ని నమోదు చేసి ఆ డేటాని ప్రభుత్వానికి అందించారు. ఆడియో మీటర్‌ని పట్టుకుని లాక్మేవేదికపై శబ్ద కాలుష్యంపై అందరి దృష్టి పడేట్టు చేశారు. దాంతో మహారాష్ట్రలో డిజె శబ్దాలపై నిషేధం మొదలయ్యింది. అలాగే హెలికాప్టర్లు చేసే అధిక శబ్దాన్ని కట్టడి చేసేందుకు ప్రైవేట్ హెలీప్యాడ్లనీ నియంత్రించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో.. దేశవ్యాప్తంగా శబ్దాన్ని కొలిచే నాయిస్ మానిటరింగ్ నెట్‌వర్క్ ఏర్పడింది. చట్టాలున్నా ప్రజల్లో అవగాహన ఉంటేనే.. మార్పు సాధించడం తేలిక అవుతుంది అంటారీమె. అందుకే స్థానిక పత్రికలు ఆమెని 'మినిస్టర్ ఆఫ్ నాయిస్' అని అభిమానంగా పిలుస్తాయి.

**ఇసుక మాఫియాపై పోరాటం ....** నా బాల్యమంతా ముంబయిలోని అలీబాగ్ బీచ్‌లో గడిచింది. చూస్తుండగా అక్కడ ఇసుకని ట్రక్కులతో పట్టుకుపోతుంటే పోలీసులకు ఫిర్యాదు చేశా. చుట్టుపక్కలాళ్లు 'ఇసుకేగా అదేమన్నా బంగారమా' అన్నారు. పోలీసులూ అదే మాట. నేనూ



వదిలేద్దామనే అనుకున్నా, కానీ ఆ ఇసుక దొంగలు నాపై బలంగా దాడిచేశారు. చేతికి పక్షవాతం వచ్చింది. పళ్లు విరిగాయి. మరోసారి నా కారుని గుద్దించారు. దాంతో నేనూ అంతే పట్టుదలగా ఇసుకను తవ్వుతున్న ప్రాంతాల్లో ఫొటోలు తీసి హైకోర్ట్‌లో పిల్ వేశా. ఆ తరవాత నుంచీ ప్రభుత్వాలూ ఈ సమస్యపై సీరియస్‌గా దృష్టిపెట్టాయి. 20 ఏళ్ల క్రితం మాట ఇది. ఇప్పటికీ ఇసుక మాఫియా హింస ఏ మాత్రం తగ్గలేదు. నిజమే ఇసుక లేకపోతే మహానగరాల్లేవు. కానీ ఇది మనం అనుకున్నట్టుగా అపరిమితం కాదు. నదీ పరివాహక ప్రాంతంలో దీన్ని తవ్వేస్తూ పోతే భూగర్భజలాలు పడిపోతాయి. వరదలు ముంచెత్తుతాయి. అందుకే దానికి ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి అనే సుమైరా అంతర్జాతీయ పర్యావరణ సదస్సుల్లో ఇందుకు సంబంధించిన కీలకమైన డేటాని అందించారు. ఫలితంగా ఐరాస ఇసుక తవ్వకాలపై కొన్ని హెచ్చరికలు జారీచేసింది. అలాగే పర్యావరణవేత్తలపై దాడులు జరగడాన్ని నిరసిస్తూ తోటి కార్యకర్తలతో కలిసి 'యాక్టివిస్ట్ ప్రొటెక్షన్ నెట్‌వర్క్‌ని స్థాపించారీమె. క్యాంపెన్లు డాక్యుమెంటరీ చిత్రాల ద్వారా పర్యావరణ సమస్యలపై అవగాహన తీసుకొస్తూ పోరాడుతున్నారు. □

# సురక్షితంగా సమ్మర్ స్టైల్..







ఎండ వేడికి మనలోని శక్తినంతా సూర్యుడు స్ట్రా వేసుకొని తాగేస్తున్నట్లు అనిపిస్తోంది కదా! ఇక అందం మాట సరేసరి. పొరపాటున సన్‌స్క్రీన్ రాయడం మర్చిపోయామో చర్మానికి కలిగే హానీ అంతా ఇంతా కాదు. అందుకే తగిన రక్షణ తప్పనిసరి. కాలమేదైనా స్టైల్‌కే మన ఓటు కదా. ఓ వైపు ట్రెండీగా కనిపిస్తూనే ఎండ నుంచి కాపాడేలా కావాలా.. ఈ టోపీలు ప్రయత్నించేయండి మరి.





**దుసులేవైనా..** సరే.. క్యాప్‌లూ, హ్యాట్‌లూ మన దృష్టిలో ఫ్యాషన్ యాక్సెసరీలే! మరీ దుస్తులతో సరితూగకపోతే మనకు బెంగే యదూ? అలాగని వీటినీ డ్రెస్సుకో రకం అని కొనిపెట్టు కోలేం. మరెలా అంటే లేత వర్ణాలవి ఎంచుకోండి. **ముదురు రంగులే కావాలంటే** నలుపు, నీలానికి ఓటేస్తే సరి. నిజానికి క్రౌన్, వైడ్ బ్రిమ్, లాంగ్ బ్రిమ్ టోపీలు.. ఏ దుస్తులకైనా చక్కగా నప్పుతాయి. అంటారు ఫ్యాషనిస్టులు. పైగా చిన్నపాటి బెల్ట్, క్లాత్ స్కార్ఫ్, నాణేలు, పూసలనీ జతచేస్తున్నారు. అవీ అందాన్ని పెంచేవే!

**మడత పెట్టేయొచ్చు...** హెయిర్ లీవింగ్.. జుట్టు పొట్టిదైనా,కాస్త పొడవుదైనా ఇట్టే నప్పేస్తుంది. కాస్త ట్రెండీగా కనిపించాలంటే 'పోనీ' ఎలాగూ ఉంది. ఇలాంటప్పుడు టోపీ పెడితే జుట్టు అందం చెడదూ? 'విసర్స్', అడ్జస్టబుల్ బేస్బాల్ క్యాప్స్ వచ్చింది అందుకే మరి. ఇవైతే ముఖాన్ని ఎండ నుంచి కాపాడటమే కాదు స్టైల్‌నీ చెదరనీయవు. వెనక భాగం కురులను కావాల్సినట్లు అమర్చుకునేలా ఉంటాయి. పైగా వీటిలో చాలావరకూ సులవుగా మడతపెట్టి దాచుకునేవే! కొన్నైతే సన్నగా మడుస్తూ వెళితే చాలు. అందమైన హెడ్‌బ్యాండ్‌లూ అవుతాయి.

**మాస్క్ జోడిస్తారా?...** వేసవిలో వేడితోనే సమస్య కాదు.. సన్నగా రేగే దుమ్ముతోనూ శ్వాస సంబంధిత అనారోగ్యాలు చుట్టుముడతాయి. వాటికీ పరిష్కారంగా ఫిషింగ్, ఫేస్ ప్రొటెక్షన్ క్యాప్‌లున్నాయి. బేస్‌బాల్ అతుకొన్ని మాస్క్ లాంటిది వస్తుంది. కొన్ని ముఖం వరకే పరిమితమైతే మరికొన్ని నెక్‌నీ కవర్ చేస్తాయి. ఎప్పటికీ ఉంటే ఇబ్బంది అనుకుంటే అవసరమైనప్పుడు పెట్టి తరవాత తొలగించుకునేవీ ఉన్నాయి. □









# ఆరు పప్పుల వడ



**కావలసినవి :**
పచ్చి శనగపప్పు, పెసరపప్పు, మినపప్పు, ఎర్ర కందిపప్పు, అలసందలు–అర కప్పు చొప్పున, నువ్వులు–పావు కప్పు, ఉప్పు–తగినంత, ఉల్లిపాయ ముక్కలు కప్పు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద–రెండు చెంచాలు,కొత్తిమీర తరుగు–అరకప్పు, నూనె–వేయించేందుకు సరిపడా.

**తయారీ :** అన్ని రకాల పప్పులనూ నాలుగు గంటలు నానబెట్టి, దోశపిండిలా మరీ మెత్తగా కాకుండా.. కాస్త బరకగా రుబ్బుకోవాలి. అందులో ఉప్పు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద, ఉల్లిపాయ ముక్కలు, కొత్తి మీర తరుగు వేసి కలపాలి. పిండిని చిన్న ఉండలుగా తీసుకుని, చేతిలో తట్టి వడలు చేసి కాగిన నూనెలో వేయిస్తే సరి. ఘుమఘుమలాడే ఆరు పప్పులు వడలు తయారై పోతాయి. □

ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో ఊబకాయం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఊబకాయం**

దీన్నే కార్పులెన్స్, ఫ్యాట్‌నెస్, చైల్డ్ ఓబేసిటీ అంటారు. ఆహారంలో అధిక కేలరీలు తీసుకొని తక్కువ కేలరీలు ఖర్చు చేయడం వల్ల అది క్రొవ్వుగా మారి శరీరంలోని వివిధ భాగాల్లో వేరుకొని బరువు పెరగడాన్నే ఊబకాయం అంటారు. ఇది కాంప్లెక్స్ డిసీజ్. ఇది సీరియస్ క్రానిక్ మెడికల్ కండీషన్ అని చెప్పవచ్చు. ప్రతి 5గురిలో ఒకరు ఊబకాయంతో బాధ పడుతున్నారు. ఇండియా ప్రపపంచలోనే మూడవస్థానంలో 14.4%మిలియన్ల ఊబకాయం పిల్లలతో ముందుజలో వుంది. ఇది 17% 5–19 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా ఉండి. 25% మగపిల్లల్లో 30% ఆడపిల్లల్లో ఊబకాయం సమస్య ఉంది.

**రకాలు :** ఊబకాయాన్ని బేసల్ మెటబాలిక్ ఇండెక్స్ ద్వారా నిర్ధారిస్తారు. 18–25 బిహెచ్ఐ- నార్మల్, 25–30 బిహెచ్ఐ- అధిక బరువు, 30–35 బిహెచ్ఐ- తక్కువ రిస్క్ ఉన్న ఊబకాయం, 35–40 బిహెచ్ఐ–మొడరేట్ రిస్క్ ఉన్న ఊబకాయం 40 అంతకన్నా ఎక్కువ బిహెచ్ఐ–హై రిస్క్ ఉన్న ఊబకాయంగా పరిగణిస్తారు.



**కారణాలు :** జెనిటిక్స్ ప్రాబ్లమ్ వల్ల, వంశ పారంపర్యతవల్ల, తల్లిదండ్రుల్లో ఓబెసిటీ ఉంటే వారి పిల్లలకి 80% వస్తుంది. సరైన లైఫ్ స్టయిల్ అలవాట్లు లేకపోవడం, ఎక్కువగా ఆహారం తినడం, ఫాస్ట్‌ఫుడ్, నాన్‌వెజ్, బేక్డ్‌ఫుడ్, చిప్స్ ఎక్కువగా తినడం, రాత్రిళ్లు ఎక్కువగా మేల్కోవడం. టివి సెల్, కంప్యూటర్ చూస్తూ ఎక్కువసేపు కూర్చోవడం, అతి నాగరికతతో ఎక్సర్‌సైజ్ చేయక పోవడం, షుగర్ ఎక్కువగా ఉన్న కూల్ డ్రింక్స్, కోక్‌స్వీట్స్, చాక్‌లెట్స్, పళ్ళరసాలు త్రాగడం, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, స్ట్రెస్, ఒత్తిడి, డిప్రెషన్, విచారం వంటి సైకాలజీకల్ ఫ్యాక్టర్స్ వల్ల (8.2%), కుషింగ్ సిండ్రోమ్, హైపో థైరాయిడిజమ్ వంటి పుట్టుకతో లోపాలు, ఎడిహెచ్‌డి వంటి బిహేవియర్ ప్రాబ్లమ్స్ వల్ల, ఆపరేషన్ల వల్ల, స్టీరాయిడ్స్, ఫిట్స్, డిప్రెషన్, డయాబెటిస్ వంటి క్రానిక్ వ్యాధులకి వాడే మందులవల్ల,ఎన్విరాన్‌మెంటల్ ఫ్యాక్టర్స్ వల్ల ఊబకాయం వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** ఆయాసం, అలసట, నిస్సత్తువ, అధిక చెమటలు, తుంటి, నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, నడిచేటప్పుడు మోకాళ్ళు కొట్టుకోవడం, చర్మంపై రాష్, ఇరిటేషన్, స్ట్రెచ్ మార్క్స్ రావడం క్రొవ్వు ఛాతీలో, పొట్టలో, నడుం క్రింద పేరుకొనిపోవడం వల్ల సరిగా, ఎక్కువ సేపు నడవలేకపోవడం, మెడపై చర్మం నల్లగా, మందంగా మారడం, ఆసిడ్ రిఫ్లెక్స్, అజీర్తి, గ్యాస్ట్రబుల్ వంటి జీర్ణకోశ సమస్యలు, ఆడపిల్లలు త్వరగా రజస్వల కావడం, మగ పిల్లలు ఆలస్యంగా యుక్త వయస్సుకి రావడం, పిసిఓడి, వంధ్యత్వం. బహిష్టులోపాలు వంటి లక్షణాలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ:** రక్తపరీక్షలు, సిటి, ఎమ్మారై, బిఎమ్ఐ ద్వారా స్థూలకాయాన్ని నిర్ధారించవచ్చు.

**కాంప్లికేషన్స్:** రక్త పరీక్షలు, సిటి, ఎమ్మారై, బిఎమ్ఐ ద్వారా స్థూలకాయాన్ని నిర్ధారించవచ్చు.

**కాంప్లికేషన్స్ :** టైప్ 2 డయాబెటిస్, రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరగడం, హార్ట్ ఎటాక్స్ మెటబాలిక్ సిండ్రోమ్, ఆత్మ న్యూనత భావం, ఎవ్వరితో కలవకపోవడం, నెగటివ్ మెంటాలిటీ, కీళ్ల నొప్పులు, బ్రీతింగ్ ప్రాబ్లమ్స్, ఫ్యాటీ లివర్ డిసీజ్, డిప్రెషన్, ఆందోళన, డిమెన్షియా, ఆల్జీమర్స్ డిసీజ్, కొలన్, రొమ్ము కేన్సర్ రావడం, ఆస్మా, నిద్ర సరిగా పట్టకపోవడం, హెపాటిక్ స్టెనోసిస్, గాల్‌స్టోన్స్, బహిష్టులోపాలు, చర్మ సమస్యలు ఎముకలు విరగడం వంటి కాంప్లికేషన్స్ పిల్లల్లో, యుక్త వయస్సుల్లో ఏర్పడతాయి. □

# వేసవిలో మొక్కల జాగ్రత్తలు..

మొక్కల ఆరోగ్యం కోసం ఎన్నెన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. పిండి నల్లి సహా కొన్ని కీటకాలు ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. వాటికి ఈ సహజ పురుగుమందులతో చెక్ పెట్టేయండి.




✦. రెండు మగ్గుల నీటికి మూడు గుప్పెళ్ల వేపాకు చేర్చి మరిగించాలి. నీళ్లు సగమయ్యాక దించేయాలి. ఇప్పుడు 4–5 వెల్లుల్లి రెబ్బలను మెత్తగా దంచి, వేపాకు నీటికి చేర్చాలి. స్ప్రేబాటిల్‌లో సగం చొప్పున మామూలు నీళ్లు, వేప మిశ్రమాన్ని తీసుకొని దానికి స్పూను చొప్పున రిఫైన్డ్ ఆయిల్, లిక్విడ్ డిస్‌వాష్ చేర్చి బాగా కలపాలి. దీన్ని మొక్కలపై వారానికి రెండుసార్లు పిచికారీ చేస్తే సరి.

✦. లీటరు నీటికి స్పూను లిక్విడ్ డిష్‌వాష్ లేదా షాంపూ చేర్చాలి. ఈ మిశ్రమాన్ని మొక్కలపై చల్లినా కీటకాల బెడద తగ్గుతుంది. అయితే పురుగులు మదలైన తొలిదశలోనే ఇది బాగా పనిచేస్తుంది.

✦ చిన్న అల్లం ముక్క, నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక పచ్చిమిర్చి మెత్తగా దంచుకోవాలి. ఈ మిశ్రమాన్ని లీటరున్నర నీటికి చేర్చి రోజంతా వదిలేయాలి. తరవాత నీటిని వడకట్టి మొక్కలకు పురుగుల మందులా వాడుకోవచ్చు. ఇదీ మంచి కీటక నాశినే అయితే.. పురుగుల మందుల పిచికారీని సాయంత్రం లేదా రానతరివేళల్లోనే చేయాలి. అప్పుడే ప్రభావవంతంగా పనిచేస్తుంది. □

# పిలిస్తే పలికే జగన్నాథుడు ..



పాండవులను అవమానించాలనుకున్న దుర్యోధనురడు వారి వద్దకు దుర్వాసమునిని పంపాడు. శిష్యులతో సహా వెళ్లిని ముని తాము ఆకలితో వచ్చామని చెప్పాడు. అది విన్న ధర్మజుడు మీరాకతో మా పర్ణశాల పావనమైంది. స్నానంచేసి రండి, భోజనం సిద్ధం చేస్తా అన్నాడు. ఇందరికి ఎలా వడ్డిస్తాడో చూద్దాం అనుకున్నాడు. దుర్వాసముని. అక్షయపాత్ర నుంచి రోజుకొక్కసారే ఆహారం లభిస్తుంది. ఇప్పుడేం చెయ్యాలి? అనుకుంది ద్రౌపది. భక్తితో కృష్ణుణ్ణి స్మరించి నిండుసభలో నన్ను దుశ్శాసనుడు అవమానించగా ఆదుకున్నావు! ఇప్పుడు మహర్షి గణానికి అతిథ్యమివ్వడంలో భంగం కలగనివ్వకు కృష్ణా అంటూ వేడుకుంది. శ్రీకృష్ణుడు క్షణాల్లో ప్రత్యక్షమై, బాగా ఆకలిగా ఉంది. తినడానికి ఏమైనా ఇవ్వమ్మా అన్నాడు. నువ్వు కూడా నన్ను పరీక్షిస్తున్నావా? అంటూ బిక్కమొహం పెట్టి సమస్యను వివరించింది ద్రౌపది. కృష్ణుడు నవ్వి అక్షయపాత్రను తెమ్మని, అడుగున మెతుకు ఉంది. అది పెట్టు అన్నాడు. ద్రౌపతి అలానే చేసింది. అడుగున అతుక్కుని ఉన్న మెతుకును తిని, దుర్వాసుడు ఆశీర్వదించి వెళ్లాడు, దిగులుపడకు అన్నాడు. ముని బృందానికి అక్షయపాత్రలోంచి వడ్డించగా అందరూ తృప్తిగా తిన్నారు. కృష్ణుడి మహత్తుకు ద్రౌపదితో బాటు పాండవులంతా సంతోషించారు. భక్తుల పట్ల భగవంతుడికి ఎంత కరుణో చూడండి. పిలిచిన క్షణమే వచ్చి ఆదుకున్నాడు అన్నాడు దుర్వాసుడు తన శిష్యులకు తెలిపారు. □

ఆధ్యాత్మికం

# మంచి నిద్రతో వయసు తగ్గొచ్చు !



మనందరికీ తెలిసిన విషయం ఒకటుంది. మన అసలు వయసుకంటే మనకి మనం ఫీలవుతున్న వయసు వేరు అన్నది. దీన్నే సబ్జెక్టివ్ ఏజ్ అంటారు. నిత్యం ఉత్సాహంగా ఉండేవాళ్ళు 55 ఏళ్ళలో ఉన్నా 45లో ఉన్నట్టే ఫీలవుతారు. ఆ మాట బయటకు చెప్పకున్నా సరే. అదే ఎప్పుడూ డీలాగా ఉండేవారు 35 ఏళ్ళలోనూ తమకి తాము 40ల్లో ఉన్నట్టు భావిస్తారు. ఈ తేడా ఎందుకొస్తోంది? ఈ భావనకీ నిద్రకీ ఏదైనా సంబంధం ఉందా? అన్న సందేహం వచ్చింది. ఇటీవల స్వీడన్‌లోని కెరోలిన్‌స్కా వర్సిటీ పరిశోధకులకి. దానిపైన 186 మందితో అధ్యయనానికి నడుంబిగించారు. వాళ్లని రెండువారాలు తొమ్మిదిగంటలపాటు నిద్రపోమ్మన్నారు. అదయ్యాక- ఓ రెండురోజుల పాటు నాలుగంటలే నిద్రపోనిచ్చారు. ఆ రెండు సందర్భాల్లోనూ వాళ్ళ ఉత్సాహాన్నీ, చురుకుదనాన్నీ, తద్వారా వాళ్ల సబ్జెక్టివ్ ఏజ్‌నీ అంచనావేశారు. మొదటి రెండువారాలు కంటి నిండా నిద్రపోయి నప్పుడు ప్రతిరోజూ తమ వయసు 0.23 ఏళ్లు (దాదాపు రెండున్నర నెలలు) తగ్గుతున్నట్టు ఫీలయ్యారట ఈ అధ్యయనంలో పాల్గొన్నవారు. అదే నిద్ర తగ్గినప్పుడు వయసు నాలుగు న్నరేళ్ళు పెరిగినట్టు భావించారట. దీన్ని బట్టి నిద్రకి సబ్జెక్టివ్ ఏజ్‌కీ చాలా దగ్గర సంబంధం ఉందని రూఢీ అయ్యిందంటున్నారు పరిశోధకులు. □

# భారత్, పాక్ మధ్య హై వోల్టేజ్ మ్యాచ్



**న్యూ ఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్న భారత్, పాక్ మధ్య హై వోల్టేజ్ క్రికెట్ మ్యాచ్‌కు సమయం దగ్గర పడుతోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ జూన్ 1 నుండి ప్రారంభం కాబోతోంది. అమెరికా, న్యూజిలాండ్ దేశాలు వీటికి ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ వరల్డ్ కప్ టోర్నీకై 20 దేశాలకు చెందిన క్రికెట్ టీమ్‌లు పోటీ పడుతున్నాయి. అయితే ఈ మొత్తం టీ 20 టోర్నమెంట్‌లో ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే పోటీకి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. భారత్, పాక్‌లోనే కాకుండా యావత్ ప్రపంచ ప్రపంచ ద్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్ మధ్య అప్పుడే ఉత్కంఠ రేపుతోంది. జూన్ 9వ తేదీన న్యూయార్క్‌లో జరగనున్న ఈ హై టెన్షన్ మ్యాచ్‌ను చూసేందుకు క్రికెట్ అభిమానులు అప్పుడే క్యూ కడుతున్నారు. న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ రెంటి జట్ల మధ్య వార్ జరగనుంది.

## టిక్కెట్ ధర కూడా హై రేట్
## ఒక్కోటి రూ.16.65 లక్షలు

ఈ నేపథ్యంలో భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌ను క్యాష్ చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతుండటం వివాదాస్పద మవుతోంది. అమెరికాలో క్రికెట్‌ను ప్రోత్సహించడం కంటే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ లాభాలకు ప్రాధాన్యత ఇస్తోందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆ రోజు జరిగే క్రికెట్ మ్యాచ్ టికెట్ ధరలు అందుబాటులో లేనంతగా నిర్ణయించడంతో వివాదం ప్రారంభమైంది. ఈ స్టేడియంలో డైమండ్ క్లబ్ విభాగంలో ఒక్కో సీటుకు 20000 డాలర్లకు విక్రయిస్తున్నారు. అంటే శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్‌లో ద్రవ్య మారకం విలువ ప్రకారం భారత్ కరెన్సీలో ఒక్కో టిక్కెట్ రేట్ అక్షరాలా 16 లక్షల 65 వేల 743 రూపాయలకు విక్రయించడంతో క్రికెట్ అభిమానులు షాక్ అవుతున్నారు. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకారం, భారత్, పాక్ మధ్య జరిగే టికెట్ ధరలు సోల్డ్ అవుట్‌లో 300 నుండి 10000 డాలర్లు (రూ.24,986 నుండి రూ.8,32,866) వరకూ ఉన్నాయి. అయితే ఇటీవలే అమెరికా టుడే నివేదిక ఈ టిక్కెట్ల రీసేల్ ధరలు బాగా పెరిగాయని పేర్కొంది. కాగా భారత్ వరల్డ్ కప్ జర్నీని జూన్ 5న న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఐర్లాండ్ జట్టుతో జరిగే మ్యాచ్‌తో ప్రారంభిస్తోంది. ఇదే వేదికపై 9వ తేదీన పాకిస్థాన్‌ను ఢీ కొట్టబోతోంది. అలాగే 12వ తేదీన ఆతిథ్య అమెరికా జట్టుతోను, గ్రూప్ ఏలో ఫైనల్ మ్యాచ్ 15వ తేదీన కెనడాతో టీమిండియా తలపడనుంది.

# ఆర్చరీ వరల్డ్ కప్ సెమీ ఫైనల్స్‌లో ప్రథమేశ్

**న్యూ ఢిల్లీ:** ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్ 2లో ఇండియా యంగ్ ఆర్చర్ ప్రథమేశ్ జ్వకర్ సెమీ ఫైనల్స్‌లోకి చేరుకున్నాడు. దక్షిణ కొరియా లోని యెంచియోన్‌లో జరుగుతున్న వరల్డ్ ఆర్చరీ కప్ స్టేజ్ 2లో ప్రపంచ ర్యాంకర్‌కు షాక్ ఇచ్చాడు. మెన్స్ కాంపౌండ్ క్వార్టర్ ఫైనల్లో 146-145తో ఆస్ట్రేలియాకు చెందిన 2021 వరల్డ్ ఛాంపియన్ నికో వీనర్‌ను ఓడించాడు. అభిషేక్ వర్మ రెండో రౌండ్‌లోనే ఓడగా, ప్రియాన్ష్ ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగాడు. ఇక విమెన్స్ కాంపౌండ్ క్వార్టర్ ఫైనల్లో స్టార్ ఆర్చర్ జ్యోతి సురేఖ 142-145తో కొలంబియాకు చెందిన సారాలోపేజ్ చేతిలో పరాజయం చెందింది. మెన్ రిక్వర్ టీమ్ ఈవెంట్‌లో ధీరజ్, తరుణ్ దీప్, మ్రినాల్ చౌహాన్‌తో కూడి ఇండియా తొలి రౌండ్‌లోనే 3-5 తో కెనడా చేతిలో చిత్తయింది.




## మలేసియా మాస్టర్స్‌లో
# అస్మితా సంచలనం



**న్యూ ఢిల్లీ:** మాలేషియా మాస్టర్స్‌లో ఇండియా యంగ్ షట్లర్ అస్మితా చాలిహా సంచలన విజయం సాధించింది. కౌలాలంపూర్‌లో జరిగిన విమెన్స్ సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో అన్‌సీడెడ్ అస్మితా 21-19, 16-21, 21-12తో అమెరికాకు చెందిన 10 ర్యాంకర్, మూడోసీడ్ బీవెన్ జాంగ్‌ను ఓడించింది. దీంతో అస్మితా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మరో మ్యాచ్‌లో పీవీ సింధు 21-13, 12-21, 21-14తో కొరియాకు చెందిన సిమ్ యు జిన్‌పై చెమటోడ్చి నెగ్గింది. ఇక విమెన్స్ డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ 18-21, 22-20, 14-21తో చైనీస్‌తైపీకి చెందిన సంగ్ షుయో యున్-యు చెన్ యు చేతిలో ఓడారు. అలాగే సిమ్రాన్ సింగి-రితికా 17-21, 11-21తో మలేషియాకు చెందిన పియర్లీ టాన్-తిన్నా మురళీధరన్ చేతిలో పరాజయం పాలయ్యారు. మెన్స్ సింగిల్స్‌లో కిరణ్ జార్జ్, డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్-సాయి ప్రతీక్, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి ఇంటిదారి పట్టారు.



## ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌కు
# భారత్ జట్టు ఖరారు

**న్యూ ఢిల్లీ:** ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా భారత్ కువైట్‌తో తలపడనుంది. జూన్ 6వ తేదీన జరిగే ఈ క్వాలిఫయర్స్‌లో పాల్గొనే భరత్ ఫుట్ బాల్ జట్టు ఖరారైంది. భారత్ ఫుట్ బాల్ టీమ్ హెడ్ కోచ్ ఇగోర్ స్టిమాక్ 27 మంది ప్లేయర్లతో కూడిన జట్టును శుక్రవారం ప్రకటించారు. గోల్ కీపర్లుగా గురుప్రీత్ సింగ్ సంధు, అమ్రీందర్ సింగ్, విశాల్ కైత్, డిఫెండర్లుగా అమీ రణవాడే, అన్వర్ అలీ, జే గుప్తా, లాల్చుంగ్నుంగా, మెహతాబ్ సింగ్, నరేంద్రర్, నిచల్‌పూజారి, రాహుల్ భేకే, సుభాసిష్ బోస్, మిడ్ ఫీల్డర్లుగా అనిరుధ్ థపా, బ్రాండన్ ఫెర్నాండెజ్, ఎడ్మండ్ లాల్రిండికా, జీక్సన్ సింగన తౌనోజమ్, లాలియాన్జువాలా చాంగ్టే, లిస్టన్ కొలాకో, మహేష్ సింగ్ నౌరెమ్, నందకుమార్ సేకర్, సహల్ అబుద్దల్ సమద్, సురేష్ సింగ్ వాంగ్జామ్, ఫార్వర్డ్‌లుగా డేవిడ్ లాల్‌లన్‌సంగా, మన్వీర్ సింగ్, రహీమ్ అలీ, సునీల్ ఛైత్రి, విక్రమ్ పర్తాప్ సింగ్ ఉన్నారు. కాగా పార్థివ్ గొగోయ్, మహమ్మద్ హమ్మద్ గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండనున్నారు. వీరితో పాటు పుర్బా లాచెన్పా, ఇమ్రాన్ ఖాన్, జితిన్‌లకు ఈ జట్టులో చోటు దక్క లేదు. క్వాలిఫయర్స్‌లో తర్వాతి రౌండ్‌కు చేరుకోవాలంటే కువైట్‌పై గెలవడం భారత్‌కు కీలకం కానుంది. అలాగే ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నట్లు భారత్ ఫుట్ బాల్ జట్టు కెప్టెన్ సునీల్ ఛైత్రి ఇప్పటికే ప్రకటించారు.

## సిమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆరుగురికి 18 పతకాలు



**హైదరాబాద్:** ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆరుగురు 18 పతకాలు కైవసం చేసుకున్నారు. పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ స్విమ్మింగ్ పూల్ నందు నిర్వహించిన ఈ పోటీల్లో 55-59 విభాగంలో పి.లక్ష్మికి 3 గోల్డ్, ఒక సిల్వర్, 70-74 విభాగంలో జి మోహన్‌బాబు ఒక రజతం, 4 కాంస్యం, 50-54 విభాగంలో ఎన్ శ్రీనివాసులవర్మ 3కాంస్యం, 55-59 విభాగంలో పి శ్రీనివాస్ ఒక గోల్డ్, 2 కాంస్య, 35-39 విభాగంలో టి వెంకట వినోద్ ఒక కాంస్యం, 65-69 విభాగంలో ఎ సురేంద్రమోహన్ ఒక కాంస్యం సాధించారు.

# అనిల్ అంబానీకి ఢిల్లీ మెట్రో నోటీసులు..

**ముంబై, మే 24:** భారతదేశపు ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ కష్టాలు తీరే సూచనలు కనిపించడం లేదు. కోట్ల రూపాయల నోటీసుపై అనిల్ అంబానీ మరోసారి టెన్షన్ పడాల్సిన పరిస్థితి నెలకొంది. రూ.2,599 కోట్ల భారీ మొత్తాన్ని చెల్లించాలంటూ అనిల్ అంబానీకి చెందిన ఓ కంపెనీకి తుది నోటీసు అందిందని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఇంత భారీ మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి వారికి 15 రోజుల సమయం మాత్రమే ఉంది. మీడియా నివేదికల ప్రకారం, డిఎంఆర్‌సి రిలయన్స్ ఇన్‌ఫ్రా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ (డిఎఎంఇపిఎల్)కి నోటీసు పంపింది. ఇందులో ఎస్‌బిఐ ప్రైమ్ లెండింగ్ రేటు ప్లస్ 2శాతం చొప్పున వడ్డీతో సహా రూ.2,599 కోట్ల వాపసు అడిగారు. దీని చెల్లింపు 15 రోజుల్లోగా జరగాలి. చెల్లించకపోతే, డిఎంఆర్‌సి కోర్టు ధిక్కారానికి అనిల్ అంబానీ డిఎఎంఇపిఎల్‌పై చట్టపరమైన చర్య తీసుకుంటుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన మెట్రో డివిజన్‌కు అనుకూలంగా మధ్యవర్తిత్వ తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. పేటెంట్ చట్టవిరుద్ధమని పేర్కొంటూ హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, 'డిఎంఆర్‌సి డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. పిటిషనర్ తీసుకున్న బలవంతపు చర్యలో భాగంగా చెల్లించిన ఏదైనా మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ లైన్ డిజైన్, ఇన్‌స్టాలేషన్, కమీషన్, ఆపరేషన్, మెయింటెనెన్స్ కోసం డిఎంఆర్‌సి, డిఎఎంఇపిఎల్ ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ లైన్ న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి సెక్టార్ 21 ద్వారక వరకు వెళుతుంది. 30యేళ్ల కాలానికి ఈ ఒప్పందం కుదిరింది.



అనిల్‌అంబానీ డిఎఎంఇపిఎల్ అన్ని సిస్టమ్‌పనులకు బాధ్యత వహించింది. కాగా సివిల్ నిర్మాణాల నిర్మాణ బాధ్యతను డిఎంఆర్‌సి చేపట్టింది. 2012 లో, వయాడక్ట్ వద్ద గుర్తించబడిన సమస్యలకారణంగా డిఎఎంఇపిఎల్ కార్యకలాపాలను నిలిపివేయాలనినిర్ణయించింది. ఈ వ్యవహారానికి బాధ్యులైన డిఎంఆర్సీకి ఆయన నోటీసులు పంపారు. ఆ సంవత్సరం తర్వాత డిఎఎంఇపిఎల్ రద్దు నోటీసును జారీచేసింది. దీంతో అధికారులు 2012 నవంబర్‌లో తనిఖీలు నిర్వహించారు. నోటీసు ప్రకారం, డిఎంఆర్‌సి యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్‌కి వ్యతిరేకంగా ప్రాథమిక తీర్పు వెలువడినప్పుడు దాని ఎస్క్రో ఖాతాలో రూ.2,599 కోట్లు జమ చేసింది. ఇప్పుడు డిఎంఆర్‌సి ఈ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని కోరింది.

## హెచ్‌పిఇ ఆస్తులు కొనుగోలు చేస్తున్న హెచ్‌సిఎల్ టెక్..

**ముంబై, మే 24:** దేశంలో మూడో అతిపెద్ద ఐటి కంపెనీ అయిన హెచ్‌సిఎల్ టెక్ రానున్న రోజుల్లో భారీ డీల్ కుదుర్చుకునే అవకాశంఉంది. కంపెనీ ఈ ప్రతిపాదిత ఒప్పందం హ్యూలెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజ్ (హెచ్‌పిఇ)తో ఉండనుంది. ఈ డీల్‌లో హెచ్‌సిఎల్ మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1,870 కోట్లతో పూర్తవుతుంది. ఈ ఒప్పందం ప్రకారం హెచ్‌సిఎల్ టెక్ హ్యూలెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ ఆస్తులను కొనుగోలు చేస్తుంది. ఈ ఒప్పందం కింద దాదాపు 1500 మంది ఉద్యోగులు, 700 మంది అపాచీ కాంట్రాక్టర్లను కూడా పొందనున్నారు. ఉద్యోగులు, కాంట్రాక్టర్లు స్పెయిన్, ఇటలీ, ఇండియా, జపాన్, చైనా, అమెరికా, ఆసియా పసిఫిక్ ప్రాంతం మొదలైన


హ్యూలెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ గ్రూప్ ఆస్తులను కొనుగోలు వాటిలో పనిచేసిన వారు ఉన్నారు. ఈ ప్రతిపాదిత డీల్‌లో షేర్ల కొనుగోలు ఉండదు. అయితే ఇందులో మేధోపరమైన ఆస్తుల డీల్ ఉంటుంది. ఈడీల్‌ను పూర్తి చేయడానికి వివిధ రెగ్యులేటరీ అనుమతులు అవసరమని హెచ్‌సిఎల్ టెక్ చెబుతోంది. కంపెనీ ఈ డీల్‌ను వచ్చే 6నుంచి 9 నెలల్లో పూర్తి అవుతుందని పేర్కొంది. ఈ డీల్ హెచ్‌సిఎల్ టెక్ టెలికమ్యూనికేషన్ వ్యాపారాన్ని పెంచుకుంటోంది. ఇప్పటికే కంపెనీ టెలికమ్యూనికేషన్ వ్యాపారం దాని ఆదాయాలకు గణనీయంగా



చేయనుంది. ఈ ప్రతిపాదిత ఒప్పందం గురించి హెచ్‌సిఎల్ టెక్ స్టాక్ మార్కెట్‌కు తెలియచేసింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఈ డీల్ నగదు రూపంలో ఉంటుంది. ఇది 225 దోహదపడుతోంది. టెలికమ్యూనికేషన్, మీడియా, పబ్లిషింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారం మార్చి 31తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ మొత్తం రాబడికి 11.5 శాతం అందించింది. హెచ్‌సిఎల్ టెక్ ప్రస్తుతం టిసిఎస్, ఇన్ఫోసిస్ తర్వాత భారతదేశంలో మూడవ అతిపెద్ద ఐటి సేవల సంస్థగా ఉంది.

## 6.8 లక్షల మొబైల్ నంబర్లపై టెల్కోలకు వార్నింగ్

**ముంబై, మే 24:** ఉపయోగంలోలేని, నకిలీ ధ్రువపత్రాలతో తీసుకున్న 6.8 లక్షల మొబైల్ కనెక్షన్లను ధ్రువీకరించాలని టెలికం శాఖ ఆపరేటర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మొబైల్ నంబర్లను 60 రోజుల్లోపు గుర్తించి వెంటనే రీ-వెరిఫికేషన్ చేయాలని తెలిపింది. లేదంటే వాటిని డిస్‌కనెక్ట్ చేస్తామని హెచ్చరించింది. నకిలీ ఫోన్ నంబర్లు, ఉపయోగంలో లేని కనెక్షన్లను గుర్తించడానికి టెలికం శాఖ అధునాతన ఏఐను వినియోగించినట్లు ప్రకటనలో చెప్పింది. ఏఐ విశ్లేషణలో భాగంగా ఉపయోగంలో లేనివి, నకిలీ ఐడీ ప్రూఫ్‌లతో ఉన్న దాదాపు 6.8లక్షల మొబైల్ కనెక్షన్లు గుర్తించినట్లు తెలిపింది. వెంటనే నెట్‌వర్క్ ఆపరేటర్లు వాటిని ధ్రువీకరించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ప్రక్రియ 60 రోజుల్లోపు పూర్తి చేయాలని చెప్పింది. ఒకవేళ ఆపరేటర్లు ముందుగా విధించిన గడువులోపు మొబైల్ నంబర్లను ధ్రువీకరించకపోతే వాటిని డిస్‌కనెక్ట్ చేస్తామని హెచ్చరించింది. అవసరమైతే కొందరు ఆపరేటర్లు ఈ తంతును మళ్లీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. 2024 ఏప్రిల్‌లో టెలికం శాఖ 10,834 మొబైల్ నంబర్లపై అనుమానం వ్యక్తం చేస్తూ వీటిని రీవెరిఫికేషన్ చేయాలని తెలిపింది. వీటిలో 8,272 కనెక్షన్లు ధ్రువీకరణలో విఫలమవడంతో డిస్‌కనెక్ట్ చేసినట్లు పేర్కొంది.



# వాణిజ్యం

## బిమల్ జలాన్ సిఫార్సులతోనే ఆర్‌బిఐ భారీ డివిడెండ్..

**న్యూఢిల్లీ, మే 23:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వానికి భారీగా డివిడెండ్ ప్రకటించిన విషయం విదితమే. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన సెంట్రల్ బ్యాంకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వానికి రూ.2,11 లక్షల కోట్ల డివిడెండ్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. అయితే ఇంత పెద్ద మొత్తంలో డివిడెండ్ ఇవ్వడానికి గల కారణాలపై దేశంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్‌బిఐ రీసెర్చ్ నోట్ విడుదల చేసింది. ప్రపంచ అనిశ్చితి ఉన్న ఈ కాలంలో ఆర్‌బిఐ హెచ్చుతగ్గులను తనకు అనుకూలంగా ఉపయోగించుకుందని ప్రభుత్వానికి నివేదిక పేర్కొంది. ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్టాక్ మార్కెట్ కూడా ఎంతో ఉత్సాహంతో స్వాగతించింది. ఆర్‌బిఐ ఈ నిర్ణయం కారణంగా, ప్రస్తుత సంవత్సరంలో ఆర్థిక లోటు 30 నుంచి 40 బేసిస్ పాయింట్ల వరకు తగ్గుతుందని నమ్ముతారు. బిమల్ జలాన్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వానికి ఆర్‌బిఐ రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను అందించిందని ఎస్‌బిఐ రీసెర్చ్ అంచనా వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రభుత్వానికి 141 శాతం ఎక్కువ డివిడెండ్ ఇవ్వాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. ఆ సంవత్సరం ప్రభుత్వానికి డివిడెండ్‌గా రూ.87,416 కోట్లు ఇచ్చింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫారెక్స్ హోల్డింగ్ నుంచి బలమైన ఆదాయాన్ని ఆశిస్తోంది. ఈ కారణంగానే ప్రభుత్వానికి ఇంత ఎక్కువ డివిడెండ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ ఆదాయం రూ.1.6 లక్షల కోట్లు. ఆర్‌బిఐ 2022-23లో రూ.2,35 లక్షల కోట్లు, 2023-24లో రూ.3.75 లక్షలకోట్ల నుంచి రూ.4లక్షల కోట్ల మధ్య ఆదాయాన్ని ఆర్జిస్తుందని అంచనా. విదేశీ పెట్టుబడులతో ఆర్‌బిఐ ఆదాయం పెరిగినట్లు భావిస్తున్నారు.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఇంట్రాడేలో సరికొత్త గరిష్టాలను అందుకున్నాయి. సెన్సెక్స్ 75,636.5 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరగా, నిఫ్టీ కూడా తొలిసారి 23వేలు దాటింది. ఆపై సూచీలు దిగువకు చేరాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలూ ఇందుకు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 7.65 పాయింట్లు నష్టపోయి 75,410.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10.55 పాయింట్లు కోల్పోయి 22,957.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.10 గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.76 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, ఔన్సు బంగారం ధర 2,340 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## ఎయిరిండియా ఉద్యోగుల జీతాల పెంపు

**ముంబై, మే 24:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా తన ఉద్యోగుల జీతాలను పెంచుతున్నట్లు ప్రకటించింది. పైలట్ల పనితీరు ఆధారంగా బోనస్ కూడా ఇవ్వనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వం నుంచి టాటా అధీనంలోకి వచ్చిన తర్వాత సంస్థ తొలిసారిగా వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2024, ఏప్రిల్ నుంచి పెరిగిన వేతనాల పెంపు అమలవుతుందని ఎయిరిండియా సిహెచ్‌ఆర్ఒ రవీంద్రకుమార్ జిపి వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ, ఉద్యోగుల పనితీరు ఆధారంగా బోనస్ చెల్లిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాజా పెంపు నిర్ణయం 2023, డిసెంబరు 31 కంటే ముందు సంస్థలో చేరిన వారికి వర్తిస్తుందని కంపెనీ స్పష్టంచేసింది. సంస్థ వివరాల ప్రకారం, ఫస్ట్ ఆఫీసర్, కెప్టెన్‌ల జీతాలు నెలకు రూ.5వేల వరకు పెరగనుంది. కమాండర్ల జీతాలు రూ.11వేలు సీనియర్ కమాండర్ వేతనం రూ.15వేల వరకు పెరగనున్నాయి. జూనియర్ ఫస్ట్ ఆఫీసర్లకు ఎలాంటి పెంపు ఇవ్వలేదు. ఇక పనితీరు ఆధారంగా యేడాదికి గరిష్టంగా రూ.1.8లక్షల వరకు బోనస్ ఇస్తున్నట్లు కంపెనీ వివరించింది. జూనియర్ ఫస్ట్ ఆఫీసర్లకు రూ.42 వేలు, ఫస్ట్ ఆఫీసర్లకు రూ.50 వేలు, కెప్టెన్లకు రూ.60 వేలు, కమాండర్లకు రూ.1.32 లక్షలు, సీనియర్ కమాండర్లకు రూ.1.8 లక్షల వరకు బోనస్‌ఇస్తూ కంపెనీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎయిరిండియాలో మొత్తం 18వేల మంది వరకు ఉద్యోగులు పని చేస్తున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.